Regd. No. H-18.

ఏడి ప్రతి 30 పైసలు.

శుక్రవారం 21-5-71

మంచి పాటిమట్టి

నెల్లూరుకు తూర్పు 8 మైళ్ల వావిలేటి పాడులో యి 2-20 టి పాటిమట్టి, భూమితోటి విక్రయించబడును. లోతు 2½ అడుగులనుండి 5 అడుగులవరకు తెగవచ్చును.

అల్లూరు వెంకటరమణారెడ్డి,
పాపిరెడ్డిపాళెం P. O.
నెల్లూరు తాలూకా.


# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 43 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 20

20-5-71 గురువారమునుండి
నెల్లూరు శ్రీ లీలామహల్ లో
WHOM THE GODS WISH TO DESTROY
భీమబలుడు
కలర్ చిత్రము.

ఢిల్లీ చర్చలు - సమాలోచనలు

# తెలంగాణా పరిష్కారం- చొక్కారావు ఆలోచనలు- ముఖ్యమంత్రి మార్గాలు

తెలంగాణా సమస్యా పరిష్కారం పేర మళ్లీ రాష్ట్ర రాజధానిలో సంచలనం ప్రారంభమైంది.

క్రితంవారమే తెలంగాణా అభ్యున్నతికి సంబంధించిన ఉన్నతాధికార సంఘసమావేశం ప్రధానమంత్రి అధ్యక్షతన ఢిల్లీలో జరి

**మా హైదరాబాదు విలేఖరి**

గింది. అందులో పాల్గొనేందుకు ముఖ్య మంత్రి బ్రహ్మానందరెడ్డి, ప్రాంతీయ సంఘాధ్యక్షుడు చొక్కారావుగారలు ఢిల్లీ వెళ్లివచ్చారు. ఆ సమావేశంలో కేవలం ఈసంవత్సరపు ప్రణాళికా వ్యయంలో తెలంగాణా భాగం గూర్చిమాత్రమే చర్చలు జరిగాయనుకున్నారు. కాని నాయకులంతా తిరిగివచ్చిన తరువాత వార్తాపత్రికలు ఢిల్లీ నుంచి ఒక వార్తను ప్రకటిస్తూ, తెలంగాణా సమస్యా పరిష్కారానికి ప్రధాన మంత్రి మరో ప్రయత్నం చేయబోతున్నా రనీ, ఇందుకు చొక్కారావుగారు చేసిన కొన్ని ప్రతిపాదనలు ప్రాతిపదిక కాగల వనీ తెలియజేశాయి.

చొక్కారావుగారు ఈవార్తపైన వ్యాఖ్యానిస్తూ ప్రధానమంత్రి పూనుకుంటేనే ఈ సమస్య శాశ్వతంగా పరిష్కారమైపోతుం దనీ, ఢిల్లీ వెళ్లేముందు ప్రజాసమితి నాయకుడు చెన్నారెడ్డిగారితో సంభాషించే వెళ్లా ననీ, ఆయనతో మంతనాలు జరపడానికి ఇది అత్యంత అనుకూలమైన సమయమనీ చెప్పారు.

అసలు ఢిల్లీనుంచి వెలువడిన వార్తకు అధికార ప్రేరణ తప్పకుండా వుంటుందని ఇక్కడి అధికార కాంగ్రెసువర్గాల్లో అభిప్రాయం కలిగింది. బ్రహ్మానందరెడ్డిగారు ఢిల్లీవెళ్లడానికి కారణమదేననికూడా చెబుతున్నారు.

ముఖ్యమంత్రి పదవిలో బ్రహ్మానందరెడ్డి స్థానే తెలంగాణా నాయకుని నియామకం జరగడం, తెలంగాణా ఆర్థిక అభ్యున్నతికి దశవర్ష ప్రణాళికను రూపొందించడం, అందుకవసరమైన నిధులకోసం కేంద్రం గ్యారంటీ ఇవ్వడం, తెలంగాణా ప్రభుత్వోద్యోగుల పిర్యాదులను తొలగించడం, ప్రాంతీయ సంఘం అధికారాలను చట్టబద్ధంగా పెంపొందించడం- ఈ ప్రాతిపదికపైన తెలంగాణా సమస్యకు పరిష్కారాన్ని నిర్ణయించవచ్చునని చొక్కారావుగారు అభిప్రాయపడుతున్నారు.

చెన్నారెడ్డిగారితోను, ప్రజాసమితి ఇతర నాయకులతోను చొక్కారావుగారు జరిపిన మంతనాల ఫలితంగా వీరిచేత ప్రత్యేక రాష్ట్రకోరికను విరమింపచేయ వచ్చునన్న విశ్వాసం చొక్కారావుగారికి కలిగింది.

ఇందుకు భిన్నంగావుంది బ్రహ్మానంద రెడ్డిగారి ఆలోచన. ప్రత్యేక తెలంగాణా డిమాండిటూ ప్రస్తుతం లేదు. అప్పుడప్పుడు ప్రధానమంత్రి చొక్కారావులాంటి వారితో ఇంటర్వ్యూలివ్వడం, వారే పెద్ద ప్రధానేదో పరిష్కారాన్ని చేయబోతున్నా రని చెబుతూవుండడం మూలంగా ప్రజాసమితి బలాన్ని పుంజుకొనడానికి దోహదమవుతున్నదని, ప్రజాసమితిలో రెండువర్గా లున్నాయని; ప్రధాని జోక్యంచేసుకుంటే ఇందులో ఒకవర్గాన్ని సునాయాసంగా చీలదీయవచ్చునని, చెన్నారెడ్డిగారినికూడా దారికి తీసుకొనిరావడం ఏమంత కష్టమైన పనికాదని, కాగా వచ్చే శాసనసభ ఎన్నికల్లో అధికార కాంగ్రెసు దెబ్బతింటుందేమో

—కొరవ 12 వ పేజీలో



తెలంగాణా సమస్య తెగలేదు-
ఎన్. జి. ఓ. ల సమస్య తెలలేదు-
సమస్యలంటే సరదానా మీకు?

# "నన్ను ప్రశ్నించేహక్కు మీకులేదు"

## -పి. సి. సి. నోటీసు : ఎన్. సి. జవాబు

కాంగ్రెస్ క్రమశిక్షణఅనేది దాని బలాబలాలనుబట్టి, ఆయా సభ్యుల హోదా పలుకుబడులు గ్రూపు సంబంధాలనుబట్టి, వారి అవసరాన్నిబట్టి ఆధారపడివుంటుందే కాని, వారు సంస్థకు ద్రోహం చేశారా లేదా అనేదాన్నిబట్టి వుండదు. శాసన సభలోకాని, పార్లమెంటులోకాని, కాంగ్రెసుకు మంచి మెజారిటీకాని వుంటే, పార్టీలో చేర్చుకోమని ప్రాధేయపడినా చూద్దాంలే అనే నిర్లిప్త వైఖరిని అవలంబి స్తారు. లేదా కాంగ్రెస్‌కు ద్రోహంచేసిన వానికి సంస్థలోచోటులేదుపొమ్మని పెట్టుగా ప్రకటిస్తారు. తగినంతబలం లేకపోయిందా కాంగ్రెస్ అభ్యర్థిని ఓడించి వచ్చినవాడైనా సరే, గతాన్నిమరచి మాతృసంస్థలో వచ్చి చేరమని మర్యాదగా ఆహ్వానం అందజేస్తారు. ఈ విధమైన సంఘటనలు రాష్ట్ర దాకా పనిలేదు, మనజిల్లాలోనే కోకొల్లలు. అందితేజుట్టు అందకుంటే కాళ్లు -ఇదీ వరస!

మొన్న పార్లమెంటు ఎన్నికల్లో కనివినీ ఎరుగని విజయ పరంపరలు చేకూరాయికాబట్టి, ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం క్రమశిక్షణా దుడ్డుకర్రను చేత ధరించినట్లుంది; నీవు కాంగ్రెస్ అభ్యర్థికి వ్యతిరేకంగా పనిచేశావుకాబట్టి నిన్నెందుకు సంస్థ నుండి తొలగించకూడదో సంజాయిషీ చెప్పుకోవలసింది-అంటూ నోటీసులు జారీ చేస్తున్నది. నెల్లూరుజిల్లాకు సంబంధించి ఎవరెవరికి ఇటువంటి శ్రీముఖాలు జారీ అయ్యాయో తెలియదుకాని, జిల్లాపరిషత్తు మాజీ ఛైర్మన్ శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖర రెడ్డికిమాత్రం ఒకటందిందట. చంద్రశేఖర రెడ్డి బాధస్తుడు, నేను వ్యతిరేకం చెయ్యలేదు, అదంతా దుష్ప్రచారం అని వ్రాసుకొని వుండినా; లేక ఏదో జరిగిపోయింది, క్షమించండి అని చెప్పుకొనివుండినా మన మహామనత వహించిన కాంగ్రెసుమారాజులు క్షమాభిక్ష పెట్టివుందురు! ఎన్. సి. అవిధానాన్ని అనుసరించకుండా, పి.సి.సి. ప్రెసిడెంటు నరసారెడ్డిగారికి సవాల్‌లాంటి సమాధానం విసిరాడు. ఎన్నికలకుముందే రాజీనామా పారేసిన నన్ను సంజాయిషీ అడగడానికి మీకు హక్కెక్కడిది అనే విధంగా జవాబు వ్రాశాడట. ఆయన సమాధాన సారాంశాన్ని అవధరించండి-

నా విషయంలోమాత్రం మీరు యథార్థాన్ని గుర్తించినందుకు చాల సంతోషం. అయితే నాకు నోటీసుయిచ్చే హక్కు మీకు లేదు.

లోగడ కోవూరు సమితికి పిసిసి

—కొరవ 12 వ పేజీలో

**మంచి భవనం అమ్మకం**

నెల్లూరు దర్గామిట్టలో, కస్తూరిదేవి విద్యాలయానికి ఎదురుగా, లోగడ, ఇన్‌కంటాక్సు ఆఫీసువుండిన భవనంఅమ్మబడును. 210 అంకణాల ఖాళీజాగా; రెండంతస్తుల పెద్దభవనం. వివరాలు క్రిందివారివల్ల తెలిసికోవచ్చును.

- పి. గోపాలకృష్ణయ్య,
C/o మాగుంట రాఘవరెడ్డి,
రాయాజివీధి - నెల్లూరు.

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన

ఫోర్డు: 3000 - 46 H. P.
ఉర్సాస్ - C328 - 35 H. P.

**ట్రాక్టర్లకు అడ్వాన్సు బుకింగ్**

ప్రారంభించినాము. కావలసినవారు వెంటనే తమపేరు రిజిష్టరు చేయించుకొనగోరుతాము.

— పంపిణీదారులు —

రావు సన్సు, ట్రాక్టరు స్కూటర్ డివిజన్
రామసుబ్బయ్యవీధి - ట్రంకురోడ్డు.
నెల్లూరు.
ఫోన్ నెం. 684.

**ST. ANN'S CONVENT SCHOOL KAVALI.**

సెయింట్ ఆన్స్ కాన్వెంటు స్కూలు (పూర్వపు విశ్వోదయ ప్రిపరేటరీ స్కూలు) వేసవి సెలవుల తర్వాత 16-6-71 తేదీ యిదివరకటివలెనె విశ్వోదయ ఆవరణ యందే తిరిగి తెరుస్తున్నాము.

వివరములు కోరువారు ఈ క్రిందివారితో సంప్రదించవలయును.

ఫాదర్ కురియాకోస్,
కేథలిక్ మిషన్, కావలి.


## హెచ్చరిక

* * *

బెజవాడ పట్టణ వాస్తవ్యులు వేగ పూడి వెంకటపతిరెడ్డి 7-5-71 తేదీ శుక్ర వారము జమీన్ రైతు పత్రికలో యిచ్చిన ప్రకటనకు జవాబుగా యిది ప్రకటించబడ మైనది.

శ్రీ వేగపూడి వెంకటపతిరెడ్డికి సింగ పేట గ్రామవాస్తవ్యురాలు మిరియాల చిన్నారెడ్డి భార్య రమణమ్మ ఆస్తితో ఏలాంటి సంబంధములేదు. మిరియాల రమణమ్మ 5-1-71 తేదీ తన కడపటి వీలునామా వ్రాసి, ఆమె చాలాకు యావ దాస్తిని మిరియాల వెంకారెడ్డి కొమార్తె సుగుణమ్మకున్ను, మిరియాల రమణారెడ్డి కొమారుడు శ్రీనివాసులురెడ్డికిన్నీ; మిరి యాల రమణమ్మ గుమాస్తా కావేటి కోటయ్యకు కొంతయున్ను పై వీలునామా ప్రకారం చెందజేసియున్నది. పైప్రకారం వేగపూడి వెంకటపతిరెడ్డికి లేట్ మిరియాల రమణమ్మ ఆస్తిలో ఏలాంటి హక్కు బాధ్య తలులేవు. కనుక మిరియాల రమణమ్మ బాకీదారులు వేగపూడి వెంకటపతిరెడ్డి 7-5-71 తేదీ యిచ్చిన ప్రకటన నమ్మి బాకీలు చెల్లించినయెడల అది ఎంత మాత్రమున్నూ చెల్లనేరదు. సదరు బాకీలు మావద్ద వీలునామా ప్రకారము చెల్లించ వలసియున్నదని యిందుమూలకముగా హెచ్చరించడమైనది.

ఇట్లు,
మిరియాల వెంకారెడ్డి,
మిరియాల రమణారెడ్డి,
సింగపేట.


## శూలహారిణి
### ట్రేడ్ మార్కు హెచ్చరిక

"శూలహారిణి" అనుభవ వైద్యశాల లక్ష్మీపురము నెల్లూరు-2 అను పేరనామ శూలలకు కడుపునొప్పి మందు ట్రేడ్ మార్కు నా భర్తగారగు కీ. శే. డాక్టర్ పివ్విట్టి సుబ్రహ్మణ్యంగారి పేర రిజిస్టరు చేయబడినది. వారి తదనంతరము "శూలహారిణి" ట్రేడ్ మార్కు వారి భార్య నగు నా పేరు మార్చబడినది. ఆ ట్రేడ్ మార్కుపైన ఎవరేని సదరు మందును మార్కెట్లో విక్రయించి అమ్మినయెడల ట్రేడ్ మార్కు భంగము కలిగించుటయేగాక ప్రాసిక్యూషన్‌కు బాధ్యులగుదురని ఇందు మూలముగా తెలియచేయుడమైనది. "శూల హారిణి" కావలసినవారు ఈ క్రింది విలాసమునకు వ్రాసి తెప్పించుకొనవచ్చును

అనుభవ వైద్యశాల,
శ్రీమతి పి. లక్ష్మీకాంతమ్మ,
వైఫ్ ఆఫ్ కీ. శే. డాక్టర్ పి. సుబ్రహ్మణ్యం
లక్ష్మీపురం — నెల్లూరు-2.



### జమీన్ రైతు

| | |
|---|---|
| సంవత్సరం చందా | రు. 15-00 |
| 6 మాసములకు | రు. 8-00 |
| ఒక్కప్రతి | రు. 0-30 |



# జమీన్ రైతు

శ్రీ విరోధికృతు వైశాఖ బహుళ ద్వాదశి శుక్రవారం 21 5 71


## శ్రీ నిజలింగప్ప

పాతకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప విరమించుకున్నారు; ఆయన స్థానంలో సాదిక్అలీ తాత్కాలికాధ్యక్షుడుగా ఎన్నుకోబడినారు.

పాతకాంగ్రెస్ వుంటుందో, కాలగర్భంలో కలిసిపోతుందోగాని; అధ్యక్షుడుగా శ్రీ నిజలింగప్ప నాయకత్వంమాత్రం చరిత్రలో చిరస్థాయిగా వుండిపోతుంది. నిజలింగప్ప అధ్యక్షుడుగా వున్నప్పుడు మహోన్నతమైన కాంగ్రెస్ రెండు ముక్కలై పోయి వుండవచ్చు. నిజలింగప్పగారు అధ్యక్షుడుగా వున్నప్పుడే కాంగ్రెస్ తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొని వుండవచ్చు. నిజలింగప్ప హయాంలోనే కాంగ్రెస్ తన పూర్వస్థానాన్ని, ప్రతిష్ఠను కోల్పోయివుండవచ్చు. నిజలింగప్ప ఆధ్వర్యంలోనే పాతకాంగ్రెస్ తుడిచిపెట్టుకొని పోయివుండవచ్చు. కాని తాను అలంకరించిన పదవి ప్రతిష్ఠను, తన వ్యక్తిత్వాన్ని కాపాడడంలో, సుందరమా మారుతాలను సైతం తట్టుకొని, కొండవలె నిలబడగలిగిన గుండెగల కాంగ్రెస్ అధ్యక్షుణ్ణెవరినైనా చెప్ప వలసివస్తే, శ్రీ నిజలింగప్పనే ముందు పేర్కొనక తప్పదేమో!

కాంగ్రెస్ సుదీర్ఘ చరిత్రలో ఇటువంటి విభేదాలు, సంక్షోభాలు అసంఖ్యాకంగా వుత్పన్నమయ్యాయి. కాంగ్రెస్ దాదాపు రెండుగా చీలిపోవడంకూడా కొత్తకాదు. స్వాతంత్ర్యానంతరమైతే, కాంగ్రెస్ అధ్యక్షత - ప్రధాని పదవుల మధ్య సంఘర్షణలు సంభవించి, కాంగ్రెస్ అధ్యక్షతే తలవంచిన సందర్భాలూ లేకపోలేదు. చినప్పన్న చెప్పిందే వేదం అన్నట్లు, ప్రధాని చెప్పిందే కాంగ్రెస్ సిద్ధాంతం అయింది; ప్రధాని చేసిందే క్రమశిక్షణ అయింది. ప్రధానత్వానికి కాంగ్రెస్ అధ్యక్షత దాసోహమయిపోయింది. ఆచార్య కృపలానీ, పురుషోత్తమదాస్ టాండన్ వంటి మహామహులు దణ్ణంపెట్టి తప్పుకో వలసివచ్చింది. ప్రధానిని అనుసరించడమో, లేక పైదొలగడమో తప్ప అధ్యక్షుడయ్యేవ్యక్తికి గత్యంతరం లేకుండా పోయింది. వ్యక్తిత్వాన్ని, ఆత్మాభిమానాన్ని వదలుకున్నవారు తప్ప ఆ పదవిని ఆకాంక్షించేవారుకాదు. ఆఖరుకు, అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షతకంటే, పంచాయతీ సమితి అధ్యక్షతే మేలనే అభిప్రాయం ఏర్పడిపోయింది. శ్రీ నిజలింగప్ప అటువంటి అధ్యక్షుడుగా వుండలేకపోయాడు; కాంగ్రెస్ అధ్యక్షతను అటువంటి దౌర్భాగ్యస్థితిలో వుంచలేకపోయాడు. ఆయన చేసిన మహాపరాధం అదే!

కాంగ్రెస్‌లో క్రమశిక్షణ ఈ రోజు ఒక్క రోజుగా పోలేదు. అది క్రమంగానడలుతూ వచ్చింది. నాయకత్వంలోవున్న వ్యక్తుల అభీష్టాలకు, అనుకూలాలకు, అవసరాలకు అనుగుణంగా అది ప్రయోగించబడుతూ వస్తున్నది. సర్దార్ పటేల్ హయాంలో సంస్థకు వ్యతిరేకంగా ప్రవర్తించడానికి, క్రమశిక్షణను వుల్లంఘించడానికి ఎంతటి మహానాయకునికైనా గుండె చాలేదికాదు. సుభాష్‌చంద్రబోస్ మీద చర్యతీసుకోగలిగిన ధీమా, ధైర్యము, పటుత్వము సంస్థను నడిపేవారికి వుండేది. ఈనాడు క్రమశిక్షణను వుల్లంఘించినవాణ్ణి కాకుండా, పాటించినవాణ్ణి శిక్షించే దుర్భలస్థితికి, దైన్యస్థితికి, దగుల్బాజీస్థితికి కాంగ్రెస్ దిగజారిపోయింది. అప్పుడు వ్యక్తులు కనపడేవారు కాదు, క్రమశిక్షణే కనపడేది. ఇప్పుడు వ్యక్తులుమాత్రం కనపడుతున్నారు; వ్యక్తులనుబట్టే క్రమశిక్షణా సూత్రాలు సమయానుకూలంగా మారుతున్నవి. దీన్ని అడ్డుకోదలచాడు నిజలింగప్ప; అదే అతని అపరాధమైంది!

కాంగ్రెస్‌లో ముఠాతత్వం ఈనాటిదికాదు. అనాదిగావుంది. అన్ని అనర్థాలకు అది కారణమైంది. సంస్థ చీలిపోవడానికి అదే కారకమైంది. నిజలింగప్ప అందుకు అతీతుడుకాడు; ప్రధాని ఇందిరాగాంధీ అందుకు మినహాయింపుకాదు. కాంగ్రెస్‌లో ముఠాతత్వం ఎంతవరకు పోయిందంటే; ఎవరి పదవిని వారు కాపాడుకోవడంలో, ఎవరి ఆధిక్యతను వారు నిల్పుకోవడంలో, ఎవరి చర్మాన్ని వారు కాపాడుకోవడంలో సంస్థను, సంస్థ పరువుప్రతిష్ఠలను, సంస్థ నియమ నిబంధనలను, సంస్థ నీతి నియమాలను బలిపెట్టేవరకు పోయింది. ఇందిరాగాంధీ కాంగ్రెస్ నిర్ణయానికి వ్యతిరేకంగా పోయిందన్నా, తనమాటను కాదనిపించిందన్నా, వాటన్నిటినీ కప్పిపుచ్చుకోడానికి అభ్యుదయ మేలిముసుగును కప్పుకున్నదన్నా; నిజలింగప్ప ప్రధాని అంతటి ఆమెను సంస్థనుండి తీసివేశాడన్నా, సంస్థ రెండుముక్కలగుటకు కారకుడని పించుకున్నాడన్నా— ముఠాతత్వపు పరాకాష్ఠ దశ తప్ప వేరుకాదు. అయితే ఈ ఇరువురి వైఖరిలో, ఇరువురి ప్రవర్తనలో ఎంతో తేడావుంది. కాంగ్రెస్ నిర్ణయాన్ని తుంగలోత్రొక్కి, వ్యక్తిగత అహమును ప్రదర్శించిన ప్రధాని వైఖరి సమర్థనీయమేకాదు. ఇందిరమ్మ అంతరాత్మ కాని, ఆమెను అనుసరించిన నాయకుల అంతరాత్మలుకాని ఆ విషయాన్ని ఘోషించి చెప్పగలవు. నిజలింగప్ప తీవ్రమైన వైఖరి ననుసరించినాడని అభిప్రాయపడడం తప్ప, క్రమశిక్షణాచర్య తీసుకోవడాన్ని ఎవ్వరూ ఆక్షేపించలేరు. అతన్ని ప్రధాని వ్యతిరేకిగా పేర్కొనవచ్చుకాని, కాంగ్రెస్ అధ్యక్షుడుగా అతను తన అధికారాన్ని దుర్వినియోగం చేశాడనికాని, అతిక్రమించాడనికాని అనలేరు. అందరు కాంగ్రెస్ అధ్యక్షులవలె అతనూ అధికారానికి సలాంకొట్టివుంటే, దాసోహం అనివుంటే, వంత పాడివుంటే అతనూ అభ్యుదయవాదిగా చెలామణీ అయివుండేవాడు, సమైక్య కాంగ్రెస్ అధ్యక్షుడుగా కిలవేసుకొని వుండేవాడు, కోరుకొని వుంటే రాష్ట్రపతి గద్దెను ఎక్కివుండేవాడు. ఆ పని చేయలేకపోవడమే అతను చేసిన నేరం!

రెండేళ్ల కాంగ్రెస్ కల్లోలంలో, ముఖ్యంగా 1969 ఉత్తరార్థంలో, నిజలింగప్ప నిర్వహించినపాత్ర, ఆయన ప్రదర్శించిన ధైర్యసాహసాలు, ఆయన తీసుకున్న శ్రమ, ఆయన పడిన మానసిక వ్యథ, ఆయన గురియైన వ్యక్తిగత నష్టము, ఆయనచేసిన త్యాగము, ఆయనచూపిన నిగ్రహము, ఆయన భరించిన అవమానము, అపవాదులు— అనితరసాధ్యమని చెప్పాలి. ఇంకొకరైవుంటే వుచ్చులు త్రెంచుకొని ఇంటికి పోయివుందురు; అనేకానేక అవతారాలు ఎత్తివుందురు;

ఒక ధర్మనిష్ఠగా, ఒక పవిత్ర కార్యంగా చలించకుండా ఆయన తన బాధ్యతలను నిర్వర్తించాడు. తాత్కాలికంగా ఆయన విఫలమైవుండవచ్చు, పరాజయం పొంది వుండవచ్చు, చులకనై వుండవచ్చు, ఏటికి ఎదురీది వుండవచ్చు, తప్పుదారిన నడిచాడనిపించుకొని వుండవచ్చు; కాని అతను దేనికొరకు బెదరిగా, మొండిగా నిలిచాడో, దానివిలువ తర్వాతైనా గుర్తింపుకు రాకపోదు. క్రమశిక్షణ కోసం ఆయనచేసిన తపస్సు ఒకనాడు ప్రశంసలు అందుకోక తప్పదు. నిజలింగప్ప కాంగ్రెస్ అధ్యక్షత చరిత్రలో చెక్కుచెదరకుండా నిల్చిపోక తప్పదు. ఆగుండెగల మనిషికి జేజేలు

## ఈవారం విశేషాలు

### బడ్జెట్ బాధలు

మామూలుగా ఫిబ్రవరి మార్చిలో వచ్చే బడ్జెట్ ఋతువు కాస్త మధ్యంతర ఎన్నికల మూలంగా, వాయిదాపడి ' మే ' కు నెట్టుకొచ్చింది. రేపు 24 తేదీ రైల్వేబడ్జెట్, 28 తేదీ కేంద్ర మంత్రి చవాన్‌గారి బడ్జెటు రుచి చూడబో తున్నాం.

మన ఆర్థికవ్యవస్థ చాలా క్లిష్టదశలో వుంది. దీనికితోడు ఇప్పుడు భారతదేశాని కొచ్చిపడ్తున్న బంగ్లాదేశ్ లక్షలాది కాందిశీక సోదరుల బెడద వొకటి ఏర్పడింది. పిల్లిమెడలో బడ్జెటను గంట కట్టే చేయడమనేది కష్టమే. కొన్ని కొత్త పన్నుల బాధ వుండొచ్చు ననిపిస్తున్నది. సోష లిజం పండగకు పిండివంటలు తయారు కాబోతున్నవి. 'పన్ను' తీసినా వేసినా బాధేమరి!

### 200 కోట్లు

అందరూ శిబిరాల్లో లేకపోయినా ఇంత వరకూ బంగ్లాదేశ్ నుండి భారత సరిహద్దు ప్రాంతాలకొచ్చిన కాందిశీకుల సంఖ్య దాదాపు 30 లక్షల మంది వుండవచ్చునని అంచనా వేయడం జరిగింది. ఇంత మందికి కనీసం ఆరునెల్లపాటైనా తాత్కాలిక పునరావాస వసతిసౌకర్యాలేర్పాటు చేయాలంటే కనీసం 200 కోట్ల రూపాయలైనా కావల్సివుంటుందని అంటున్నారు. ఐ. రా. స. హైకమిషనరు ఈ మేరకు సహాయదర ఖాస్తు పెట్టుకోవడంకూడా జరిగింది. ఐ. రా. స. కాందిశీకుల హైకమిషనర్ కార్యాలయ అధికారులు ఇండియా కొచ్చి స్వయంగా పరిశీలించి వెళ్లారుకూడా. ఐ. రా. స. ప్రధాని కార్యదర్శి యుథాంట్- ఇండియా భూభాగంలోకొస్తున్న బంగ్లాదేశ్ కాందిశీకులకోసం ప్రపంచదేశాల సహాయాన్నర్థిస్తూ వొకవిజ్ఞప్తిని జారీచేసారు. పాకిస్తాన్ ఎంతగా అడ్డంపడినా విస్తార పొందింది. కొత్త పునరావాస మంత్రి ఖాదిల్కర్‌కు గడ్డుసమస్యేమరి.

బంగ్లాదేశ్ విషయంపై జయప్రకాశ్ నారాయణగారు ప్రపంచ పర్యటనలో వున్నారు. ప్రపంచ శాంతిసమితి సమావేశంలో యీ విషయమై ప్రస్తావించేందుకు శ్రీ వి. కె. కృష్ణమీనన్ ఆధ్వర్యంలో వొక డెలిగేషన్ బృందం బుడాపెస్ట్ వెళ్తోంది.

భారత-పాక్ దౌత్యసిబ్బంది తరలింపు విషయమైన స్విట్జర్లండును రాయబారి బిల్లి మళ్లీ ఇప్పుడు వెనక్కు తగ్గుతున్నది పాకిస్తాన్.

### కలకత్తా హత్యలు

మధ్యంతర ఎన్నికలకుముందు పశ్చిమ బెంగాల్ ఫార్వర్డ్‌బ్లాకు చెర్మన్ హేమంత కుమారబాసును నిలువునా హత్యగావించడంతో శ్యామపుకూర్ నియోజకవర్గం ఎన్నిక నిల్చిపోయి రేపు జూన్ 6 తేదీ ఎలక్షన్ జరుగుతుందని ప్రకటన జారీ అయింది. మళ్లీ మార్క్సిస్టు అభ్యర్థితో పార్వర్డ్‌బ్లాకు అభ్యర్థి అజిత్‌విశ్వాస్ పోటీకి నిల్చారు. మళ్లీ ఫార్వర్డ్ బ్లాకు అభ్యర్థి హత్యగావించబడ్డారు. ఒక సమావేశం నుంచి ఇంటికి తిరిగివెళ్తుంటే గుర్తుతెలియని దుండగులు పిస్టల్‌తో కాల్చిచంపారట. మళ్లీ శ్యాంపుకుర్ ఎన్నిక వాయిదా పడింది. ఇంతకంటే ఘోరమైన సంఘటన ఇంకెక్కడా జరిగివుండదు.

కలకత్తాలో కొయిలిషన్ ప్రభుత్వం ఏర్పడిందనేగాని అరాచక నృత్యం జరుగు

—కాలం 12 వ పేజీలో

## జనవాణి

### కలెక్టరుగారు ఇంత భయస్తులా?

గూడూరు తాలూకాలో 26-5-71 తేదిన జిల్లా కలెక్టరుగారి పర్యటన వివరం మీకు తెల్సేవుంటుంది; నాందారమ్మపేట, పాలిచర్ల, వాకాటివారి కండ్రిగ, ఎగువ రాజపాళెం గ్రామాల్లో కలెక్టరు పర్యటించడానికి మొదట అనుమతించారు. నాందారమ్మపేట పశువుల ఆస్పత్రికి ప్రారంభోత్సవం, తర్వాత మూడు గ్రామాల్లోను వీధిదీపాలకు ప్రారంభోత్సవ కార్యక్రమాలు ఏర్పాటు చేసుకోవడమైంది

పై నాలుగుగ్రామాల సర్పంచ్‌లందరూ విద్యుచ్ఛక్తి బోర్డుసభ్యుడు శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డిని వెంటపెట్టుకుని కలెక్టరు గార్ని కల్సుకుని పై కార్యక్రమాలు 'ఫిక్స్' చేసుకుని ఆహ్వానపత్రికలు పంచుకోవడం కూడా జరిగింది. ఇక్కడ విశేషమేమిటంటే పైనాలుగు గ్రామాల్లో మొదటిపూరు నాందారమ్మపేట కోటసమితిలోనిది. మిగతా మూడుగ్రామాలు పాలిచర్ల, వాకాటివారి కండ్రిగ, ఎగువరాజపాళెం గూడూరు సమితిలోనివి. ఆఖరు మూడు గ్రామాల్లోని వీధి దీపాల కార్యక్రమం పంచాయతీలకు గ్రామస్తులకు సంబంధించిందేగానీ సమితులకు ఎట్లాంటి సంబంధం లేదు. ఒకవేళ సంబంధమున్నా యిదొక పెద్ద పట్టించుకోవల్సిన వ్యవహారం కాదు.

కాని దురదృష్టవశాత్తు గూడూరు సమితి రాజుగారు, గూడూరు ఎమ్మెల్యేగారి సమేతంగా వెళ్ళి- పై కార్యక్రమాల్ని ఏర్పాటు చేసుకున్న తర్వాత జిల్లా కలెక్టరుగార్ని కలుసుకుని "మా అనుమతిలేందే మా రాజ్యమైన గూడూరు సమితిలోకి మీరు యీ రూపంలో ప్రవేశించడం భావ్యం కాదు"-అని కలెక్టరుగార్ని ఆజ్ఞాపించారట.

దీంతో ఈ గౌరవంతా మనకెందుకని కలెక్టరుగారు కోటసమితిలోని నాందారమ్మపేట కార్యక్రమం తప్పనిచ్చి మిగతా మూడుచోట్ల కార్యక్రమాలను రద్దుచేసుకున్నట్లుగా ప్రకటించారు.

అయ్యా, చూచారా మన నాయకమ్మన్యులు ఇష్టారాజ్యాలు ప్రకటిస్తున్నారు. ఐ. ఎ. ఎస్ ఆఫీసర్లకు కూడా ఆజ్ఞలు జారీచేస్తున్నారు! ఐ.ఎ.ఎస్. ఆఫీసర్లుకూడా అధికారపక్షంవారి బెదిరింపులకు ఇట్లా లొంగిపోతే రాజకీయాల్లో ఇక ప్రతిపక్షాలకు రక్షణేది?

ఉదాహరణకు - మోమిడిగ్రామం గూడూరు ఎమ్మెల్యే శ్రీ వేమారెడ్డి రామచంద్రారెడ్డిగారి స్వగ్రామం, అయినా కోటసమితిలో చేరినది. అచ్చటి వీధిదీపాల ప్రారంభోత్సవ సభకు ముందు కోటసమితి రాజు అనుమతిలేందే కలెక్టరుగారు రావాలని

—కాలం 12 వ పేజీలో

# ఇందిరమ్మ సోషలిజం, అభ్యుదయం

ఇందిరా గాంధి నిజమైన సోషలిస్టా? అని ప్రశ్నవేసుకుని, కానేకాదని జవాబు చెప్పి, ఐతే మరేమిటంటే ఆమె అభ్యుదయ బూర్జువా అని కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి అన్నట్లు విన్నాము. బూర్జువా, ప్రొలిటేరియన్ అనే పదజాలానికి యోగ్యతను ఎవరు సంపాదించుకున్నదీ ప్రపంచంలో మహావివాదాస్పదమైన సంగతి. నీ కంటె నేను తీవ్రవాదిని గనక నా దృష్టిలో నీవు



అందర్ని ఇజాలకు
సరిపోతుంది
ఇందిరమ్మ ఇజం—
నిజం, మెస్మరిజం!

బూర్జువా. నేనంటే నీకు గిట్టదుగనక నన్ను ప్రొలిటేరియన్‌గా చిత్రించి అందరికీ తెలిసేటట్టుగా కమ్యూనిస్టు అని నిందిస్తావు. అందువలన బూర్జువా పదంమీద చర్చ మన కప్రస్తుతం.

ఇక అభ్యుదయం విషయం. ఉదయం అనగా అందరికీ సౌఖ్యం, శాంతి కలిగించే స్థితి. ఆ వైపుకు వెళ్ళడమే అభ్యుదయం.

అందరికీ హాయి అంటే దాని కొలిచేదెట్లా? మహాత్మాగాంధి ఒక కొంతబద్దను మన కిచ్చారు దానిపేరే Unto This Last అనగా ఇదిగో, ఈ కట్టకడపటి వ్యక్తికి ముక్తి దొరకడమే గీటురాయి. ఆ ఖరు మనిషికి న్యాయంజరిగితే అందరికీజరిగినట్టే గదా!

అటువంటిపని మనప్రధానిచేస్తున్నదా? దేశంలో కుగ్రామంలో వుండే సన్నరైతు–వ్యవసాయపుకూలీ కడపటివారు. వారి అభివృద్ధికై పథకాలువేసింది, అమలు జరుపుటకు పూనుకున్నది ప్రభుత్వం. పనిచేయగలవారికి పని కల్పించడానికై అటువంటి గ్రామాలలోనే పథకాలను ఆరంభించింది ప్రభుత్వం. కుటుంబానికి నెలకు రూ. 100 కనీసం దొరికే మార్గాన ప్రయోగం నడుస్తుంది ఇది సఫలమైతే ఇంకా ఎక్కువ పెట్టుబడిని అందుకై వినియోగించి పల్లెల్లో పనిచేయగల ప్రతివ్యక్తికీ పని దొరికేట్లు చేయవచ్చును.

పనిగాక పల్లెలలో సన్నజనం కోరేది భూమి. దీనిని భూమిహీనులందరు పొంది, నిల్పుకోగలరా అంటే, అనేక కారణాల వలన నిల్పుకోలేరు. కాగా, శ్రద్ధగల సన్నజీవి భూమిని పోగొట్టడు. ఆ మట్టిలో పొర్లాడి, తన శ్రమను సొమ్ముచేసుకుంటాడు. భూమిని కొత్తగా పొందిన భూమిహీనులలో సగంమంది భూమిని నిల్పుకోగల్గినా, అది విశేషమే. భూమిని స్వంతంగా నిల్పుకోలేనివారు ఇతరుల వ్యవసాయాలకు సాయంజేసి లేక మట్టిపనులుజేసి పొట్టపోసుకుంటారు.

అటువంటి భూమికై ఒక నమూనా పోరాటాన్ని ఆంధ్రలో కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి ప్రారంభించడానికి సంకల్పించినట్లు పత్రికాముఖంగా వెల్లడయినది. మర్నాడే భూస్వామ్య గరిష్ఠపరిమితిని తగ్గించి భూమిహీనులకు భూమిదొరికేట్లు చేయడానికై కేంద్రప్రభుత్వం ఒక కమిటీని వేసింది. ఆ కమిటీకిపెద్ద కమ్యూనిస్టుపార్టీ కిసాన్ రంగనాయకుడైన జడ్. ఎ. అహ్మద్. (ఈయనను, లోహియాను, జయప్రకాశ్ మొదలైన మరికొందర్ని నెహ్రూ అఖిల భారత కాంగ్రెస్‌శాఖల నిర్వహణకై నియోగించాడు. లోహియా రాజకీయ శాఖను, అహ్మద్ ఆర్థికశాఖను నిర్వహించేవారు. వీరుభయులు తయారుచేసిన పత్రాలు, గ్రంథాలు కాంగ్రెస్ ప్రచారానికి ఎంతో వుపకరించినవి)

అహ్మద్ కాయికి ప్రధాన మంత్రి బూర్జువాతత్వం అటంకం రాలేదు. ఆమె అభ్యుదయమే ఆయనకు గోచరించింది.

అల్లే మోహన్ కుమారమంగళం! పబ్లిక్ సెక్టర్‌లోని వుక్కుసంస్థలు సరియైన మేనేజిమెంట్‌లో వుండకపోతే, ఆ స్థితిని తొలగించి వాటిని చక్కగా నడిపేటందుకు ఈయన కేంద్రంలో వుక్కు మంత్రిగా వచ్చాడు. కర్మాగారాల సంచాలకులు తామే సర్వజ్ఞులమని భావించి, మేనేజిమెంట్ చేసేవారితో సలహా సంప్రదింపులు లేకుండా స్వయంరాజా స్వయంమంత్రి (Grand Moghul) ధోరణిలో నడవడం ఎంతమాత్రంబాగలేదని కొత్తవుక్కు మంత్రి మందలించాడు. ఈయన ఎవరో మనమెరుగుదుము. ఈయనకూ ప్రధాని బూర్జువాతత్వం అడ్డురాలేదు. అభ్యుదయమే కనిపించింది.

ఇందిరాగాంధి అభ్యుదయ స్వభావ మెట్టిదనగా కన్సర్వేటివులు, యంగ్ టర్కులు, సోషలిస్టులు, కమ్యూనిస్టులు సావకాశంగా పాల్గొనగలిగే కార్యక్షేత్రాన్ని గలిగివున్నది. సెంట్రిజం అనేవిధానం ద్వారా వీరందర్నీ, తనపార్టీలో వైరుధ్యం రాకుండా, ముందుకు నడిపించుకపోగల శక్తిని మన ప్రధానమంత్రి సంపాదించుకుంటున్నది.

ఇది ఏ రూపంలోకి మారుతుందో వూహించడం కష్టం. సామాన్యజనం 'ఇందిరాగాంధి మాయమ్మ' అనేటట్లుగా కొంతకాలం సాగిపోతుంది. ఈ పలుకుబడిని ఆమె, ఆయమ్మ దుర్వినియోగం చేయకుండా కాపాడడమే ప్రతిపక్షాల కర్తవ్యం

* * *

ఇందిరాగాంధిచేత మొన్నటి ఎన్నికలలో ఓటమినిపొందిన సిండికేట్‌పార్టీ మిశ్రమ ఆర్థిక విధానాన్ని కోరుతున్నది అదీ సోషలిజం ఒక కేసనికూడా పలికింది.

అవును, సోషలిజం–సెంట్రిజం ఒకటిగా చలామణీ అయితే సోషలిజం – మిశ్రమ ఆర్థికవిధానం ఒకటిగా ఎందుకు పరిగణింపబడవు? సెంట్రిజమునకు మిశ్రమ విధానమునకు తేడాలేమిటో సిద్ధాంతరీత్యా చెప్పడం సాధ్యంకాదు. సెంట్రిజం అమలు జరుగుతూవున్నపుడు విమర్శనాత్మకంగా దానిని మిశ్రమవాదులు హర్షిస్తే, ఉభయులకు సామీప్యంగలదని మనం భావించవచ్చును.

కాని మిశ్రమవాదులు స్వతంత్రపార్టీ తత్వంవైపుకు మొగ్గితే, సెంట్రిజం కమ్యూనిజంవైపుకు మొగ్గితే, ఉభయులకు దూరమవుతుంది.

నిజానికి పోట్లాట ఇండికేట్–స్వతంత్ర పార్టీలకే ఆర్థికరంగాన వున్నది.

ముస్లింలీగ్‌తోపాటు జనసంఘం ఒకనాటికి సిండికేట్‌తోపాటుగా రెండు సోషలిస్టుపార్టీలతోసహా ఇండికేట్‌లో చేరిపోతే బలమైన సెక్యులర్ సోషలిస్టుపార్టీ ఏర్పడుతుంది. దీనిని గట్టిగా తాత్వికంగా ఎదిరిస్తూ సెక్యులర్ స్వతంత్రపార్టీ (కన్సర్వేటివ్‌పార్టీ, దక్షిణిపార్టీ) నిల్చుతుంది. దీని సవాలుకు జవాబుచెప్పేస్థితిలో మన సోషలిజం వర్ధిల్లితే, పేచీ లేదు. అట్లా కాకుంటే ప్రత్యామ్నాయ విధానం వుండనేవున్నది.

కాని, పాఠకులడగవచ్చును: 'సిండికేట్! సిండికేట్, సోషలిస్టుపార్టీలు

## వారం వార్త

ఇండికేట్‌తో కలియవచ్చును, కమ్యూనిస్టుపార్టీ కొంతవరకు పొత్తుకు పోవచ్చును గాని ముస్లింలీగ్, జనసంఘం రెంటూ ఎట్లావచ్చి కలుస్తవి?' మా ప్రత్యుత్తరాన్ని గమనంగా వినండి:

ముస్లిం లీగ్ కోరేది ముస్లిములకు ఉద్యోగాలలో, చదువులలో, వ్యాపారాదులలో తగినస్థాయి. ఒక సోషలిస్టుపార్టీ వాటిని ప్రసాదించేట్లుంటే, దానివెంట అది ఎందుకు పోరాదు? అది కేరళలో మార్క్సిస్టులతో మునుపు, కమ్యూనిస్టులతో (కేరళ కాంగ్రెస్‌తోకూడా పొత్తుకు సిద్ధమే) ఇప్పుడు కలిసివున్నది. రేపు ఇండికేట్ సోషలిస్టులతో కలుస్తుంది – ఈ వరకే బంగాళంలో పొత్తు కలిపిందిగదా!

కాగా, జనసంఘంతో పొత్తు ముస్లిం లీగుకు ఎన్నటికైనా అభయమిస్తుంది. లోగానే (పాఠకులెరుగుదురు) ముస్లింలీగ్ కార్యదర్శి జనసంఘం ముస్లిం విరుద్ధం కాకుండా వర్తిస్తే దానితో కలియడానికి సంసిద్ధతను ప్రకటించాడు మీ పేరులోనే సంకుచితభావం వున్నదిగనక మార్చాలే దేమీలేదని జనసంఘ నాయకుడు జవాబు

—కొరవ 10 వ పేజీలో

# సంస్కారం లేనిచోట్ల స్టాలిన్లు పుట్టక మానరు!

బాంగ్లాదేశ్ వృత్తాంతంవింటూవుంటె, మనిషికంటె పశువు నయమనిపిస్తున్నది. ఈ పంక్తులు వ్రాసేముందుగా ఈ రచయిత Exodus (ప్రయాణం) అనే పుస్తకం చదువుతూవుండెను. అది యూదులగాథ. పురాతనకాలంలో యూదులకు–క్రయిస్తవులకు వైరం ఎందుకొచ్చిందో, ఎట్లా వచ్చిందో వివరించిన గ్రంథం ఏదీ

## లోకవృత్తం

మాకు లభ్యంకాలేదు. కాని, యూదులను చిత్రహింసచేస్తూవుంటె ఇదేమన్యాయం అని ఎవరూ ఎక్కువగా ఆక్రందించినట్లు కన్పించదు కడకు హిట్లర్ అతిఘోరంగా యూదులను హింసించి, చంపిస్తే హిట్లర్‌పార్టీలో నుండి ఎవరూ ఆక్షేపించలేదు. ఈగుంపు ధర్మం ఆ గుంపును చంపవలసిందేనా, ధ్వంసం చేయవలసిందేనా? రష్యాలో, కమ్యూనిస్టు దేశాలలోకూడా యూదులను బాధిస్తున్నారని తెలిసి, వీళ్ నాం దర్మకై తమ ప్రభుత్వాన్ని ఖండించే అమెరికన్ యువకులు, యువతులు ఆ దేశాలలో యూదుల రక్షణకై గట్టి ప్రయత్నం చేయవలెనని కోరినారు.

అమెరికాలో నీగ్రోల బానిసత్వ నిర్మూలనకై అబ్రహాం లింకన్ ప్రాణం ఒడ్డినాడు. పెద్ద కెన్నెడీప్రాణం, నీగ్రో ఉద్ధరణ కారణంగానేగదా, పోయింది! మానవమూల్యాలకై ఘనమైన కృషిచేసిన అమెరికాలో దక్షిణాదిన ఇప్పటికీ శ్వేతముఖులు నీగ్రోలను సమానంగా చూచేయత్నాన్ని దారుణంగా విరోధిస్తున్నారు గదా!

అదే విధంగా పంజాబీ ముస్లిములు తూర్పుబెంగాలీలను నాశనం చేస్తూవుంటే పరమత పాక్‌దిశన కిమ్మనరే? ఎవరో కొందరు ప్రాజ్ఞులు ఆ హత్యాకాండను నిందించినమాట నిజమేగాని జనంలో సామాన్యంగా తిరుగుబాటులేదే? భుట్టో పార్టీలో విప్లవం పుట్టిందట కాని ఈ కొత్త నాయకుడు బాంగ్లాదేశ్‌లో జరిగే మారణహోమాన్ని ఖండిస్తాడా? ఖండిస్తే ప్రజలు ఆయనను బలపరుస్తారా?

మనదేశంలో అస్పృశ్యతా నివారణకు గాంధీజీ పూనిక ఎంతటి కఠినమైన పరిస్థితులలో నడిచిందో ఇప్పుడైనా తెలిసి వస్తున్నదా? ఆ మహనీయుడు ఆనాడు ఆ ఉద్యమాన్ని నెగ్గించకపోతే, మనదేశం సాంఘికంగా, రాజకీయంగా ఏమై పోయేది?

కాని, అమెరికాలో గాంధిమార్గాన్ననుసరించిన నీగ్రో నాయకుడైన మార్టిన్ లూథర్‌కింగ్ దుర్మరణం పాలైనాడు. బాంగ్లాదేశ్‌లో ప్రజలను గాంధిమార్గాన నడిపించి పరమతివారి దౌష్ట్యాన్ని ఎదుర్కొంటె ముజీబుర్‌రహమాన్ ఆచార్య వినోబాభావే ప్రశంసలనందుకున్నాడుగాని చివరకు పాక్ పరమత హంతకులను తరిమివేయడానికి గెరిల్లాయుద్ధంవరకూ వచ్చింది. ఐతే హంతకులు తమ దారుణకాండను ప్రారంభించగానే, నిరాయుధులై చిత్తస్థయిర్యంతో రొమ్ములొడ్డి కాల్చివేయమని జనం

—కొరవ 10 వ పేజీలో


మెషీన్ తయారీ

## సిమెంటు కాంక్రీటు పైపులు

**3 అంగుళములు డయామీటర్ మొదలు 4 అడుగుల డయామీటర్ వరకు అన్నిసైజులలో అన్నిరకములు ఇండియన్‌స్టాండర్డు స్పెసిఫికేషన్ ప్రకారం తయారుచేసి యివ్వబడును.**

అర్హతగల ఇంజనీర్ల పర్యవేక్షణ, మెషీన్‌తో శాస్త్రీయంగా తయారుచేయబడడమేకాదు: అందుకోసం ప్రత్యేకంగానిర్మింపబడిన రెండు పెద్దట్యాంకులలో 21 రోజులు క్యూరింగుచేసి, పైపుల శక్తి పరీక్షింపబడి ఆతర్వాత విడుదలచేయబడును.

**రోడ్డు కల్వర్టులకు, లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములకు తదితర వ్యవసాయ నీటిపారుదల సౌకర్యములకు మా ప్రెషర్ పైపులు అత్యంత వుపయోగకరమైనవి, గట్టిదనం గలవి.**

మీ అవసరాలనుగూర్చి మా యింజనీరుతో సంప్రతించవచ్చును.

## కృష్ణా ఇండస్ట్రీస్

(రాయలసీమ స్పన్ పైప్ కంపెనీ లీజుదారులు)

**నవలక్‌తోటలు - నెల్లూరు-2.**

ఫోన్: ఫ్యాక్టరీ—809; ఇల్లు—589

## డయబెటిస్ రోగ లక్షణాలు-కొన్ని నియమాలు-నిషేధాలు

# మధుమేహంతో మామూలుగా జీవించడం సాధ్యమే!

ప్రపంచ ఆరోగ్యసంస్థ ప్రతిసంవత్సరం ప్రజలను పీడిస్తున్న ఒకవ్యాధిని తీసుకొని, ప్రబోధం కల్గిస్తుంటుంది. ఈ సంవత్సరం మధుమేహాన్ని (డయబెటిస్) చేపట్టింది. దాన్నిగూర్చి ప్రచారం చేయడం, జాగ్రత్తకల్గించడం ఆరోగ్యసంస్థ ఉద్దేశ్యం. ఈ సందర్భంలో మధుమేహాన్నిగూర్చిన వ్యాసాన్ని ప్రకటిస్తున్నాము.

వడి వడిగా మారుతున్న కాలంతోపాటు వైద్యవిజ్ఞానంకూడా వేగంగా ముందుకు పోతోంది. వైద్యయుగం అన్నంతమాత్రాన అనారోగ్యం పూర్తిగా నిర్మూలించబడక పోయినా, ఒక పాతిక సంవత్సరాలు వెనక్కితిరిగి చూసుకుంటే, రోగనిర్మూలనా నిర్ధారణేమి, ఉపశమనానికైతేనేమి, ఈనాడు, విజ్ఞానవేత్తల చేతుల్లోనుంచి, మనకెన్నో ఔషధాలు బహూకరించబడ్డాయి. కనీసం పెన్సిలిన్ పేరు తెలియని కాలం, ఇంజక్షన్ కోసం సూదికి వరుగెత్తాల్సిన కాలంనుండి, గుండెమార్పిడికూడా చిత్రంగా అనిపించని కాలంలోకి వచ్చి పడ్డాం.... అయితే ఈ వైద్య విజ్ఞాన వికాసం, దురదృష్టవంతులైన మధుమేహం రోగులకు, వాళ్ళ బాధలనుండి ఎంతవరకు విముక్తి కలిగిస్తోంది? ఎంతవరకు వాళ్ళ జీవితాల్లో ఆశను రేకెత్తిస్తోంది? ఈ వైద్య పరిణామాలవల్ల ఈరోగులు ఏమాత్రం లాభాన్ని పొందగలిగారు?

ప్రశ్నే!

ఈప్రశ్న ప్రశ్నగా మిగిలిపోలేదు. దీనికి జవాబు స్పష్టంగా దొరుకుతుంది. ఆనాడు ఈ రోగుల జీవితకాలం కుదించుక పోవడానికి కారణాలు రెడు. ఒకటి-మధుమేహంవల్లవచ్చే మూర్ఛలాంటిరోగం (coma). రెండు రాచకురుప (Corbun_cle) ఈరెండూ ఈరోజు మందులవల్ల చాలావరకు అదుపుకు తేబడ్డాయి. దానితో అకస్మాత్తు మరణాలు 64% నుండి 1% వరకు తగ్గిపోబడ్డాయి. వైద్యశాస్త్ర విజ్ఞానవేత్తలకు, మధుమేహం రోగులందరి పున నా కృతజ్ఞతలు. కాని వీటితో, మధుమేహం తాలూకు విలయ తాండవం ఆగిపోలేదు. ఈరోగులు మధుమేహానికి సంబంధించిన వివిధమైన బాధలతోవృద్ధాప్యందాకా వెళ్లి, అక్కడ వెనక్కి మళ్లి, జీవించే ఉత్సాహంలేక, ముందెళ్ళే మార్గం మూయబడి, నిస్సహాయంగా ఆగిపోయివున్నారు. చావులను అరికట్టడం ఒక్కటేనా వీళ్ళకు చేయబడిన మేలు? వీళ్ల సుదీర్ఘమైన జీవనకాలమంతా, బాధలమయంగా, నిరాసక్తంగా గడపవలసిందేనా? వీళ్ళకు ఇందునుండి విముక్తి కలిగించేమార్గం ఇంకా కనిపెట్టబడలేదా? వీళ్ల బాధలకు నివారణోపాయంలేదా?

వుంది.

అది - సకాలంలో జబ్బును కనిపెట్టి, దానికి జాగ్రత్తగా దీర్ఘకాల వైద్యసహాయం ఇవ్వడంమూలాన, రోగంతాలూకు గతుకుల ప్రయాణాన్ని ఆపడానికి వీలుంటుంది. ఈజబ్బు మిగతా జబ్బులవలె, బాహ్యంగా కన్పించదు. ఇది మెల్లి మెల్లిగా వచ్చి శరీరంలో బొరబడుతుంది. దీనిని కనుక్కోవడానికి అనుసరించవలసిన మొదటిచర్య వ్యతిబాహుళ్యంలో ఈరోగం తాలూకు లక్షణాలు వ్రాతరూపకంగాగాని, వాక్ రూపకంగాగాని ప్రచారం చేయాలి. అటువంటి లక్షణాలు కనపడగానే డాక్టరు దగ్గరకివచ్చి చూపించుకునే విజ్ఞతను వాళ్లలో పెంపొందించాలి. రోగాన్ని ఉపశమింపచేయడమనేది డాక్టరు చేతిలోకంటే, రోగి చేతిలోనే ఎక్కువగావుంది. పూర్తిగా-రోగ నిర్మూలానికి సాధనాలులేని డాక్టరు కేవలం సలహాదారు (Consultant) గా మిగిలిపోతున్నాడేగాని వైద్యుడుగా సంపూర్ణంగా ఉపయోగపడడంలేదు. మధుమేహం రోగికి, రోగాన్ని ఉపశమింప (controle) చేసే మార్గాలు, వాటిని ఉపయోగించుకునే విధానాన్ని గురించి ఉద్బోధించే మంచి గురువుమాత్రమే డాక్టరు.

రెండవది- ప్రతి డాక్టరు తన దగ్గరకొచ్చే ప్రతిరోగికి ఒంటేలు తనిఖీచేసే నియమం పెట్టుకోవాలి. ఈ జబ్బును కనుక్కోవడానికి ఎక్కువ పరికరాలుగాని, కాలవ్యయంగాని అవసరంలేదు గనుక, డాక్టరకి ఇదేమంత అసాధ్యమైన పనికాదు. ఒంటేలులో ఈ జబ్బు గమనించిన రోగికి మందులివ్వడమేకాక, వాటికి, ఆహారానికి వుండే సంబంధాన్ని రోగికి విశదపర్చి చెప్పాలి. వ్యాయామం యొక్క విలువను నేర్పాలి. అది తక్కువపుండు, ఎక్కువ ఆహారం తీసుకునే వరాన్ని ఈ శాప గ్రస్తులకు ప్రసాదిస్తుంది. వీలైతే ఇన్సులిన్ ఇంజక్షన్లు స్వతంత్రంగా తీసుకోగలిగే నేర్పును రోగిలో కలిగించాలి. మధుమేహం రోగికి అయినగాయాలు త్వరగా మానవనే సత్యాన్ని ఎరిగించి, దెబ్బతగిలే ప్రదేశాల్ని సున్నితంగా కాపాడుకోవాల్సిన అవసరాన్ని తెల్పాలి. రోగి బాధ్యతగాని, రోగితాలూకు బంధువులకుగాని, వివిధమైన ఆహారాల మిశ్రమములగురించి ఉద్బోధించాలి. 1970 ఏప్రిల్ 7 తేది వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ (who) మీటింగులో డాక్టర్ యం.వి. గాండె, డైరెక్టర్ జనరల్ ఆఫ్ డబ్ల్యు హెచ్. ఓ - ఈ జబ్బుని కనిపెట్ట డానికి హెల్త్‌వర్కర్స్‌ని నియమించాలని సూచించారు.

మూడవది: ఈ జబ్బు 47 శాతం వంశపారంపర్యంగా వస్తుంది గనుక, ఆ కుటుంబంలోని ప్రతివ్యక్తి ముందుజాగ్రత్తగా పరీక్షచేయించుకోవాలి. రోగం వచ్చిన తర్వాత నయంచేసుకోవడంకంటే అసలు రోగంరాకుండా జాగ్రత్త పడడం మంచిది.

### అసలీజబ్బు దేనిమూలంగా వస్తోంది?

క్లోమము (Pancrease) లోని ఒక రకం కణాలు ఉత్పత్తిచేసే ఇన్సులిన్ (Insulin) అనే హార్మోను తక్కువఉత్పత్తి కావడంమూలంగా, పిండి పదార్థముల తాలూకు రసాయనిక భౌతిక చర్యలు (Carbohydrate metebolism) దెబ్బతిని ఈ జబ్బు ఉద్భవిస్తుందనేది ఒక సిద్ధాంతమయితే; ఇన్సులిన్ తక్కువయి కాదు, మధుమేహం రోగులలో, ఒకరకం పదార్థం Antibodies ఉత్పత్తిఅయి, ఇన్సులిన్ చర్యను తగ్గించి ఇన్సులిన్ అవసరాన్ని ఎక్కువ చేస్తుందనేది మరో సిద్ధాంతం. ఏదిఏమైనా ఒక్క ఇన్సులిన్ మాత్రమే ఈజబ్బుకి కారణంకాదు. మిగతా హార్మోనులు (పిట్యూటరీ)కూడా ఇన్సులిన్‌కి వ్యతిరేకంగా పనిచేస్తూ రక్తంలోని షుగర్‌ని ఒక క్రమమైన హద్దులో వుంచుతాయి. ఇది ఆహారంవల్లవచ్చే జబ్బయినా, ప్రత్యేకంగా ఫలానిదానివల్ల వస్తోందని చెప్పడానికి వీలు లేదు. పిండిపదార్థాలు, క్రొవ్వులు, మాంసకృత్తులు, ఇవి ఒకదానికొకటి కమలపెట్టివుంది, ఒకదానిలో నుండి ఒకటి మార్పు చెందుతుంటాయి గనుక, ఇదమిద్ధంగా ఫలాని ఆహారంలో ఒకదుడుకులవల్ల వస్తుందనిగూడా చెప్పడానికిలేదు.

ఈ జబ్బు ఎక్కువగా సంతానవిహీనులైన పిల్లలుగలలావైన ఆడవాళ్ళలో వస్తుందంటారు. కాని మనదేశంలో మగవాళ్లలోనే ఎక్కువ. ఈ జబ్బు ఏటువంటి కారణం కనపడకుండా రావడానికి అవకాశంకూడా వుంది.

మామూలుగా మనిషికి రక్తంలో 50-100 మిల్లిగ్రాముల శాతం షుగర్

**డాక్టరు పెళ్లకూరు జయప్రద**

వుంటుంది. 'ఇన్సులిన్', 'పిట్యూటరీ గ్రోత్ హార్మోను' వ్యతిరేకంగా పనిచేసి, తిన్న ఆహారాన్నిబట్టి, దాని కాలాన్నిబట్టి రక్తంలో షుగర్‌ని ఆ హద్దులో (Range) వుంచుతాయి. మనం పిండిపదార్థం తీసుకున్నపుడు ఇన్సులిన్ ఉత్పత్తిఅయి రక్తంలోని 'షుగర్' కణంయొక్క పొరద్వారా కణంలోనికి ప్రవేశించడానికి సహాయం చేస్తుంది. అప్పుడు 'పిట్యూటరీ గ్రోత్ హార్మోను' అదృశ్యమైపోతుంది. ఆహారంలో పిండిపదార్థాలు లోపించినప్పుడు, పిట్యూటరీ గ్రోత్‌హార్మోను ఉత్పత్తి అయి, రక్తంలోని 'షుగర్' కణాల్లోకి వెళ్ళకుండా రక్తంలో షుగర్‌ని హద్దులో వుంచుతుంది. (Regulate చేస్తుంది) ఇన్సులిన్ తక్కువయినందువలన కాలేయంలో షుగర్ త్వరగా రక్తంలోకి వెళ్తుంది రక్తంలోవున్న షుగర్‌ని కణాలు (Cells) ఉపయోగపరచుకోలేవు. ఈ కారణంగా రక్తంలోని షుగర్ శాతం ఎక్కువయి, అది మూత్ర

—తరువాయి 9 వ పేజీలో

బాంగ్లాదేశ్-2

శ్రీ జి. సి. కొండయ్య

# బాంగ్లాదేశ్ గుర్తింపుసమస్యా-సాధకబాధకాలు

ఒకసాయంత్రం కలకత్తాలో శ్రీ సోమేంద్రనాథ్ ఠాగూర్‌ను కలవడం సంభవించింది. వీరు స్వర్గీయ రవీంద్రనాథ్ ఠాగూర్ మనుమలు. రాజకీయంగా అతివాదులలో అతివాది. బోల్షివిక్‌పార్టీ ఏకైక ప్రతినిధి అనుకుంటాను సిలహట్‌లో వీరి కుటుంబానికి వేలాది ఎకరాల భూమి, పెద్ద భవనాలు వుండేవట. 1947 లో తూర్పు పాకిస్తాన్‌క్రింద బంగ్లాదేశం విభజింపబడిన తర్వాత ఆ ఆస్తులను వదులుకున్నారట. "అసంపూర్ణమైన బెంగాలు రైతువుద్యమం తూర్పు పాకిస్తానులో జాతీయ విముక్తి పోరాటంగా రూపొందింది" అని ఆయన అభిప్రాయం "భారత స్వాతంత్ర్యోద్యమంలో బెంగాలు ప్రముఖపాత్రను వహించింది. అప్పుడుకూడా కాంగ్రెసులో బెంగాలు భాగం విప్లవోపేతంగానే వుండేది. సుభాస్ చంద్రబోస్ దీనికి వుదాహరణ ఆ పోరాట మంటలలో కుమిలి- కాలి- రాటుదేలిన వారంతా టెర్రరిస్టులుగాను, విప్లవకారులుగాను మారిపొయ్యారు. బెంగాలులో కమ్యూనిస్టు- తదితర అతివాద పార్టీలు అంత ప్రాధాన్యతకు రావడానికి ఇవే కారణాలు కావనగలమా? ఇంతెందుకు, క్రొత్త కాంగ్రెసులో సైతం బెంగాలు భాగం అతివాద మయిందిగానే వుండగలదు. ఈ చారిత్రాత్మక దృష్టినుండి పరిశీలిస్తే తూర్పు బెంగాలు చరిత్రలో నేటి తిరుగుబాటుకు చారిత్రక కారణాలు కనుపిస్తాయి. ఢక్కా- కుమిల్లా- చిటగాంగ్- మైమన్‌సింగ్ స్వాతంత్ర్య పోరాట కాలంలో మహోన్నత పాత్ర వహించాయి. టెర్రరిస్టు విప్లవకారుల సాహసోపేత చర్యలతో తూర్పు బెంగాలు వూగిపోయింది.

"అంతేకాదు మహమ్మదీయులలో అధిక భాగం వ్యవసాయ కూలీలుగా- కౌలుదార్లుగా వుండేవారు, ఇప్పుడూ వారి గతి అదేననుకోండి. జమీందార్లకు, భూస్వాములకు వ్యతిరేకంగా కౌలుదార్ల- కూలీల పోరాటాలు విస్తృతంగా సాగినాయి. వీరి వర్గపోరాటమును జాతీయ పోరాటంలో భాగంచేసి బ్రిటిష్‌వారికి వ్యతిరేకంగా తూర్పు బెంగాలులో పెద్దపోరాటాలు సాగినాయి. యీ సంచలనం నుండే కమ్యూనిస్టు- సోషలిస్టు పార్టీలు తర్వాత తల ఎత్తాయి. బెంగాలు ప్రజలకు పోరాటం అనేది వారి సాంప్రదాయంలో పెనవేసుకుని వుంది"-అని చకచకా మాట్లాడినారు సామేంద్రనాథ్ ఠాగూర్. బాగా వయసు మళ్ళినవాడైనా- వారికి బెంగాలేమిటి- ఈశాన్య సరిహద్దు రాష్ట్రాల రాజకీయ, ఆర్థిక, సాంఘిక, నైసర్గికచరిత్రలో చాలా పరిచయం వుండడమేగాక- ఏది మాట్లాడినా అతి విశ్వాసంతో మాట్లాడుతారు. ఆయనతో మాట్లాడుతున్నంతసేపూ ఒక అనుభవజ్ఞుడైన రాజకీయ వేదాంతితో సంభాషిస్తున్నట్లనిపిస్తుంది.

బంగ్లాదేశ్ గుర్తింపు విషయం, అగ్రరాజ్యాల వైఖరి- భారతదేశ తక్షణ కర్తవ్యంపై మా సంభాషణలు ప్రారంభమైనప్పుడు ఆకస్మికంగా "అయ్యో- కాఫీ అయినా ఇప్పించినవాడనుకాదే. చాలాసేపయింది మీరువచ్చి" అని కాఫీకి పురమాయించాడు. "ఏ దేశమూ దాని జాతీయ- అంతర్జాతీయ ప్రయోజనాలను వదలుకుని ఎవరికీ తోడ్పడదు. రాజకీయాలలో శాశ్వతమైన సమస్యలుంటాయేకాని-శాశ్వతమైన స్నేహాలు ఉండవు" అని కాస్త ఆగి "మీకు కొన్ని రాజకీయవిశ్వాసాలు వుండవచ్చును. మనం ఎంత సహేతుకంగా విషయాన్ని పరిశీలిద్దామన్నా - మన అంతరంగిక నమ్మకాల ప్రభావం ఆ పరిశీలనపై వుంటుంది" అని ఎందుకో అనేశాడు. "బంగ్లాదేశాన్ని తక్షణం గుర్తించడం మినహా ఇండియాకు మరో మార్గంలేదు. ఆలస్యమయ్యేకొలది ఇండియాకే నష్టం" అన్నారు. "కాని దాని తీవ్రఫలితాలు అంచనావేసినప్పుడు గుర్తిస్తే కలిగే ప్రయోజనాలకన్నా నష్టాలే అధికంగా వుంటాయేమో" అన్నానొక విదేశీ ఏలే ఖరి. "మీరనుకునేది చైనాప్రమాదమేకదా. గుర్తించరనుకోండి. పోరాటం సాగించబడుతుంది. పాకిస్తాన్ పెత్తనం బంగ్లాదేశంపై ఇక పాతపద్ధతిలో చలాయించే ప్రశ్నేలేదు. దీర్ఘకాలపు సాయుధ ప్రతిఘటనను ఏ ప్రజాస్వామ్యపార్టీకూడా నిర్వహించడం కష్టం. అందులోనూ అవామీ లీగ్, రహమాన్ అనుచరులు. సాయుధ పోరాటాన్ని చాలాకాలం నిర్వహించే శక్తి మేమికాదు. ప్రతిఘటన ఎంత దూరంపోయిందంటే - జయించడమో - లేక లొత్తైయ్యడమో తప్ప మరొకమార్గం లేకుండా పోయింది. కావుననే బాషాని ముందుకు వచ్చాడు. ఆ పార్టీ సంగతి మీకు తెలుసుకదా-దీర్ఘకాల పోరాటానికి అదే నాయకత్వం వహిస్తుంది. పాకిస్తాన్ జయిస్తుందా ఈశాన్య ఇండియాలో కఠోరమైన సైనిక పరిపాలన ఓడిపోతుందా- అంతే భషానీ వర్గం జయించేట్టు కనుపించగానే చైనా దానిని గుర్తించదనే గ్యారంటీ ఏమిటి? పాకిస్తాన్‌కు బంగ్లాదేశం దూరమై ఇండియాకు అనుకూలమయ్యే దానికన్నా-చైనా ఆధీనదేశంగానో- మిత్రదేశంగానో వుండడం ఇండియాకు శత్రువైన పాకిస్తాన్‌కు లాభంకదా" అని తూర్పులో దేనినో వెతుకుతున్నట్టు కొంతసేపు అలా చూచి "గుర్తించినా కొన్ని చిక్కులు లేకపోలేదు" అనేశారు.

"భారతదేశం బంగ్లాదేశాన్ని గుర్తించడం అంటే స్వతంత్రదేశంగా గుర్తించడమేకదా. అంటే ఇండియాలో మరొక పాకిస్తాన్‌ను గుర్తించడం. యీ సమస్య పాకిస్తాన్‌తో తక్షణ యుద్ధానికి దారి తీస్తుందా లేదా అనేది అటుంచి పాకిస్తాన్ మిత్రదేశమైన చైనాను యీ చర్య యుద్ధానికి కవ్వించదనేగ్యారంటీ ఏమిటి? పశ్చిమ రంగంలో పాకిస్తాన్‌తోనూ, ఉత్తర- ఈశాన్య సరిహద్దులలో చైనాతోనూయుద్ధం రాదనేగ్యారంటీ ఏమిటి? బర్మా-నేపాల్‌లు మనకు నమ్మకంగాలేవు. చైనాకు వ్యతిరేకంగా మనతో నిలిచే పరిస్థితిలోలేవు. చైనా సరిహద్దుకు - తూర్పుబెంగాలు సరిహద్దుకు మధ్యన-సిక్కింను మినహాయిస్తే

—తరువాయి 9 వ పేజీలో

## పల్లెల వార్తావళి

# 'నక్సలైట్' జాబులకు ఇప్పుడు అర్థాలు వేరా?

ఒక సంవత్సరం ముందు నక్సలైట్లంటే భీభత్సం వుండేది. నక్సలైట్ల పేరుతో జాబేదైనా వచ్చిందంటే హడలిపొయ్యే వాళ్లు. జాబులొచ్చినట్లు చెప్పుకునేవాళ్ళు కొందరైతే, గుట్టుచప్పుడుగా ఏమీ ఎరగనట్లు వుండిపోయేవారు కొందరుగా వుండేవారు. కొందరు టవునుకో, ఇంకెక్కడకో మకాం మారిస్తే; కొందరు పోలీసుకు విన్నవించుకొని, వారి రక్షణలో సగం నిద్రతో కాలంగడిపేవారు. నక్సలైట్లుకూడా కొందరికి నిజంగానే జాబులు వ్రాసేవారు; బెదరించేవారు. మొదటమొదట ఈ జాబులను నమ్మేవాళ్ళు కాదు. బుకాయింపులుగా పరిగణించేవారు. కాని తాళ్ళపాళెం హత్యాకాండ తర్వాత ఆ జాబులను గుర్తించక తప్పలేదు. అవి నక్సలైట్లు నిజంగా వ్రాసిన జాబులక్రింద పరిగణించక తప్పలేదు. పోలీసుకూడా తాళ్ళపాళెం హత్య తర్వాతనే ఈ జాబులను సీరియస్‌గా తీసుకొని జాగ్రత్త చర్యలు తీసుకోవడం ప్రారంభించింది.

నక్సలైట్ల భీభత్సం దట్టంగా అలముకున్న సమయంలోనే నక్సలైట్ల పేరుతో దొంగజాబుల సృష్టికూడా ఎక్కువైంది. ఈర్ష్యాసూయలు, పగలు పార్టీలున్నచోట తమకు గిట్టనివారికి జాబులువచ్చేవి. వాళ్లు అదిరిపోయేవాళ్లు; పోలీస్ వద్దకు పరుగెత్తేవాళ్ళు; గుంజుకుని చచ్చేవాళ్ళు. నక్సలైట్ల అన్వేషణ కార్యక్రమం ఒకవైపైతే, ఈదొంగ జాబులతో పోలీస్‌కు వూపిరి తిరిగేదికాదు. నక్సలైట్ల భయం తగ్గినకొద్దీ, క్రమంగా ఈ జాబుల సృష్టికూడా తగ్గిపోయింది.

నక్సలైట్ బెడదను, జాబులబెదరింపును జనంఆదమరచి వుండగా; వరాకాలన్నట్లు, ఒకటిరెండు సంఘటనలు ఇటీవల వెలుగులోకి వచ్చాయి. గోవిందరెడ్డిపాళెం హరిజన వాడలో బాంబులు ప్రేలాయి. ఇవి పాతవీకాదు, పూరకే ప్రేలినవీకాదు. దీని వెనుక కుట్రవుంది. దీనితో అక్కడి వారికే కాక, జిల్లాలోని ఇతర ప్రాంతాల వారికీ సంబంధం వుంది. వాళ్ళెవరూ ఇంతవరకు దొరకలేదు. దొరికితేకాని ఈ సంఘటన వెనుక ఎంత లోతువుండేది తెలిసికొనే అవకాశంలేదు. ఈసందర్భంలోనే, ఆప్రాంతంలోనే ఒకరికి వారంరోజుల క్రితం నక్సలైట్ల పేరుతో ఒక జాబు వచ్చిందట- రెండు రోజుల్లో నీ తలతీసి వూరిబయట వ్రేలాడ

—కొరవ 11వ పేజీలో



9 తేది వెంకటాచలంలో జరిగిన కనుపూరు కాల్వ రైతుసభలో కొంతైనా ప్రత్యేక శ్రద్ధను చూపగలమని హామీయిస్తున్న ఆర్థికమంత్రి శ్రీ కె. విజయభాస్కరరెడ్డి. శ్రీ రొండా నారపరెడ్డి, కేంద్రమంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డి, వివరణ సమితి ప్రెసిడెంటు శ్రీ రామిరెడ్డి దశరథరామరెడ్డి- అతనుపై దృష్టి ఆయనమీదనే కేంద్రీకరించి ఆర్థికమంత్రి వుపన్యాసాన్ని అతిశ్రద్ధతో ఆలకిస్తున్నారు.

# కూనిరాగాలు



'లోకలిస్ట్'

## పువ్వులమ్మిన అంగట్లో కట్టెలమ్ముకుంటున్న మెక్లిన్స్‌క్లబ్బు సోదరులు

మొన్నవారం మెక్లిన్స్ క్లబ్బునుగూర్చిన దానిపై కొందరు మిత్రులు తగులుకున్నారు- నానారకాలవారు. ఏమయ్యా గెస్టుచార్జీ రోజుకు 3 రూపాయలైతే 1 రూపాయ అని వ్రాశావేం- అన్నారొకరిద్దరు. నిజమే పొరపాటే కాని, నిజంగా గెస్టుఫీజు 3 రూపాయలైతే క్లబ్బు ఆదాయం నేను చెప్పినదానికన్నా ఇంకంత పెరిగి కూర్చుంటుంది గాబట్టి నేను తీసెత్తిన వాదం ఇంకాస్త బలవత్తరమౌతుందేగాని తగ్గదానికి వీల్లేదుగదా అన్నారు.

ఇంకొక రమ్మీ జూదవినోద మానవుడు అన్నాడుగదా- అయ్యా లోకలిస్టూ మీకేదో రమ్మీ అంటే అలర్జీ వున్నట్టున్నదే. మా క్లబ్బులో ఏదో సంవత్సరానికి చీట్లప్యాకీలకే 30 వేలు ఖర్చవుతున్నదని, ఆ లెక్కన 3 సంవత్సరాలకు 1 లక్ష రూపాయల చీట్లప్యాకీలు ఖర్చవుతున్నవని లెక్కవక్కలిస్తూ గుండెలు బాదుకున్నారే మీరు చెప్పినరీతిలో నెల్లూర్లో వున్న క్లబ్బులన్నీ కలుపుకుని లెక్కంటిస్తే సంవత్సరానికి ఎట్లతేదన్నా 1½ లక్ష రూపాయల ఖరీదైన చీట్లప్యాకీలు ఖర్చవుతున్నదిగదా- మన క్లబ్బువియులు వున్నట్టుండి రమ్మీ ఆడ్డం మానుకుంటే జరిగేనష్టం మీరూహించినట్లు లేదు. చీట్ల రమ్మీ మానుకుంటే ఏమవుతుంది? చీట్లప్యాకీలు కొనడం ఆగిపోతుంది, అంటే, చీట్లప్యాకీలు తయారుచేసే ఫ్యాక్టరీలు మూతబడిపోతాయి, అంటే, అఫ్యాక్టరీల్లో పనిచేసే వేలాదిమంది వుద్యోగస్తులకు పనిపోతుంది. ఆ వ్యాపారం పడిపోయి ఆ పరిశ్రమ స్తంభించిపోతుంది. అందువల్ల మమ్మల్ని నిర్వ్యాపారులని

—కొరవ 11వ పేజీలో


### ముత్తుకూరు గ్రామపంచాయతీ

## టెండరు నోటీసు

ముత్తుకూరు గ్రామపంచాయతీ యేరియాలో యీ క్రిందిపనులు చేయుటకు సీల్డు టెండర్లు 26-5-71 తేది సాయంత్రం 4 గంటలలోపల డిపాజిటు చెల్లించిన రసీదును టెండరుతోటి యీక్రింద సంతకము చేసినవారికి దాఖలు చేయవలయును. అదేతేదీన సాయంత్రము 5 గంటలకు అచ్చటవున్న టెండరు దారుల సమక్షమున టెండర్లు తెరువబడును. మిగత వివరములు ఆఫీసు పనిచేయువేళలలో తెలుసుకొనవచ్చును.

| పనిపేరు | యెస్టిమేటు మొత్తం | డిపాజిటు | పనిపూర్తి చేయవలసిన గడువు |
|---|---|---|---|
| 1. ముత్తుకూరు మజరా బలిజపాళెంలో డ్రైనుకట్టుట | రూ. 1600-00 | రూ. 80-00 | 31-7-71 |
| 2 చలివేంద్రలో 6'-0 సిమెంటు వరలబావి | 2020-00 | 101-00 | డిటో |
| 3. చలివేంద్రలో 4'-0 సిమెంటు వరలబావి | 1040 00 | 52-00 | డిటో |
| 4 పోలీసులైనుల సమీపమున 4'-0 సిమెంటు వరలబావి | 1040-00 | 52-00 | డిటో |
| 5. అరుంధతీయులపాళెంలో 4'-0 సిమెంటు వరలబావి | 1040-00 | 52-00 | డిటో |

ఆర్. పేరయ్య.
కార్యనిర్వాహకోద్యోగి, ముత్తుకూరుగ్రామపంచాయతీ.


# 40 ఏళ్లనాటి 'జమీన్ రైతు'లో

ఒక్క నెల్లూరులోనేకాదు, మొత్తం ఆంధ్రదేశంలో అప్పటికీ, ఇప్పటికీ- యానాదుల గిరిజనులవంటి ఆదిమజాతుల వారి అభివృద్ధికి, వుద్ధరణకు వెన్నెలకంటి రాఘవయ్యగారు ఏకాకిగా 'లోన్‌స్టార్'గా కృషిచేస్తూనే వున్నారు. 40 ఏళ్ల క్రితం నుండికూడా రాఘవయ్యగారు ఇన్నేళ్ళ పర్యంతం ఈ రంగంలో కృషి కొనసాగిస్తున్నా, ఇంకా ఈ రంగంలో జరగవల్సిన కృషి ఎంతో మిగిలిపోయివుంది. ఇంకా ఎన్నోచోట్ల యానాదులు, ఆదిమజాతులవారు అనాథలుగా పడివున్నారు. ఈ లెక్కన వీరిసమస్య పరిష్కారం కావడానికి సంఘంలో వారికి సముచితమైన స్థానం ఏర్పడడానికి ఇంకెన్నేళ్లు పడ్తుందో వూహించుకోవచ్చు.

40 ఏళ్ళక్రితం వెన్నెలకంటి రాఘవయ్యగారి నిర్వహణక్రింద జరిగిన 'దామెగుంట యానాదిపాళెం -నిర్మాణం' గూర్చి 16-3-1930 తేది జమీన్‌రైతు పత్రికలో కె పార్థసారధి అయ్యంగార్ గారు వ్రాసిన రిపోర్టును పరికించండి:

"ఈనెల 18 తేదినాడు, నేనును, అమెరికన్ బాప్టిస్టు మిషన్ తరఫున పనిచేయు బోగస దొరగారును, దొరసానియు, అల్లూరు వద్దనుండి దామేగుంట అను గ్రామమువద్ద శ్రీయుత వెన్నెలకంటి రాఘవయ్యగారి పూర్తి ప్రయత్నమువలన నిర్మాణమైయుండు యానాదివారి పాళెమును చూడబోయితిమి.

"గ్రామ పునర్నిర్మాణమును గురించి మాటలాడువారు ఈ గ్రామ నిర్మాణమును చూచినచో అనేక విషయములు ఆశ్చర్యకరములుగా తోచును మిత్రుడు వెన్నెలకంటి రాఘవయ్య ఇంత ఘనకార్యమును చేయగలిగి చేసియున్నాడని నేను తలంచియుండలేదు.

".....పెద్ద గాలివానవలన నెల్లూరునందు విశేష నష్టము కలిగి పేదజనులకు జీవనాధారములేక ఏర్పడిన దినములలో ఈ యానాదిపాళెము 1927 లో నిర్మింపబడెను. ఇందుండు యానాదులు అనేక చోట్లలో విడివిడిగా పొలములలో కుప్పలకు కావలి కాచుటయు అందునకుగా ధాన్యరూపమున భూస్వాములిచ్చు జీతమును పుచ్చుకుని కాలమును గడుపుచుండెడివారు. వీరు ప్రప్రథమముల దమనివాస స్థానములను మార్చుకుని జీవికకై యేర్పడియున్న సౌకర్యములను వదలుకుని వచ్చుటకు వెనుదీసిరి. అప్పుడు వెన్నెలకంటి రాఘవయ్య వారికి బోధించి వారందరు వచ్చి యీ పాళెమున చేరునటుల చేసిరి. ఇప్పుడు ఆ పాళెమునందు 25 సంసారములు చేరియున్నవి.

"సర్కారువారు ఈ సెటిల్‌మెంటునకుగా 2 యెకరముల చెరువుగట్టు నేలను ఇచ్చియున్నారు. నెల్లూరుజిల్లా ఆది ఆంధ్ర వుద్ధరణ సంఘమువారి పక్షమున ఈ యానాదిపాళెము ఏర్పరుపబడినది- నెల్లూరు సైక్లోను బాధ నివారణోప సంఘమువారి వద్దనుండి తొలుత రు. 200 లు గ్రాంటు దీనికై సంపాదింపబడెను. ఇండ్లు చాలా శుభ్రముగను వున్నతముగాను వున్నవి.

"ఇప్పటికి రెండు సంవత్సరములుగా ఒకరాత్రి పాఠశాల ఈ పాళెములందు జరుగుచున్నది. ఎంత పెద్దవాడయినను పురుషులుగా ఈ పాళెమునందుండువారందరు ఈ పాఠశాలయందు చదువుకొనవలెను దీనిని జిల్లా విద్యాసంఘాధికారులు రికగ్నయిజుచేసి గ్రాంటునిచ్చుచున్నారు.

"కావలి తాలూకా బోర్డువారు ఒకబావి త్రవ్వుటకుగా రు. 500 లు యిచ్చినారు. ఆ ద్రవ్యముతో నిర్మింపబడిన బావియందుండు ఒక ఆదిఆంధ్ర సంసారము రెండు యానాదుల సంసారములు మిగతా యానాదుల సంసారములు అందరును జాతిమత వివక్షత లేకుండా బావినుండి నీరు చేదుకొనుట యేర్పడెను.

"కోళ్ళను పెంచి గుడ్లను విక్రయించుకొను పరిశ్రమ ఏర్పరుపబడి ఇప్పటికి రు. 40లకు మించి లెగ్‌హారనుజాతి కోళ్లను కొని పెంచుచున్నారు.

"1929 సంవత్సరం ప్రారంభమున కాలవర్షము లేక కూలీలకు పని దొరకక అల్లాడు సమయములో ధాన్యము అప్పిచ్చు బ్యాంకి ఒకటి నిర్మింపబడి అందునకై మూలధనము రు. 100 లు ఏర్పరుపబడెను. ఈ ధనము ఆ పాళెములోనుండు వారు అందరును కలసి యీ తాలూకా బోర్డు కంట్రాక్టు పనులు చేయుటవలన వచ్చిన సమిష్టి ఆదాయంనుండి చేర్పబడినది.

"వ్యవసాయము - సుమారు 10 ఎకరాల పొలము వీరికి కౌలుకు 1 సంవత్సరము మొదలు 5 సంవత్సరముల వరకు జరుగతగిన విధమున సంపాదించి ఇవ్వబడమైంది. వీరు ఆ భూమిని సాగుచేసి మేడిపాలు పద్ధతిన పంచుకొను చుండురు వీరి నివాసస్థానమున ప్రక్కనే సుమారు 14 ఎకరాల చెరువుక్రింద పొలమును వీరికి దరఖాస్తుమీద ఇవ్వవలసినదిగా ప్రయత్నించి రివిన్యూ డి.పి.డబ్ల్యు వారల సిఫారసును పొందడమైనది. ఇది వీరికి దక్కిన అప్పుడు

—కొరవ 8 వ పేజీలో

# నెల్లూరు నలుచెఱుగుల్లో
## విమర్శకుడు

### సోమశిల వివాదం

సోమశిల ప్రాజెక్టుని జిల్లాలో పెద్ద వివాదంగానే తయారయ్యేట్లుంది. వివాదం కాకతప్పదు, ఈసారి ఎన్నిక నినాదం కూడా కావచ్చు ఆ సూచనలు అప్పుడే కనపిస్తున్నాయి. సోమశిల ఎన్నికల ప్రచారానికి ఎప్పుడూ వుపయోగపడేదే. పూర్వం సోమశిల కావాలంటే కాంగ్రెస్‌కే మీ ఓటువని అన్నవాళ్లు ఇప్పుడు మెట్ట తాలూకాల్లో కాంగ్రెసుకు వ్యతిరేకంగా వుపయోగపడబోతుంది.

అభివృద్ధి పన్నుకు సంబంధించి గజెట్ ప్రకటన జరగబోతున్నది అది జరిగిన వెంటనే వసూలు ప్రారంభమవుతుంది. మొదటివాయిదా చెల్లించిన తర్వాత నిర్మాణ వ్యయత ం జరుగుతుంది. ఈలోగా ఎన్నికలొస్తున్నాయి కాబట్టి ప్రధానిచేత పునాదిరాయి వేయించబడుతుంది ఇప్పటినుండే మెట్ట తాలూకాలవాళ్లు నిరసన ప్రారంభించబోతారు. ఆ నవ్యాన్ని శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డిగారి ప్రకటనే చెప్తుంది.

"సోమశిల ప్రాజెక్టుకు బెటర్‌మెంట్ లెవీ చెల్లించమని, తొలి ఇన్‌స్టాల్‌మెంట్ కట్టగానే తగిన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం ఉత్తరువులు ఇచ్చారు ఇరిస్టెబిలైజేషన్ ఆఫ్ ఆయకట్టుకు, నెల్లూరు కోవూరు తాలూకాలకే పరిమితమైంది. ఇందువల్ల ప్రభుత్వం నాయుడుపేట తాలూకాలను చిన్నచూపుతో పరమద్రోహం చేసింది ఇప్పటికైనా గూడూరు డివిజన్ రైతులు, ఆత్మకూరు కావలి తాలూకాల రైతులు కళ్లు తెరవాలి". ఇదీ చంద్రశేఖరరెడ్డిగారి ప్రకటన. ఇది పత్రికాప్రకటన కాదు, ఎలక్షన్ సమర శంఖారావం!

చంద్రశేఖరరెడ్డిగారు పత్రికలకు ప్రకటన పంపారని తెలిసి, జి. ప. ఛైర్మన్ శ్రీ మేనకూరు గోపాలకృష్ణారెడ్డిగారు తన అభిప్రాయాన్ని చెప్పారు

"నాయుడుపేట తాలూకాలకు ద్రోహం చేయాలనే తలంపు ఎవ్వరికీలేదు, సోమశిలను నెల్లూరు కోవూరు తాలూకాలకు పరిమితం చేసుకోవాలనే వుద్దేశ్యంకూడా ఎవ్వరికీలేదు. ప్రస్తుతపు ఆయకట్టు స్టెబిలైజేషన్ అనేది ఈనాడు కొత్తగా వచ్చిందేమీకాదు. ముఖ్యమంత్రి హాజరైన సోమశిల రైతుమహాసభలో ఆమోదించబడిందే. చంద్రశేఖరరెడ్డికూడా అందులో పాల్గొన్నాడు. ఇప్పుడు ప్రశ్న నీటిదే. మైలవరం కట్టినతర్వాత పెన్నలో బొత్తిగా నీటుండవు. ఆవిషయం కె. ఎల్. రావుగారు స్పష్టంగా చెప్పారు శ్రీశైలం నీళ్లు కుండున్నాలావచ్చి పెన్నలో కలిసేతప్ప నోళ్ళనేదని చెప్పారు పరిస్థితి ఇట్లావుంటే ఎవరేం చేయగలరు? ఎవరిని నిందించగలరు? సోమశిల ఎప్పటికైనా అందరికీ వుపయోగపడాలనేదే అందరి ఆకాంక్ష. రాజకీయ ప్రయోజనాలకు దీన్ని వినియోగించుకోవడం అన్యాయం. దానివల్ల ఎవరికీ ఏమీ లాభంలేదు".

—ఇదీ గోపాలకృష్ణారెడ్డిగారి వివరణ.

"కాలువలు శ్రీశైలం నీళ్ళవచ్చినప్పుడే త్రవ్వవచ్చు డ్యాం ఎత్తు 133 అడుగులు వుంటుందని హామీయివ్వండి, చాలు" అంటున్నాడు శ్రీ చంద్రశేఖరరెడ్డి.

సోమశిల ఎప్పటికి వస్తుందో, ఎవరికి ఎంతవరకు వుపయోగపడుతుందోకాని, ఇప్పుడుమాత్రం అందరికీ కాలక్షేపంగా వుండేట్లుంది

### కావలి నేత్రశిబిరం వాయిదాపడింది!

26 తేది ప్రారంభం కావలసిన కావలి ఉచితనేత్ర శిబిరం– ఎన్. జి. ఓ. ల సమ్మె కారణంగా వాయిదా పడింది. ఎప్పుడు జరిగేది తర్వాత ప్రకటింపబడుతుంది.

### వడగళ్లవాన

19 తేది సాయంత్రం వున్నట్లుండి మంచి జల్లు పడింది టవున్‌లో లేదుకాని, మూడునాలుగు మైళ్ళ అవతల దంచుకున్నది. పెద్దగాలి; వడగండ్లు; జోరుగా వర్షం. బుచ్చి ప్రాంతంలో అయితే, పెద్ద బండలుగా పడ్డాయట పైర్లకుకూడా నష్టమన్నారు.

మెట్టపల్లెల్లో ఇదేవర్షం వుండోలేదో తెలియదుకాని, వుంటే చాల వుపయోగకరమని చెప్పాలి.

### వెంకటగిరి క్లస్టర్‌స్కీము

వెంకటగిరి క్లస్టర్‌స్కీము తొలిదశకు 20 లక్షలు కాబోలు మంజూరైందని, జూన్‌లో పని ప్రారంభమవుతుందని విద్యుత్‌శాఖ అధికార వర్గాలనుండి తెలుస్తున్నది. ఈ దశలో 11 కె. వి. లైన్లు నిర్మిస్తారట, ట్రాన్స్‌ఫార్మర్లు పెడతారట, ప్రతిపూరికి విద్యుచ్ఛక్తి తీసుకపోతారట. రెండోదశలో సమగ్రంగా పనిపూర్తి అవుతుందట.

విద్యుచ్ఛక్తివచ్చి సంతోషం లేకుండా పోతున్నది–రేటు పెరగడంవల్ల. యూనిట్ 15 పైసలు చేస్తేమాత్రం రైతు విద్యుత్తును స్వేచ్ఛగావాడుకోలేడు; వాడుకోలేనప్పుడు ఇటువంటిస్కీములు గిట్టుబాటుగావుండవు విద్యుచ్ఛక్తి బోర్డుకు వస్తున్న నష్టాన్ని ప్రభుత్వం భరించైనా, యూనిట్‌రేటు పెరగకుండాచూడడం అవసరం జిల్లా పరిషత్తు రేటు పెంచకూడదని తీర్మానం చేసింది. జిల్లాలోని ఎం. ఎల్. ఎ. లు, ఎం. ఎల్. సి లు కూడా గట్టిగా ఆందోళన చేయడం అవసరం.

### చావులులేని ప్రమాదం!

నాలుగువందలమైళ్ల ప్రయాణం చేసి వచ్చిన హైదరాబాద్ డీలక్స్ ఎక్స్‌ప్రెస్‌బస్ నెల్లూరుకు నాలుగు ఫర్లాంగుల దూరంలో ప్రమాదానికి గురియైంది.

పెన్నకు ఉత్తరపు గట్టునవున్న పెట్రోలుబంకుదగ్గరకు వచ్చేసరికి ఎడమవైపు వీల్ అడ్డాలొచ్చాయట; బస్సు కుడివైపుకు తిప్పగా, దగ్గరగావున్న పెట్రోలుబంకు ప్రహరీగోడను దూసుకొని మెల్లగాజారి గోతిలో పడిపోయింది బస్‌లో 35 మంది ప్రయాణీకులుండినారట. ఒక్కరికేమో స్వల్పగాయాలట డ్రైవరుకు చిన్నదెబ్బలట. బస్సుకు దెబ్బలే వున్నట్లు లేదు. బస్సు జారి తిన్నగా వాలకుండా, నేరుగా స్పీడుగా దూకివుంటే క్రిందవున్న పూరిండ్లమీదపడివుండేది; అందులోనివారు చితికిపోయి వుండేవారు; బస్‌లోనివారూ చచ్చివుండేవారు. అయినుంటే, అదృష్టముంటే పెద్దప్రమాదాలుకూడా ఇట్లా దూసిపోతాయి.

ఈప్రమాదం 20 తేది వుదయం 8-30 ప్రాంతంలో జరిగింది. ఇది ఆర్. టి. సి బస్సు.

### గూడూరు ఎల్. ఎం. బి.

హైకోర్టుకెక్కి, కోరంఅయ్యే అవకాశం లేక, సూపర్‌సీడ్ కావడంతప్ప మార్గాంతరంలేదనే పరిస్థితులకు చేరిన గూడూరు భూమి తనఖాబ్యాంకి ఆ అపాంతరాన్ని దాటింది. 20 తేదీ జరిగిన సమావేశంలో వేమారెడ్డి రామచంద్రారెడ్డి వర్గీయులైన శ్రీ కాటంరెడ్డి రాజారామరెడ్డి సమావేశానికి హాజరై, కోరం అగుటకు సహాయపడడమేకాకుండా, మెజారిటీగా ఎన్.సి వర్గం అభ్యర్థి వేమూరు రామణారెడ్డిగారి పేరు ప్రతిపాదించి, ఎన్నికకు దోహదం చేశాడట. బ్యాంకి పాలకవర్గం రద్దుకాకుండా నిల్చింది; గూడూరు వర్గపోరాటంలో ఎన్. సి. ప్రతిష్ఠ నిల్చింది.

వాకాడు పంచాయతి ఎన్నికలో ఎం. ఎల్. ఎ. మీద రాజారామరెడ్డి అలిగాడు; ఈ రూపంలో ప్రతీకారం జరిపాడు. ఈ విధమైన మనుషులతో మెలగవలసిన రాజకీయ వాదులను, ముఠాలకతీతంగా, విశాలంగా, నీతినిజాయితీలతో నడవమని కోరడం, నడవాలని ఆశించడం ఎంత వెర్రితనము అనిపిస్తుంది!

### మరణం

వెండి – బంగారు వ్యాపారిగాకాక; రాజకీయ వాదిగా, పౌర సేవకుడుగా టవున్‌లో వెలుగులో వుండిన శ్రీ దువ్వూరు సుబ్రహ్మణ్యం 17 తేది కాలధర్మం చెందారు. ఆయన వయస్సు 82 సంవత్సరాలు.

శ్రీ సుబ్రహ్మణ్యం కాంగ్రెస్‌వాది; ఎప్పుడూ ఖద్దరు కట్టేవారు; మునిసిపల్ కౌన్సిలరు; వి. సి. అనుచరుడు 1940-42 ప్రాంతంలో మతకలహాల సందర్భంలో స్వర్గీయ పైడా సుబ్బరామయ్యగారితోబాటు సుబ్రహ్మణ్యంపేరు ప్రసిద్ధంగా వుండేది. ధర్మరాజుస్వామి ఆలయాన్ని చాలకాలం పరిపాలించాడు; దానికి మందిరనిధిని గుప్త పరచాడు. సుబ్రహ్మణ్యంగారు రంగస్థల నటుడుకూడా. ఒకసారి రోషనారలో స్థానం ప్రక్కన శివాజీగా నటించాడట. బహుముఖ కార్యకలాపాలలోవున్నా, మనిషి తొణికేవాడుకాదు.

### భగవంతరావు

చేనేత మంత్రి శ్రీ అనగాని భగవంతరావు తిరుపతినుండి హైదరాబాదుపోతూ 18 తేది నెల్లూరుకు తగిలారు. జి. ప. ఛైర్మన్‌గారు చేనేత పారిశ్రామికుల రాయబారమొకటి నడిపారు ఎన్. జి. ఓ. లూ కలుసుకున్నారట అభిరుచ మంత్రిని హేళనగా మాట్లాడికూడా వచ్చారట.

### కావలి ఆర్. డి. ఓ.

రాజగోపాల్ సింగుగారు కందుకూరుకు నియమింపబడినారు. వారిస్థానంలో కావలి ఆర్. డి. ఓ. గా శ్రీ రామచంద్రన్ చార్జి తీసుకున్నారు.

మాట, చేత రెంటిలో దుందుడుకు అధికారిగా సింగుగారు ఖ్యాతిపొందారు కందుకూరులోఅయినా వల్లని అధికారిగా పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షిస్తాం.

### బార్–కఫే

నాగరికతలో నెల్లూరు వెనుకబడకుండా సహాయపడ్డారు మిత్రులు శ్రీ ఆర్. రామచంద్రయ్య నాయుడు! క్వాలిటీ బార్ అండ్ కెఫే అని ట్రంకురోడ్డులో నెలకొల్పారు టవున్ అందానికి, అడునికానికి దోహదమిచ్చేది కాబట్టి ప్రథమ పౌరుడు శ్రీ ఆనం వెంకటరెడ్డి దాన్ని ఓపన్‌చేశారు, లక్షణంగా జరుగుతున్నదట.

నెల్లూరు జీవితంలో మొట్టమొదటి బార్‌గా వుంటుంది ఇది. బార్‌కు బహిరంగంగా పోవడానికి అభిజాత్య పడతారేమోనని కొందరనుకున్నారు; నెల్లూరు మండలీయులు అంత వెనుకబడిలేరు; వచ్చేవారిలో నూటికి తొంభైమంది రాజమార్గాననే ప్రవేశిస్తున్నారట. ఇక కాఫీ హోటళ్ళలాగా ఈ తీర్థపు బారులూ పెరిగిపోగలవు.

### పోతన జయంతి

కలెక్టరు పి. ఎ. కె. వెంకటశివయ్యగారి సాహిత్యప్రతిభ అప్పుడే నెల్లూర్లో బాగా ప్రాకినట్లున్నది, ఆయన అధ్యక్షతన రేపు 26 తేది సాయంత్రం ప్రోగ్రెసివ్ యూనియన్ పక్షంగా పోతన జయంతి జరుగుతుందట. ఆకిలి మల్లికార్జునయ్యగారి వార్షిక విరాళంతో జరిగే సన్మానాన్ని ఈతూరి దీపాల పిచ్చయ్యశాస్త్రిగారికి అందజేస్తున్నారు.

పాపం, భీమబలుడైన ఆకిలి మల్లికార్జునయ్యగారు కాన్సర్ వ్యాధిగ్రస్తుడై కదలలేకున్నాడు.

— —

## నెల్లూరు రోడ్లు– ఒక పరామర్శ

నెల్లూరునగరంలో వున్నంత నామర్దా రోడ్లు ఆంధ్ర ప్ర.లోని ఇంకేపట్టణంలోకూడా లేవనేది అతిశయోక్తికాదు. ఇప్పటి పరిస్థితినిబట్టి ఎంతదీక్షగా పనిచేసినా రెండు పంచవర్ష ప్రణాళికల టైము తీసుకుంటుంది ఇవి బాగుకావడానికి. వీటిని బాగుచేసి మంచిస్థితికి తీసుకరావాలంటే కనీసం 15 లక్షలైనా కావల్సివుంటుందని పౌరకనీస అంచనా.

ఏదో తాత్కాలిక రోడ్ల మరమ్మత్తులకు 2 లక్షలు కేటాయించి ఆసొమ్మును 1971 మార్చిలోగా వినియోగించాలని, కనీసం పాచ్‌వర్క్సుఅయినా చేయించి కాస్త ఫేస్ లిఫ్ట్ ఇప్పించాలనే వుద్దేశ్యంతో కౌన్సిల్‌లో తీర్మానం చేయడం జరిగిందికానీ, ఆ పాచ్ వర్క్ రిపేర్లకుగాను ఆమోదించిన ఎస్టిమేట్లలో మంజూరుకాబడిన అనేకపనులు ఇంకా తీసుకోవడమే జరగలేదు. ఏదో కౌన్సిలర్ల కళ్లనీళ్ల తుడుపుకు ఏవో కొన్ని వార్డుల్లో పాచ్‌వర్క్సు జరిపించారుగానీ ఇందువల్ల సౌకర్యంమాట అటుంచి లేనిఇబ్బంది కొనితెచ్చుకొన్నట్లయింది.

తారురోడ్లలోని గోతులకు ల్యాటెరైట్ మెటల్, ఎర్రమట్టి గులకవేసి పాచ్‌వర్క్సు జరిపించామన్నారు. ఆ వుపయోగించిన రాయికూడా 4 నుండి 6 అంగుళాల బ్రహ్మరాక్షసి సైజులోవుంది. ఈరకమైన పాచ్ వర్క్సు ఏ స్పెసిఫికేషన్‌బట్టి జరిగిందో ఆ బ్రహ్మదేవుడికే తెలియాలి. తారురోడ్లకు తారుతో పాచ్‌వర్క్ చేయడం ఎక్కడైనా విన్నాంకానీ ఈవిధంగా గులక, సైజుకాని సైజురాళ్లతో చేయడం ఎక్కడా ఎరగం. ఈసైజురాళ్లు సరిగా అమరక మొనలుతేలి రోడ్డుమీద నడిచేదానికికూడా యోగ్యం



నెల్లూరు డి. ఆర్. ఓ. శ్రీ కోసలరాం నవ్వనే నవ్వరంటారు; ఎప్పుడూ తీక్షణంగా వుంటారంటారు– కాని పైచిత్రంలో నోటినిండా నవ్వుతున్నారు చూడండి!–

అయన్ను ఇంతగా ఆనందపరచిన సన్నివేశం ఏమిటో తెలుసా?

శ్రీ వెన్నెలకంటి రామయ్యగారు శ్రీ కోసలరాంచేత ఆదిమజాతి సేవక సంఘ భవనం రెండవ అంతస్తుకు శంకుస్థాపన చేయించారు. అదే ఆ సన్నివేశం.

గాకుండా పోతున్నాయి. తిప్పరాజు గోడ ఎదురువీధిలో రాళ్లు మొనలుతేలి నడవడానికే అసాధ్యంగావుంది, అట్లనే రామమూర్తి నగర్‌లో.


ఇటీవల తిప్పరాజువారివీధి ప్రాంతంలోను, అక్కడి ఇరుకుసందుల్లోనూ పాచ్‌వర్క్ చేయించారు, మెడమీద తలకాయ వున్నవాడెవడూ దీన్ని పాచ్‌వర్క్ అనలేడు. నగం సాలెనేత, ఇంకోనగం మాలెనేత అన్నట్లు నగం తారురోడ్డులో మధ్య నగం ఈ గులకరాళ్ల రోడ్డేమిటి? ఆ రాళ్లు కూడా ఇంతసైజువా?

ఏదో కంట్రాక్టర్లను సాకేందుకు చేసే రోడ్లవన్నీగా వున్నాయేకానీ ఇవి పాచ్‌వర్క్లుగా కనపడవే. అయ్యా ఇంజనీరుగారూ, అయ్యా కమీషనర్‌గారూ, అయ్యా ఛైర్మన్‌గారూ ఒక్కసారి పరిశీలనచేస్తారా? మున్సిపాల్టీ బొక్కసం ఖాళీఅయివున్న ఈదశలో ఖర్చుపెట్టే ప్రతిరూపాయనీ ఎంతో జాగ్రత్తగా, ప్రయోజనకరంగా; నిర్దుష్టంగా జరిపించాల్సివుంటే పాచ్‌వర్క్‌లపేర ఇత దుర్మార్గమా? ఒకవేళ లాటరీలో 20 లక్షలొచ్చి నెల్లూరు రోడ్లకు కేటాయించినా ఈధోరణిలో రోడ్లపనులు జరిపిస్తే, మనజన్మలో నెల్లూరు రోడ్లు బాగుపడ్తాయా?

అయ్యా ఛైర్మన్‌గారూ ఎప్పుడో స్పెషలాఫీసరు హయాంలో దుర్వ్యయం జరిగిందని ఇప్పటికికూడా అంటూనేవున్నారే, మీహయాంలో జరుగుతున్న ఈ దుర్వ్యయాన్ని అరికట్టలేరా? ఉద్యోగస్తులచేత పకడ్బందీగా పనులుచేయించలేరా?

దాదాపు ప్రతి కౌన్సిల్‌లోనూ అధికారపక్షానికి చెందినవాడైనా ఆల్డర్‌మెన్ ఒక్కరె వి సుబ్బారెడ్డిగారు—ఎన్ని స్పెసిఫికేషన్లనూ తుంగలోతొక్కి, సరిగా చేతికూడా అరవని సైజురాళ్లతో రోడ్ల పాచ్ వర్కులేమిటి? రోడ్లమీద పరుచబడివున్న ఈ బ్రహ్మరాక్షసిసైజు రాళ్లను ఛైర్మన్‌గారు ఇప్పుడు పరిశీలించకూడదా–అని నిందిసి అడిగేవారు ఇప్పుడు ఆల్డర్‌మెన్ల పనులు రద్దుచేశారుకాబట్టి ఆమాత్రం అడిగేవారుకూడా కౌన్సిల్‌లో ఎవరూ వున్నట్లులేరు — ఒక పౌరుడు.

FEDDERS - LLOYD



PHONES:
Office: 666
Res: 1100

WORLD'S LARGEST SELLING AIRCONDITIONERS

REDDY & REDDY
NELLORE.
[For Sales and Service]

## గూడూరు వార్తలు

# కాలేజి పూరిపాకలు కొరవసరవ కూడా కూలిపొయ్యాయి!

గత నెల 20 తేది వీచిన గాలికి గూడూరు కాలేజి ఆరు క్లాసు గదుల (పూరి పాకలు) కూలిపోయి నేలమట్టమైన వైనం పాఠకులెరిగిందే. మొన్న 14 తేది మళ్ళీ వీచిన గాలికి మిగిలిన ఆ ఆరు పూరిపాకలు నేలమట్టమైపోయాయి! శివశివ, గూడూరు కాలేజి నిలవనీడ లేనిదై పొయ్యింది. కొన వూపిరితోవున్న ఆపాకలుకూడా కూలిపోతే ఇక కాలేజి జరిగేదెట్లా? ఇక వొకే వొక పూరిపాకమాత్రం ఈ పెనుగాలుల దెబ్బకు తట్టుకొని ఎట్లనో నిలబడివుంది, నెర్రెలు బాసి కూలిపోవడానికి సిద్ధంగావుంది. ఈ పడమటిగాలిదెబ్బకు అదికూడా ఎప్పుడైనా 'ఠా' అనవచ్చు.

పాపం నోరు వాయిలేని వాయుదేవుణ్ణి నిందించి లాభంలేదు 52 వేల ఖర్చుతో ఈ పూరిపాకలను మట్టికట్టుడుతో పకడ్బందిగా కట్టించి యిచ్చిన మన మనత వహించిన రోడ్సు అండ్ బిల్డింగ్సుశాఖవార్ని అనుకోవాలి. అయినా కూలిపోయిన తర్వాత ఏమనుకొంటేమాత్రం ఏం ప్రయోజనం!

రేపు జూలైలో కాలేజి ఎట్లా తెరుస్తారు? క్లాసులెక్కడ జరగాలి? శాంతినికేతన సంప్రదాయాన్ననుసరించి చెట్లక్రింద జరుపుకోవాల్నా? ఈ కూలిపోయిన పూరిపాకల వక్కనే, రెండు మూడేళ్లక్రితం నిర్మించబడి, ఈ రెండు మూడేళ్లుగా ఖాళీగాపడి వున్న రెండు విశాలమయిన ఫుడ్ కార్పొరేషన్ గోడౌన్లువున్నాయి. వీటిల్లో ప్లాన్లు గిన్లువిగింటితే క్లాసుగదులు లేబొరేటరీలుగా వాడుకోవచ్చును.

అసలు వీటినెందుకిక్కడ కట్టించారో, కట్టించినా యివెందుకింతకాలం ఖాళీగాపడి వున్నాయో ఆ పరమాత్ముడికే తెలియాల. వీటిని యింకా ఖాళీగా ఎందుకు పెట్టారు? ఏదో కొంత బాడుగకు ఎవరికైనా యిచ్చివేయాల్సిందంటూ గూడూరు తాసీల్దారుకు ఇటీవలే వొక లాకీదు వచ్చిందట కాలేజి వారు వెంటనే వీటిని ఆక్రమించుకోవడం బాగుంటుందేమో. ఇంత కాలం పూరి పాకల్లో కాలేజిక్లాసులు జరుపుకొంగా పూడిపోని గూడూరు నవనాగరికుల పరువు గోడౌన్లలో జరుపుకుంటే నామోషీ ఏముంది? ఇంకా యివీ చాలకుంటే ప్రక్కనున్న పాలిటెక్నిక్ భవనాల్లో రెండు మూడు గదుల్లో తాత్కాలికంగా సర్దుకోవచ్చు. ఇది మినహా గూడూరు కాలేజికి ప్రస్తుతంలో మరో మోక్షమార్గం లేదనే చెప్పుకోవాల.

అంతేకాని మంత్రులు, ముఖ్యమంత్రులు చుట్టూ తిరగడం, అర్జీలు మహజర్లు సమర్పించుకోవడం వీటివల్ల అనుమంతకూడా లాభంవుండదు. మనం ప్రతిదానికి యీ దిక్కుమాలిన ప్రభుత్వంమీద ఆధారపడే మనస్తత్వంపోలేదు. ఒక తెలంగాణా రచయిత ఇటీవలే వొకచోట యిలా అన్నారు. "ప్రభుత్వాలు ఎన్నిలోపాలు చేసినా క్షమించవచ్చుగానీ ప్రతి స్వల్పకార్యానికీ ప్రతి సాధారణ విషయానికీ తమదిక్కు చూచేంత నిర్వీర్యులను, నిస్సహాయులనుగా ప్రజలను చేయడమనేది క్షమింపరాని నేరం"—అన్నాడు ఆయన. యెంత గొప్పమాట!

మనమంత్రి ఆనం సంజీవరెడ్డిగారు పడిపోయిన యీ పూరిపాకలను మొన్న సందర్శించివచ్చారు. మంత్రిగారితోబాటు జి. వ. ఛైర్మన్ మేగోరె, ఎమ్మెల్సీ సుభారెడ్డి, గూడూరు ఎమ్మెల్యే వేరారె గారలేగాక రోడ్సు అండ్ బిల్డింగ్సు ఎక్సిక్యూటివ్ ఇంజనీరు ప్రభృతులుకూడా వుండినారు. ముఖ్యమంత్రిగారితో కాలేజి దుర్భరపరిస్థితులను గూర్చి చెప్పి వెంటనే తగుసహాయం చేయుడానికి కృషిచేస్తానన్నారట—ప్రక్కనున్న కాలేజి కమిటీ సభ్యులు, ప్రిన్సిపల్ గార్లతో.

. . .

గతమాసంలో మొదటిదఫా కాలేజి పూరిపాకలు కూలిపోయినప్పుడు జమీన్‌రైతులో సచిత్రకంగా వచ్చిన కథనాన్ని చదివి రేబాలనుండి కె లక్ష్మీకాంతశర్మగారు యిట్లా వ్రాస్తున్నారు (మొన్న 3 తేది వ్రాసినటాబు యిది):

గూడూరు కాలేజినిగూర్చిన హృదయవిదారకమైన గాథను జమీన్‌రైతులో చదివాను. నా శక్తివంచనలేకుండా ప్రిన్సిపాల్ పేర 25 రూపాయలు వెంటనే పంపుతున్నాను. మీ పత్రికలో వొక 'కాలమ్' వోపన్‌చేస్తే విరాళాలు పోగుకావా? గూడూరులో యెంతంతమంది ఎంతెంత బ్లాక్‌మనీతో ఎంతెంతటి దుబారాఖర్చులు చేస్తున్నారో ఆలోచిస్తే అందులో నూరో వెయ్యోవంతు ఇటుమళ్ళిస్తే ఈ కాలేజి క్లాసుగదుల నిర్మాణం ఎంతపని- అని వ్రాశారు.

అదీ మాట!

### మంత్రిని చుట్టుముట్టిన ఎన్. జి. ఓ. లు

మొన్న 18 తేది రాష్ట్రమంత్రి అనగాని భగవంతరావుగారు గూడూరు వచ్చినపుడు షుమారు 200 మంది ఎన్. జి. ఓ. లు నినాదాలిచ్చుకుంటూ చుట్టుముట్టి తమ గోడును వెళ్లబుచ్చుకున్నారు. మంత్రిగారు సమాధానం చెపుతూ—ఉద్యోగుల కోర్కె సబబైందని, ఇది తన వ్యక్తిగత అభిప్రాయమని; అంతా ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డిగారి చేతుల్లోవుందని చెప్పేసి కారులో తురున నెల్లూరు మీదుగా గుంటూరు వెళ్ళారు.

### క్రీడలు - వినోదాలు

గుర్రాలరేసులుబాగామరిగిన గూడూరు నాగరిక జనానికి జట్కాల పందెంకూడా ఆకర్షకంగానే వుండినట్లుంది. మొన్న 11 తేది ఉదయం వెంకటగిరి-ఏర్పేడు జంక్షన్ రోడ్డునుండి గూడూరు సుందర్‌మహల్ వరకు 22 మైళ్ళదూరంలో రెండు టావులేని జట్కాలమధ్య ఆసక్తికరమైన పందెం జరిగింది. వెంకటగిరినుండి 6 గంటలకు బయలుదేరి గూడూరుకు 7-15 కు చేరిందట.

ఇందులో గెల్చినగుర్రంపేరు ముంతాజ్ బేగం, వోనర్ కె. కె. నూరుద్దీన్ (పురప్రాపులాయన), బాకీ-షేక్ బాసీబాషా సాహెబ్. ఓడిన గుర్రం వోనర్ కడప రోశిరెడ్డి, బాకీ- బెంగుళూరు వేణు. ఓడిపోయిన గుర్రం తిప్పవరపుపాడువద్ద పడిపోయిందట. మధ్యలో నాలుగుసార్లు గెల్చిన గుర్రాన్ని క్రాస్ చేసిందటగానీ ఆఖరుకు వోడిపోయింది. గెల్చిన గుర్రానికి 5 వే బహుమతి ఇస్తారట. అసలు బహుమతేమో ఇంతే అయినా పైపందాలు 50 వేల దాకా వుండినాయని చెప్తుండినారు.

ఈ గుర్రాన్ని చూట్టానికి గూడూరు జనమంతా పొర్లబడ్డారు. రకరకాల పూలమాలలతో గుర్రాన్ని బాకీని ముంచెత్తారట. ఈగుర్రానికి రోజూ పాలు, వెన్న, బాదం కాయ, అక్రోటు ఆహారంగా ఇస్తూ వచ్చారట.

---

# పెండ్లిండ్లు

### సినిమా పెండ్లి

సినిమావాళ్ళ పెళ్లిలంటే అత్యంత ఆడంబరంగా వుంటుంటుంది. ఈమధ్య ఎన్. టి. రామారావు, జగ్గయ్య కుమారుడు కుమార్తెల కళ్యాణాలు మద్రాసులో, అక్కినేని నాగేశ్వరరావుగారి కుమార్తె పెండ్లి హైదరాబాదులో జరిగాయి. వీటిని గూర్చి పత్రికలలో వర్ణనలువస్తే పండ్లు పులిశాయి. అటువంటిది శ్రీ సి నాగభూషణం తన కుమారుని వివాహాన్ని నెల్లూరు పాండురంగ అన్నదాన సమాజంలో అతి నిరాడంబరంగా జరపడం అస్మదీయులకు ఆశ్చర్యంగానే వున్నది. నెల్లూరులో అయినా ఎంతో వేడుకగా జరిపివుండవచ్చు; కాని, వుద్దేశ్యపూర్వకంగానే ఆడంబర రహితంగా జరిపినట్లున్నారు.

నాగభూషణంగారి పాత్రలకు ఒక విశిష్టతవుంది. ఆయన నటనకూ ప్రత్యేకత వుంది. ఆయన పాత్రలన్నీ రాజకీయంగా సాంఘికంగావున్న లోటుపాట్లు నన్నిటినీ దుయ్యబట్టేవిగా వుంటుంటాయి— సాదారణంగా. తాను నవ్వకుండా, ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించడం ఆయన నటనా విశేషం. ఆయన సంభాషణోచ్చారణ ఇంకెవ్వరికీరాదు, అద్భుతంగా వుంటుంది. నాటకాలు, సినిమాల్లో పాత్రలద్వారానైనా ఇతరులను విమర్శించే తాను, ఆదర్శంగా వుండాలనుకున్నాడేమో— తన కుమారుని పెండ్లిని సింపిల్‌గా జరిపించారు.

నాగభూషణంగారి కుమారుడు చిరంజీవి రాఘవరావుకు; శ్రీ వేగూరు రామమూర్తి కుమార్తె సౌభాగ్యవతి యశోధరకు 16 తేది రాత్రి వివాహం జరిగింది. నాగభూషణంగారు నెల్లూరువారు; నెల్లూరులోనే వియ్యమందారు. అదికూడా విశేషమే

ముహూర్తకాలం అందరూ గాఢనిద్రలో వుండే సమయమైనా, అహూతులు క్రిక్కిరిసిపోయారు. మద్రాసు సినిమాజనమే వందల సంఖ్యలో వుండినారు. పద్మశ్రీ భానుమతి, ఊర్వశి శారద, కాంచన, విజయనిర్మల, సూర్యకాంతం; పద్మనాభం, చలం, కృష్ణ, బాలయ్య, టి. వి. రమణారెడ్డి, రాజబాబు, సాక్షి రంగారావు; ఆత్రేయ, ముళ్ళపూడి, బాపూ, భీమ్‌సింగ్, హేమాంబరధరరావు, ఎం. ఎస్. రెడ్డి— పేర్లుచెప్పాలంటే పెద్దజాబితా అవుతుంది, వగైరాలంతా వచ్చారు. వాణిశ్రీ రాలేదు; ఆమెతల్లి ఆమెకు ప్రాతినిధ్యం వహించినట్లుంది. ఇక మన మంత్రి శ్రీ ఆనం సంజీవరెడ్డి ప్రభృత స్థానిక ప్రముఖులూ వచ్చారు. సినిమావాళ్ళ పెళ్ళికాబట్టి పోలీస్‌వాళ్ల సంఖ్యా అధికంగానే వున్నది!

18 తేది మద్రాసు అబెట్స్ బరీలో రిసెప్షన్ గ్రాండుగావున్నది. వేణీ గాయత్రి వీణాగానం; శోభానాయుడు కూచిపూడి నృత్యం; శ్రీ ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం లలితసంగీతం— ఆఖరుగా ప్రఖ్యాత నాటక్ పార్టీ బుర్రకథవింటూ, కమ్మని విందు ఆరగించారు ఆహూతులు.

నాగభూషణంగారు బహుమతులు వద్దన్నారు. అది మామూలే కాని కట్నం కూడా తీసుకోలేదట. గొప్పవిషయమే.



ఆంధ్ర విశ్వవిద్యాలయం హిందీఆచార్యుడు నెల్లూరీయుడు శ్రీ జి. సుందరరెడ్డి కుమారుడు ప్రభాకర్, నెల్లూరు నాగారెడ్డి మునిరెడ్డి కుమార్తె విజయ— వీరి వివాహం ఇటీవల కస్తూరిదేవి విద్యాలయంలో జరిగింది.

### మారంరెడ్డివారి పెండింద్లు

ఏనుగు బ్రతికినావెయ్యే, చచ్చినావెయ్యే ననేది సామెత. ఆర్థికంగా బ్రతికిచెడినా బారుతనం తగ్గనివారు మనుషుల్లోనూవుంటారు. బారుతనమనేది బుద్ధికి సంబంధించింది, స్థితికి చెందింది కాదు. మైకాలక్ష్మి నిర్దయకు పాత్రులైన మిత్రులు, దురదృష్టవంతులు— మారంరెడ్డి సోదరుల వివాహ మహోత్సవాలను తిలకించినపుడు పై అభిప్రాయాలు కలిగాయి.

మారంరెడ్డి నరసారెడ్డి పుత్రుడు వెంకటరామరెడ్డికి, మదనూరు- శ్రీ బొమ్మిరెడ్డి వీరారెడ్డి పుత్రిక సౌభాగ్యవతి శ్రీ కళకు; స్వర్గీయ మారంరెడ్డి రంగారెడ్డి కుమారుడు రఘునాథరెడ్డికి, గండవరం- శ్రీ మాగుంట గోపాలరెడ్డి కుమార్తె సౌభాగ్యవతి సౌందర్యకు 20 తేది రాత్రి తాటాకులదిన్నెలో వివాహాలు వైభవోపేతంగా జరిగాయి. అహూతులు, కార్ల సందోహానికి ఆ పల్లెటూరు చాలలేదు. మూడుతీవ్రల పెండ్లి ఇటీవల చూడలేదు

### పంచాయతీరాజు పెండ్లి

పంటపాళెం పంచాయతీరాజు; సర్పంచ్ పదవికే కాదు, సేవానమ్రతాశీలాలకుకూడా శ్రీ సి. వి. శేషారెడ్డి వారసుడనిపించుకునే శ్రీ కలిచేటి వెంకటశేషారెడ్డికి; చిల్లకూరు- శ్రీ యదనపర్తి బలరామరెడ్డి కుమార్తె సౌభాగ్యవతి వాణికి 15 తేది పధువుయిట వివాహం జరిగింది. పెండ్లికొడుకు శ్రీకారు మిత్రులు విహారంగా వచ్చారు.

### వజ్రావతి - ప్రభాకరరెడ్డి

నెల్లూరు రామలింగాపురం వాసి శ్రీ పొలారు సుందరరామరెడ్డి కుమార్తె సౌభాగ్యవతి వజ్రావతి (బి. ఎ) కి; శ్రీ పలుకూరు వెంకటకృష్ణారెడ్డి కుమారుడు, గుడ్లవల్లేరు కాలేజిలో ఎకనామిక్స్ లెక్చరరు శ్రీ ప్రభాకరరెడ్డి ఎం. ఎ. కి 16తేది నెల్లూరు వేణుగోపాలస్వామి సన్నిధిన వివాహం జరిగింది.

### కావలి కళ్యాణం

కావలి- శ్రీ కేతిరెడ్డి దశరథరామరెడ్డి సోదరుడు శ్రీ వెంకటసుబ్బారెడ్డికి; కోవూరు శ్రీ నన్నపరెడ్డి వెంకారెడ్డి కుమార్తె సౌభాగ్యవతి ఉషకు 15 తేది నెల్లూరులో శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో పరిణయం జరిగింది.

### విశాఖపట్నం వివాహం

ఆంధ్ర విశ్వవిద్యాలయంలో హింది ఆచార్యులుగా వుంటున్న నెల్లూరీయులు శ్రీ గుంట్రు సుందరరెడ్డిగారి అబ్బాయి, ఫార్మసీ డిగ్రీ పొంది అక్కడే అధ్యాపకుడుగా వుంటున్న ప్రభాకర్‌కు; మోతేగుంట దేవళ్ళ సోదరులకు బావ, నెల్లూరు వెంకట్రామపురంవాసి నాగారెడ్డి మునిరెడ్డిగారి అమ్మాయి విజయకు మొన్న 6 తేది కస్తూరిదేవి విద్యాలయంలో వివాహం జరిగింది. విశాఖపట్నం నుండి విశ్వవిద్యాలయం జనం, హిందీ భాషాభిమానులు ఎక్కువగానేవచ్చారు. ముఖ్యంగా పేర్కొనతగింది పెండ్లి వేదికకు చేసిన పుష్పాల అలంకరణ అత్యంత మనోజ్ఞంగా వుండింది. కరుణశ్రీ చూచివుంటే వివపుష్పవిలాపం స్థానే పిరాయించి పుష్పవిలాస కావ్యాన్ని అల్లివుండేవాడని అన్నాడొక కళాహృదయుడు.

---


## వివాహము

అతి సుళువుగ జరిగిపోతుంది.

★

— మీకు కావలసిన అన్నిరకములు —

పట్టు, టెరిలిన్, వాయిల్, సరిక్రొత్త డిజైనులు మావద్ద వున్నవి. దయచేసిరాండి.

★

## నవీన్ వస్త్రాలయ

ట్రంకురోడ్డు (Tel: 838) నెల్లూరు.

భారతదేశము తరు 300 పైగా
బ్రాంచిలు కలిగి నెల్లూరులో
కూడ నడుపబడుచున్న
ఆనందమార్గ ఇంగ్లీషుమీడియం
స్కూలులో
మీ బాలబాలికలను చేర్పించి.
నూతనమైన శిక్షణ, వీని ప్రత్యే
కత, తెలుగు, హిందీభాష నేర్పు
బడును.
అడ్మిషన్‌ఫీజు: రూ. 10 లు.
నెలజీతం: రూ. 5 మాత్రమే.
జూన్ 1-వ తేదినుండి అడ్మి
షన్లు జరుగును.
వివరములకు:
**దివ్యజ్ఞాన సమాజము**
(మున్సిపల్ హైస్కూలు ఎదురుగ)
మూలాపేట - నెల్లూరు.

## కావలెను

బాలల ఆదర్శ ప్రాథమిక పాఠశాల
(ది ఎడ్యుకేషనల్ సర్వీస్ సొసైటీ)
వెంకటగిరిటవున్.

(1) మాంటిసోరీ లేక బాల్యేటు పద్ధతిలో శిక్షణపొంది, అనుభవముకలిగిన సెకండరీ గ్రేడు ఉపాధ్యాయినులు కావలయును అదనపు అర్హతగలవారికి ప్రత్యేక ప్రాధాన్యత యివ్వబడును.

(2) బి ఎ; బి. ఇడి. గలవారికి ప్రత్యేక ప్రాధాన్యత యివ్వబడును.

(3) సెకండరీగ్రేడు సర్టిఫికేట్ కలిగిన ఆంగ్లో యిండియన్ ఉపాధ్యాయిని.

దరఖాస్తులు 31-5-71 లోపల కరస్పాండెంట్‌గారికి పంపుచూ నకలుకాపీలు సీనియర్ డెప్యూటి ఇన్స్పెక్టర్ ఆఫ్ స్కూల్సు, వెంకటగిరివారికి పంపవలెను.

—కరస్పాండెంటు.
బాలల ఆదర్శ ప్రాథమిక పాఠశాల.

## విజయవాడ సబ్‌కోర్టులో

గుడివాడ డి. యం. సి.
O. S. 125 of 62 E. P. 81 of 69
అబ్దుల్ రావూఫ్ —వాది (డి హో.)
మహమ్మదు వుమ్మరల్లి —ప్రతివాది.

ఈ నెంబరులో యీ దిగువ వుదహరించిన జప్తు స్థిరాస్తిని 21-6-71 తేదిన ఉదయం 11 గంటల లగాయతు వేలము వేయుదురు. సదరాస్తిని 7-5-59 తేదిన పొలకూరు మాధవరావుపేర రూ. 7500 లకు నెల 1-కి 100 కి రూ 0-7-4 వగైరా వడ్డీతో వాది ప్రతివాది వగైరాలకు వ్రాయించి యిచ్చిన అస్వాధీనపు తనఖా దస్తావేజులలోబడి కోర్టువారి పాట రూ. 6000 లకు కావలసినవారు సదరు తేదికి హాజరై వేలంపాట పాడుకొనుటకు ప్రకటనచేయడమైనది.

షెడ్యూలు: కృష్ణా డి॥ వుయ్యూరు సబ్ రిజిష్ట్రారువారి యిలాకా వుయ్యూరు గ్రామములో ప్రతివాదికి తాలూకు వేలంవేయు ఆస్తి వివరం: [తూ] బొమ్మదేవర సుబ్బారావు యిల్లు [ప] వుల్లేరు కాలువ [ప] కిల్లా అచ్యుతరావు [ఉ] బందరు-బెజవాడరోడ్డు యీ హద్దులమధ్య 850 చ॥ గ॥ లు స్థలము యిందులో డాబా యిల్లున్నూ పూరియిల్లున్నూ అసెస్‌మెంటు నెం. 1225, 1226 ర్లు గలస్థలము యిల్లులోను ప్రతివాదికిగల బాయిబటు సగం హక్కు.

—యమ్. వెంకటేశ్వరరావు,
డిక్రీహోల్డరు అడ్వకేటు.

## జమీన్‌రైతు

| | |
|---|---|
| సంవత్సరం చందా | రు. 15-00 |
| 6 మాసములకు | రు. 8-00 |
| విడిప్రతి | రు. 0-30 |

## ఆర్ఫనేజి-నెల్లూరు

పైన్లోను ఆర్ఫనేజి అప్పర్ ప్రయిమరీ స్కూలున్నూ, దానికి సంబంధించినహాస్టలు (అనాథ శిశుశరణాలయము) ఎండాకాలపు సెలవులతర్వాత 12-6-71 తేది ఉదయం తెరువబడును. ఇదివరకు ప్రకటించినట్లు 2-6-71 తేది ఎవ్వరూ రాకూడదు. ఈ మార్పు అందరు గమనింపప్రార్థన.

వేగూరు వెంకటప్పయ్య,
కరెస్పాండెంటు
పట్టాభిరామరెడ్డి-ట్రెషరర్.
జి. డేవిడ్ - హెడ్‌మాస్టరు.

## ప్రకటన

నెల్లూరుజిల్లా, వెంకటగిరి తాలూకా మాచవరం గ్రామకాపురస్తులు నా కక్షిదారులున్ను అయిన (1) బిక్కేటి మణెమ్మ (2) బిక్కేటి సుబాసుచంద్రబాబు (3) బిక్కేటి నాగార్జునబాబు (2, 3 మైనర్లయినందున గార్డియన్ తల్లిఅయిన 1-వ వారు) తర్పున యావన్మందికి తెలియచేయడమేమనగా:

1-వ వారిభర్త, 2, 3 వారల తండ్రిన్ని అయిన బిక్కేటి వెంకటసుబ్బారెడ్డిగారు దుర్వ్యసనములకులోనై కుటుంబ ఆస్తిని పరాధీనముచేయుచూ, ప్రాంసరీనోట్లు వ్రాయించి యివ్వచూవుచూ, కుటుంబమునకు రావలసిన బాకీలను వసూలుచేయ ప్రయత్నించుచున్నట్లు తెలియుచున్నది.

సదరు వెంకటసుబ్బారెడ్డిగారికి పైవిధముగ చేయవలసిన అవసరములేదియున్నులేదు. సదరు వెంకటసుబ్బారెడ్డి వ్రాయించియిచ్చు ప్రాంసరీనోట్లు విక్రయ తనఖాలు నా కక్షిదారులను ఏవిధముగను బద్ధగించజాలవు.

—బద్దెపూడి వేణుగోపాలురెడ్డి,
అడ్వకేటు, సూళ్ళూరుపేట.

## వెల్తు టాక్సు

సంపదపన్నుకొరకు భూముల విలువ కట్టుటకు భారతప్రభుత్వమువారు నన్ను నియమించినట్లు 8-2-71 తేది గల గెజిటులో ప్రకటించియున్నారు. గనుక సంపదపన్ను అన్వయించు భూస్వాములు నా సేవను కోరగలందులకు ప్రార్థించుచున్నాను.

— విలాసము —
**ఎ. సుబ్రహ్మణ్యం,**
రిటైర్డు తహశీలుదారు,
(1) నెం. 16/329, మధ్యపతివారి అగ్రహారం,
ట్రంకురోడ్డు - నెల్లూరు.
(2) బ్రాహ్మణవీధి,
కందుకూరు, ఒంగోలుజిల్లా.

**బలాదిలేహ్యం**
నరముల బలహీనత పోగొట్టి, బలమును, రక్తపుష్టి కలిగించును.
200 గ్రా॥ సీసా రూ. 6-50 లు.
**మారుతి టూత్‌పౌడరు**
**(పళ్ళపొడి)**
దంతరోగములను పోగొట్టి పళ్ళను గట్టిపరచును. ప్యాకెట్టు 0-40 పైసలు.
**స్కిన్‌రబ్**
కురుపులు, గాయములు, కాలిపగుళ్ళు, పొడలు మొ॥ చర్మవ్యాధులను నిర్మూలించును. సీసా రూ. 1-00 లు.
అన్ని మందులషాపులలో దొరకును.
**జనార్ధన ఆయుర్వేద నిలయం**
కలువాయి - నెల్లూరు (ఏ. పి.)

# పద్యాలు-గేయాలు

## ఒకే మార్గం

**ఎం. ఎస్. ప్రసాద్‌రావు**

నేనాతన్నడిగాను
నీ తండ్రేమైనాడని?
"వారాయన్ను చంపినారు
వార్ధక్యం వారికడ్డురాలేదు"
నీతల్లి?
"వరుసైన బాకుతో
పాట్టలో పొడిచారు
పాలతియన్నది విస్మరించారు"
నీభార్య?
"గర్భంలో బిడతోటి
గుజ్జుచేసారు బాంబుతోటి"
నీ యిల్లు?
"నిప్పు పెట్టారు నిర్దయగా
నిలువ నీడనులేకపోగా"
నీ గ్రామం?
"సర్వనాశనంచేసి
నిర్మానుష్యంచేసి
యుద్ధానికి స
న్నద్ధులౌతున్న ప్రజనంతా
పుట్టలుగా చంపినారు
పాట్టన బెట్టుకున్నారు."
చివరగా అడిగాను
ఎక్కడికెడుతున్నావని?
అశ్రుపూరిత నయనాలతో
అధరాల "పై" నవ్వుతో
అన్నాడిట్లు అవని మార్మోగ
"అనుసరించదగిన దొకేమార్గం
మా అందరిక్కేదుం
శత్రువును తుదముట్టిద్దాం"
("పీకేనాం" పత్రికలోపడిన చైనా ఆంగ్ల గేయానికి అనుసరణ)

## మానవత్వం మంటగలిసిందా?

**ఎస్. ఆర్. వలమేటి**

పరాన్నభుక్కుల పైశాచికం
విలయతాండవం చేస్తూంటే,
మానవత్వమును మంటల్లోని
మారణహోమం ప్రజ్వరిలుతూంటే,
స్వాతంత్ర్యయోధుల కవోష్ణరక్తం
వెల్లువలై వీధుల ప్రవహిస్తూంటే,
అతం శతం ఎరుగని అమాయకులు
అమానుషానికి బలియైపోతూంటే,
లక్షలకొలది బంగ్లాప్రజలు
రామందులమనేరాబందుల విందైపోతూంటే
మీనమేషాలు లెక్కించే మహనీయుల్లారా!
అన్నిటికీ మేమే ఐనేతల్గ రాజ్యాధిపతులారా!
విశ్వశాంతి పరిరక్షణకై
ఆవిర్భవించిన ఐ. రా. స ప్రముఖుల్లారా!
అమానుషాన్ని అరికట్టలేరా?
రక్తపిపాసుల కిరాతకాలకు
అంగిమగీతం ఆలాపించలేరా?

# శివారెడ్డి పద్యాలు

## ఎన్నికోలు

మానమదినములు గడచెను
వీసంగతి తెల్పినెప్ప రేలికలయ్యో!
చేసినదెల్లను అడవిని
గాసినట్టి వెన్నెలాయెగద యింతటికిన్.

బత్తెపునూకలు బాలక
మొత్తుకుంటిమంతె, ఆంధ్రముఖ్యమంత్రిదా
నెత్తాడు ధ్వజము మాపై
కత్తిగట్టినాడు మేము కంట్లోనల్లా!

ఏపూటది ఆపూటకె,
దాపరికములేదు, వుత్తదడబడలంతే,
భీపు మినిష్టరు హృదయము
ఓ పాషాణమ్ము బాలివున్నట్లేదే!

పీడగడగినాము పిత్త్రార్జితంబెల్ల
మేము ముష్టిచదువు సాముకొఱకు,
ముదకొలువుకొఱకు
ముసురుకున్నా మెచ్చి
ఆశవాస్తి గోదిఅందడలల.

మేమతిగేదత్యల్పము,
భామందులు రోజుచేసె ఖర్చులో ఎన్నో
దామాషిది? కోపిస్తా
రిమాటేమంటె నిజము యొకరువెదితే.

పిమ్మకపై బ్రహ్మాస్త్రము
సద్భావిక మేము ఆంధ్రసచివవరేణ్యా!
విచ్చపుకూజిలో మాయీ
బొబ్బెలో మనుదాల్చివేయబోకు మహాత్మా.

త్రిప్పిత్రిప్పిపైట్లు తిరగేసితిరగేసి,
చదువు నేర్పినేర్పి బాదిపోసి
కండలుడిగిపొయ్యి బెండుల్లఅయ్యాము
శత్రువోలు నెత్తురుంబెవట్టు.

రంగుమార్చుకోము రాజకీయాలల్లో
దిగము నగముబ్రదుకు బెరువుకొఱకు
నమ్మెలడపడక సాగిస్తువుంటుంటాం
మంచిగాని తిరిగిమానుకుంటాం.

పెనుగులాడినాము ప్రిస్టేజికోసంగ
బయటవుండి యింక బ్రదకలేము
తృణముపణమొ నికుతోచింది దయచెయ్యి
కన్న మాకు తృప్తి కథ సమాప్తి

సానుభూతిజూపి సైస్లగ తప్పించు
కుంది మన్నప్రధాని యిందిరమ్మ,
తెగినదాకలాగి నుగమేమి దునుకోని
ఆశవదులుకొని వ్రాశ లాస్ట్లి.

## ఆప్‌సెంట్

అందజేసినావు అయ్య మోహనరావు!
చెల్లి చిత్రలేఖ పెళ్ళికార్డు
కద్దినాలుముందె, వద్దాము అనుకున్న
మతి స్థిరంల లేది మఱచిపోయిన

## జెట్టి గోపాలకృష్ణారెడ్డి షష్టిపూర్తి

క్రొత్తగాదు మీకు కోవూరుహైస్కూలు
దాత షష్టిపూర్తి దానిదెబ్బ
మార్మమ్రోగె వేదమంత్రాల్తో లేగుంట
పాడు కొంతకొంత పావనమ్ము.

## 40 ఏళ్లనాటి జమీన్‌రైతులో

వీరి ఆర్థికస్థితి వృద్ధిగాగలదు.

"పరవతి సంఘము - నెల్లూరు జిల్లా కోఆపరేటివ్ ఫెడరేషన్‌వారు వీరికిగా ఒక ప్రత్యేక కోఆపరేటివ్ సంఘమును ఏర్పరచి వీరికి రు. 200 లకు తగ్గని ఋణాధికారమునిచ్చియున్నారు. ఇందులో రు. 100 లు ఉపయోగకరముగా ఎద్దులను కొనుటకై వినియోగపెట్టబడినది.

"కంట్రాక్టు పనులు - కావలి తాలూకా బోర్డువారును, జిల్లా బోర్డువారును వీరికి స్వల్ప కంట్రాక్టు పనులను ఇచ్చుచుండవలసినదిగా ప్రయత్నించినందుకు వారు అంగీకరించిరి. ముఖ్యముగా రోడ్లువేయుట, నాగళ్లెముకు తీయుట వీరికిచ్చు ముఖ్య పనులైయుండును. ఇప్పటికి ఈ పాళెము లోని ఈ 1929 సంవత్సరం లోపల రు. 600 ల పనిని చేసియున్నారు

"మేలైన ఇండ్లు కట్టుకొనుట - ఇందుకుగాను జిల్లాబోర్డు అధికారులు 140 తాటిచెట్లను అనగా సుమారు రు. 280 ల వెలచేయు చెట్లను ఖరీదుతీసికొనక దానము చేసియున్నారు. వీరి ఇండ్ల మధ్య నగటున 20 సెంట్ల భూమి ప్రత్యేకించబడి అది ఉమ్మడితోటగా ఏర్పరుపబడి యున్నది. అందు కూరగాయలు, పండ్లదినుసులు వేయబడియున్నవి. వీరందరును నగటున ఇందుకై పాటుపడవలయును.

"ఈ పాళెము (కాలనీ) పట్టణనిర్మాణ పద్ధతిని అనగా 5 దేసి సెంట్లుగ భాగములుగా విభజింపబడి ఇందు ఇప్పుడు 70 మంది జనము నివసించుచున్నారు. వీరు తమ జీవితపు పద్ధతులను చాల అభివృద్ధి చేసుకుని ముఖ్యముగా వివాహ విషయమునందు కట్టుదిట్టములకులోనై చాల పట్టుదలగా జరుపబడుచు వీరి పంచాయతివారు ఆ విషయమై కఠినచర్యలను పుచ్చుకొనుచున్నారు.

"ఈ పాళెమును చూచినవారు ..... అది ఆంధ్ర ఉద్ధరణ సంఘము అను పేరుతో వెన్నెలకంటి రాఘవయ్య అను బ్రాహ్మణుడు చేసినపనియే సరియనిదు తీర్మానించుకొనకతప్పదు."

-ఇదీ దామెగుంట యానాదికాలనీ నిర్మాణకృషి. ఇప్పుడీకాలనీ ఎట్లావుందో, ఈ 40 ఏళ్ళలో ఇదిప్పుడు ఏ స్థితికి వచ్చివున్నదో ఎవరైనా వ్రాస్తే బాగుంటుంది.



మద్రాసు యు. ఎస్. ఐ. ఎస్.
ఇన్ఫర్మేషన్ ఆఫీసరు
శ్రీ ఎడ్వర్డు జె. కాన్లన్

# పంచాంగం

## జ్యేష్ఠమాసము

మే 25 తేది మొదలు జూన్ 22 తేది వరకు జ్యేష్ఠమాసము.

## రోహిణికార్తె

మే 25 తేది సాయంత్రం 4-05 గంటలకు రోహిణికార్తె ప్రవేశం.

## ముహూర్తములు

మే 26, 28, 29 తేదీలు పెళ్ళి ముహూర్తములు

## మే తిథులు

| | | | |
|---|---|---|---|
| 22 శని | త్రయోదశి | రా 9-31 | గం వ. |
| 23 ఆది | చతుర్దశి | రా 7-22 | ,, |
| 24 సోమ | అమావాస్య | రా 5-33 | ,, |
| 25 మంగళ | పాడ్యమి | సా 4-10 | ,, |
| 26 బుధ | విదియ | మ 3-12 | ,, |
| 27 గురు | తదియ | మ 2-47 | ,, |
| 28 శుక్ర | చవితి | మ 2-51 | ,, |

—నిమ్మగడ్డ వేంకటేశ్వరశాస్త్రి.

# మధుమేహం

(4వ పేజీకొరవ)

పిండమూత్రద్వారా ఒంటేలు (Urine) లోకి ప్రవేశిస్తుంది.

### జబ్బు లక్షణాలు

1. అతి దాహం, అతి ఆకలి, అతి మూత్రం (ఈ మూడు లక్షణాలు వుండి తీరాలనిలేదు).

2. బరువుతగ్గుట, బలహీనము, అలసట.

3. ఆయాసం, వాంతి వచ్చినట్లుండడం.

4. తరచుగావచ్చే జలుబు, దగ్గు.

5. మానని గాయాలు.

6. జబ్బువల్లవచ్చే ఒడిదుడుకులు [Complications] తాలూకు లక్షణాలు -కళ్ళుమసకలు, నరాల నొప్పులు, ఒంటేలులో మంట మొదలగునవి.

7. అరుదుగా మానసిక నిరాసక్తత [Mental depression], శరీరములో నీరుతగ్గిపోవడం [Dehydration] రక్తం తగ్గడం [Low blood Volume] 'షాక్' కోమా. ఈ 'దెయిబ్' ఎక్కడయినా తెగిపోయి రోగి ఎన్నో సంవత్సరాలు అలాగే వుండిపోవచ్చు. లేదా కొద్దికాలంలోనే ఆరోగ్యవంతుడైన రోగి 'కోమా' లోకి పోవచ్చు.

### ఒడిదుడుకులు (Complications)

1 రక్తనాళాలు కుంచించుకుపోవడం, రక్తపోటు.

2. నరాలు దెబ్బతిని పాదాలలో కురుపు మొదలయిన కణాలను, ధ్వంసంచేసుకుంటూపోయి, గాయం మానకపోవడం.

3. చర్మం-కొన్ని రకాల చర్మవ్యాధులు, రాచకురుపు.

4 కళ్ల నాళాలు దెబ్బతినడంవలన మసకలు ఎక్కువయి త్వరత్వరగా కళ్ళద్దాలు మార్చాల్సిరావడం.

5. మూత్రకోశం. ఒంటేలులో 'ఇన్‌ఫెక్షన్', 'రీనల్ ఫెయిల్యూర్'

6. స్త్రీలయితే 36, 38 వారాలదశలో గర్భస్థశిశువుకు మృత్యువుపరిపాటి అందువలన 36, 38 వారాలలోపల వైద్యసహాయంతో కాన్పుచేయించుకోవడం మంచిది. ఈ కల్గిన బిడ్డలు చాలలావుగా వున్నా కూడా, నెలలు తక్కువ బిడ్డలుగానే వాళ్లను ట్రీట్ చేయాలి. అసలు మధుమేహం రోగికి వీలైనంతవరకు గర్భంరాకుండా చూడడం మంచిది.

### వైద్యం

వ్యాధి నిర్మూలనం అసాధ్యం. కానీ, దానిని అదుపులో పెట్టుకునే ఉపాయాలయినా మనం వెతకాలి. వైద్యంయొక్క ముఖ్య ఉద్దేశాలు - మధుమేహం తాలూకు బాధలనుండి విముక్తి నివ్వడం, దానివల్ల ఒడిదుడుకులు రాకుండా అడ్డుపడడం.

### వైద్యవిధానాలు

1. తిని ఆహారాన్ని ఎన్నుకోవడం, బరువు తగ్గించుకోవడం.

2. ఇన్సులిన్ రకాన్ని ఎన్నుకోవడం, రక్తంలోని షుగర్‌ని తగ్గించే మందులు (రక్తంలోని షుగర్ శాతాన్ని ఒకహద్దులో పోషించడానికి) వాడడం

3 వ్యాయామం.

4. వ్యాధివల్ల వచ్చే ఒడిదుడుకులను (Complications) సరిదిద్దుకోవడం.

### ఆహారం

రోగియొక్క శరీరతత్వాన్నిబట్టి తినే ఆహారంలో కేలరీస్ (calaries) తగ్గించడంగాని, ఎక్కించడంగాని చేయాలి. తినే ఆహారం ఎప్పుడూ క్రమపద్ధతిలోవుండాలి. పిండి పదార్థాలు చాలవరకు తగ్గించి వాడుకోవాలి. మధుమేహంరోగి అవసరానికంటె ఎక్కువ తినడం ఆరోగ్యదాయకం కాదు బియ్యంలో 70-80 శాతం పిండి పదార్థాలు (షుగర్) వుంటాయి.

బియ్యం: 79%

గోధుమ: 74%

పప్పుదినుసు - 56-60 శాతం.

పాలు- 5%- కాని పాలలో, పళ్ళలో (ఉదా: దావంపప్పు, తిడిపప్పు, వేరుశనగ) క్రొవ్వు పదార్థాలు ఎక్కువ కనుక లావుగావున్నవాళ్ళు వాటిని తగ్గించి తినాలి. శాఖాహారులు ½ లీటరు పాలు రోజుకి వాడుకోవాలి.

మాంసాహారంలో-(చాపలు, మాంసం, గుడ్లు) షుగర్ లేదు. పళ్ళు- అన్నిరకాల పళ్ళలో షుగర్ తక్కువగాని ఎక్కువగాని వుంటుంది.

### తినతగిన పదార్థాలు

మధుమేహరోగి తినతగిన పదార్థాలను ఉదాహరణకు ఇస్తున్నాను-

ఆకుకూరలు- అభ్యంతరం లేకుండా తీసుకోవచ్చు క్యాబేజి, కాలిఫ్లవర్ ఇందులోకే వస్తాయి.

కాయకూరలు- ఎక్కువనీరు కలిగిన పదార్థాలు మంచివి. పచ్చి టొమేటా, వంకాయ, బెండకాయ, దోసకాయ, బీరకాయ, సొరకాయ (అనపకాయ) మొదలగునవి. మునక్కాయ, బీన్స్, చిక్కుడుకూడా నిరభ్యంతరంగా వాడుకోవచ్చు.

గడ్డకూరలు- మితంగా వుండాలి. ఉదా: కందగడ్డ (తియ్య), ఉర్లగడ్డ, చామగడ్డ, గెనుసుగడ్డ.

రూట్స్ (వేళ్ళనుండి వచ్చేవి)- తినరాదు. ఉదా: కేరట్, బీట్‌రూట్.

పప్పులు- పరిమితంగా అన్నితీసుకోవచ్చు.

నూనెలు- 'యనిమల్ ఆయిల్స్' (నెయ్యి, వెన్న, మీగడ) తప్ప అన్ని వెజిటబుల్ ఆయిల్స్ (ఉదా: నువ్వులనూనె) తగ్గించి వాడుకోవచ్చు

పరిమితం- వీలైనంత తక్కువ తగ్గించాలి. రైసులు, గోధుమ - బియ్యం పాత్ర ద్విపరిణతం (ఈ రకంలో పిండి పదార్థాంశాతం తక్కువ) పరిమితమైన మోతాదులో తీసుకోవచ్చు.

మాంసాహారం- అభ్యంతరంలేదు.

పళ్ళు- వీలైనంతవరకు మానేయడం మంచిది.

కాఫీ- పాలుచక్కెర లేకుండా వాడుకోవాలి. చక్కెరకు బదులు శాకరిన్ వాడుకోవచ్చు.

తీపులు (Sweets)- దగ్గరకురానియకూడదు.

మజ్జిగ, పెరుగు- (వెన్న తీసేసి) వాడుకోవచ్చు.

### ఇన్సులిన్

వ్యాధి రకాన్నిబట్టి, తీవ్రతనుబట్టి ఇన్సులిన్ రకాన్ని ఎన్నుకోవాలి. తక్కువ మోతాదుతో మొదలెట్టి ఎక్కువచేసుకుంటూపోవాలి. ఒకరకం పనిచేయకపోతే రెండు రకాలు కలిపి వాడుకోవచ్చు. ఒంటేలులో వున్న 'షుగర్' ని బట్టి 'ఇన్సులిన్ డోస్' నిర్ణయించుకోవడం అంత మంచి పద్ధతి కాదు. ఒంటేలులో షుగర్ రోగిలో ప్రస్తుతపు షుగర్‌ని చూపించదు. రోగిని పరిశీలించి చూచుకుంటూ, డోస్ నిర్ణయించుకోవడం మంచిపద్ధతి. లేదా రక్తంలో షుగర్‌నిబట్టిగాని, ఒంటేలు పోసుకున్న తర్వాత ఒక అరగంటకి పట్టిన ఒంటేలు తనిఖీచేసిగాని నిర్ణయించుకోవచ్చు.

డోస ఎక్కించుకోవాల్సిన అవసరం- 1) బరువు ఎక్కినపుడు 2) ఆహారం ఎక్కువ తీసుకున్నపుడు 3) స్త్రీలయితే గర్భంతో వున్నపుడు 4) జ్వరం, 'ఇన్‌ఫెక్షన్స్' మొదలైనవి.



ఇటీవల నెల్లూరులో ప్రదర్శింపబడిన గ్రిద్దలూరు గోపాలరావుగారి "స్త్రీ" నాటికలో ఒక సన్నివేశం - విలన్ పాత్రధారి వి. కృష్ణారెడ్డి, జీవిత రహస్యాన్ని చెప్తూ అరచేతిలో వైకుంఠం చూపుతుంటే, కమల పాత్రధారిణి పుష్పలత వలలో పడ్డట్లేవుంది!

### ఆహారం, ఇన్సులిన్

ఇన్సులిన్ రోజులో ఒక్కసారి, ఒక్క డోస్‌లో ఇచ్చినపుడు, మధ్యలో కొద్దిగా పిండిపదార్థాలరూపంలో ఏదైనా ఆహారం ఇవ్వాలి. లేకపోతే పూర్తిగా షుగర్ తగ్గిపోయే ప్రమాదంవుంది. ఇన్సులిన్ తీసుకునే రోగికి ఎప్పుడూ ప్రక్కనే ఒక గ్లూకోజ్ పొట్లం వుంచుకునే అలవాటును, దాని అవసరాన్ని నేర్పాలి.

### మధుమేహం మాత్రలు

రక్తంలో షుగర్ మరీ ఎక్కువగా లేనప్పుడు వ్యాధి 40 సం॥ తర్వాతవచ్చిన వాళ్ళకు, వ్యాధి మొదలయి, పదేళ్ళలోపు వాళ్ళకి, వ్యాధి ఇన్సులిన్‌ద్వారా కొంత నెమ్మదించినవాళ్లకు, ఇవి ఉపయోగపడ్తాయి.

ఇవికూడా తక్కువడోస్‌తో మొదలెట్టి ఎక్కువచేయాలి. ఒకటి పనిచేయకపోతే రెండురకాలు కలిపి వాడాలి.

### ఇతర జాగ్రత్తలు

మంచి విశ్రాంతి, మంచి నిద్ర, పొగ త్రాగుట తగ్గించాలి. బిగువుగావుండే చెప్పులు వాడకూడదు. చెప్పులు లేకుండా నడవకూడదు. కాలిగోళ్ల మరీపొట్టిగా కత్తిరించుకో కూడదు. కాలివేళ్ళ మధ్య చర్మంలో ఏదైనా వ్యాధి వ్యాపిస్తే వెంటనే మందు వాడుకోవాలి కార్ డ్రైవింగ్ చేయడం మంచిదికాదు.

మొత్తానికి ఈ వైద్యయుగంలో, మందులవల్ల, వ్యాయామంవల్ల, డాక్టరుసలహాలవల్ల, రోగి జాగ్రత్తవల్ల, మధుమేహం రోగి కూడా, మామూలు ఆరోగ్యవంతుడిలా జీవితాన్ని పూర్తిగా కొనసాగించడానికి ఎంతైనా అవకాశం కన్పిస్తోంది.

---

# బాంగ్లాదేశ్

(4వ పేజీకొరవ)

24 మైళ్ళ భూభాగం పశ్చిమబెంగాలులో వుంది. ఇదే నక్సల్‌బరీప్రాంతం. సిక్కిం మీదుగా చైనా యీ 24 మైళ్ళ భూభాగమును స్వాధీనం చేసుకుంటే బంగ్లాదేశంతో భూసంబంధం దొరుకుతుంది. ఈ పని నేపాల్ నుండికూడా చెయ్యవచ్చును. స్వతంత్ర బంగ్లాభూమి చైనా అధీనభూమి కావడమేకాక- ప్రక్కనున్న అస్సాంలోని నాగా, మిజో తిరుగుబాటు ప్రముఖ్యాలను; పశ్చిమబెంగాలులో నక్సలైట్లను గుర్తించినామని ప్రకటించి యీ రాష్ట్రాలపై దండయాత్ర ప్రారంభించదనే గ్యారంటీఏమిటి? అప్పుడు ఆ రాష్ట్రాలలోనే కాకుండా ఇండియా అంతటా ఉత్పన్నమయ్యే పరిస్థితి ఏమిటి?'' అని నేననేశాను.

మాతోవున్న ఇతర విలేఖరులు విస్తుపోయినట్లున్నా, సోమేంద్రనాథ్‌కు ఈ విషయం ముందే తెలిసివున్నట్లే ''నిజం-నిజం-ఆ పరిస్థితిరాదని చెప్పలేము. ఆ పరిస్థితి ఎప్పుడో ఒకప్పుడు భారతదేశం ఎదుర్కొనకతప్పదేమో. లోతుకెళ్ళిచూస్తే ఇండియాను దిగ్బంధం చెయ్యడంలో చైనా చాలవరకు కృతకృత్యమైందేమో! టిబెట్ పోయింది. దానితో ఉత్తర సరిహద్దు వారిదయిపోయింది. నేపాల్ దాని మిత్రదేశం, బర్మా మనతోవుండలేదు. సిలోన్‌లో బలమైన గొరిల్లా పునాది సృష్టించబడింది. పాకిస్తాన్ పశ్చిమసరిహద్దుగా శత్రుదేశం- ఇక హిందూమహాసముద్రం మనకు మినహా అందరికీ ప్రవేశం వున్నట్లుంది. యీ ప్రమాదంలేదని నేననను. రష్యా- అమెరికాలు కలిసివస్తే- బంగ్లాదేశాన్ని ఇండియా గుర్తించడం వారిస్వాతంత్ర్య రక్షణకేగాక- హిమగిరి దూడలలో భారతదేశానికి ఒక మిత్రదేశం సృష్టించబడుతుంది. మనగుర్తింపును అగ్రదేశాలు గుర్తిస్తే చైనా కలుగజేసుకొనను సాహసించడం కష్టం. నాలు వేల మైళ్ళకు పైబడి రష్యాతో సరిహద్దు వుంది చైనాకు. అది కలుగచేసుకుంటే- చైనా మనమీద చెయ్యి వెయ్యలేదు''- అన్నాడు ఠాగూర్.

''మనకొరకు రష్యా-చైనాలు యుద్ధం చేస్తాయా? పాకిస్తాన్‌కు రష్యాకూడా మిత్రదేశంకదా? అమెరికాకూడా మిత్రదేశమే కదా- అంతేకాకుండా చైనా- అమెరికాలు స్నేహం చెయ్యను ప్రయత్నిస్తున్నాయి. కావున యీ సంఘర్షణలో అమెరికా పాల్గొనడం అనుమానాస్పదంకదా?'' అని విలేఖరులలో ఒకరన్నారు. ''అవునవును. ఇవన్నీ వున్నాయి. చూడవలసి వుంది దీని పరిణామం ఎలా రూపొందనుందో'' అని అతిగంభీరంగా సోమేంద్రనాథ్ అన్నాడు. రెండు గంటలకు పైగా సాగిన యీ సంభాషణను ముగించనో అన్నట్లు గంట ఎనిమిదిన్నర కొట్టింది

ప్రొఫెసర్ అమలాన్‌దత్తా వారం రోజులు బంగ్లాదేశంలో గడిపివచ్చినాడని విన్నాము. అంతర్జాతీయ ప్రసిద్ధి చెందిన ఆర్థిక శాస్త్రజ్ఞుడు, రచయిత, మాజీ రాయిస్టు బహుశాచరిత్ర పర్యటనములవు తూందేమో-అది నెమరువేస్తుంది. ఇదంతా చూస్తుంటే మొత్తం తప్పయిందేమోననిపిస్తుంది'' అంటూ ఆయన సంభాషణ ప్రారంభించాడు. ''భారతదేశం నుండి విడిపోవడానికి మత దురభిమానాన్ని పిడి అమాయక ప్రజల మారణహోమానికి గురిచేసిన మహమ్మదీయమతోన్మాదులు ఇప్పుడు ఇరకాటానపడ్డారు. ఒకే మతస్తులు పోరాడుకుంటున్నారు.'' అన్నాడు అమలాన్‌దత్తా. ''సరేకాని. పాపం ఇది బెంగాలు మహమ్మదీయులు చేసిన నేరమంటారా? పాకిస్తాన్ పుట్టుకే ఒక విచిత్రంకదా? పశ్చిమ పాకిస్తాన్ ఎక్కడ- తూర్పుపాకిస్తాన్ ఎక్కడ? భూసంబంధమా -నీటి సంబంధమా-ఏదీలేని యీ రెండు భాగాలను ఒకదేశం అనడం.......'' అని నిలిపివేశాడు ఒక విదేశ విలేఖరి. ''అవునవును. అధికారతాపత్రయంలోపడిన రాజకీయనాయకులు చాలికిచేసిన ద్రోహం ఇది'' అన్న ప్రొఫెసర్ గొంతుకాస్త ఆవేశంలో పడింది.

''అప్పటికే అలసిపోయి-వృద్ధాప్యంలో పడిన కాంగ్రెసునాయకులు క్రిప్సుమిషన్ సూచనలను ఒప్పుకున్నారు. బహుశా బ్రిటిష్‌ప్రభుత్వం స్వాతంత్ర్యంకోరిన భారతీయులను పగబట్టి పేర్చి చనేమయినా ఇది చేశారేమో తెలియదు కాని-దేశాన్ని చీల్చి వేయడం జరిగింది. అదీ మతప్రాతిపదికపైన. పోనీ దానికైనా మీరన్నట్లు భూసంబంధం-ఇంకే సంబంధమూ లేని రెండు భూభాగాలను కలిపి ఒక దేశ మన్నారు. మతవైరుధ్యం దీనితో అంతమయివుండినా- యీ చీలిదాన్ని జాతి మరచిపోయివుండేది. భారతదేశంలో మహమ్మదీయులేమో అలానే వున్నారు. పాకిస్తాన్‌నుండి హిందువులేమో దిక్కులేక పరుగుతీశారు. మతదేశంగా పాకిస్తాన్ వుండడంమూలాన- అదీ పొరుగుదేశం కావటంమూలాన- భారతదేశంలో మహమ్మదీయులు మరింత మతసౌఖ్యులవుతున్నారు. పాకిస్తాన్‌ను అడ్డం పెట్టుకుని- వారొక ప్రమాదకరమైన మైనారిటీగా తయారవుతున్నారు''- అన్నారు అమలాన్‌దత్తా. ''ఇదంతా ఇట్లా తయారవుతుందని మీ రాజకీయ నాయకులు పూహించలేకపోవడం శోచనీయం'' అనేశారు మరొక విదేశీవిలేఖరి. ''అలా అనకండి. గాంధీజీ- సర్దార్ పటేల్ దేశ విభజనకు వ్యతిరేకులు. గాంధీజీ- ''దేశ ఛిద్రం కన్నా- అంతర్యుద్ధమే మేలు దేశవిభజన లేకుంటే స్వాతంత్ర్యం రాదనుకుంటే-అది స్వాతంత్ర్యం కానేరదు- అట్టాంటి స్వాతంత్ర్యం కన్నా అది లేకున్నామేలే, అని అతి కఠినంగా వాదించినాడని- యీ విషయంపై ఇప్పు దేశస్వాతంత్ర్యంకొరకని బెంగాలీలు ఆత్మబలిదానం చేస్తున్నారో అవకాశిలో హిందూ-ముస్లిం కర్ణాలంలో హతమారిపోయిన శవాలగుట్టల మధ్యనవుండిగా దీక్ష యీ మాటలు చెప్పినట్లు- ఆయన కార్యదర్శి నిర్మల్‌బోస్ రచనల్లో స్పష్టం చేశాడు. కాని ఏమిటిలాభం? అప్పటికే కాంగ్రెసు నాయకత్వం నెహ్రూ చేతుల్లోకి పోయింది. నెహ్రూ అభిప్రాయాలను మీరు చదివేవుంటారు.

''మా పని అయిపోయింది. మేము అలిసిపోయ్యాము. మున్ముందు మనలిత సంవత్సరాలు స్తుంది. ఇఁగ్లీషువారితో గొడవపెట్టుకుని తిరిగి పోరాటాలు-జైళ్ళకు వెళ్లడంలాంటి శ్రమకు సిద్ధంగాలేము'' అని నెహ్రూ చెప్పినట్లు లీనార్డ్‌మోస్లే తన ''బ్రిటిష్-రాజ్ ఆఖరిదినాలు'' అన్నగ్రంథంలో స్పష్టం చేశాడు'' (పేజీ 248) అని ప్రొఫెసర్ ఉదహరించగానే మాలో కొందరు ఆశ్చర్యచకితులయినారు. ''నిజానికి తూర్పు బెంగాల్ మహ్మదీయులు కోరింది పాకిస్తాన్‌లో భాగంగా ప్రత్యేకించమనికాదు. వారికి ప్రత్యేకరాష్ట్రం కావాలని. వారిలో ఉగ్రవాదులు కలకత్తాను కేంద్రనగరంగా చేసి ప్రత్యేక బంగ్లారాష్ట్రం కావాలన్నారు. పాకిస్తాన్ తీర్మానంలో తిన్నా తూర్పు బెంగాలును కలిపినప్పుడు-తూర్పుబెంగాల్ ప్రతినిధులు ఒక సవరణ ప్రతిపాదించారు (1941 లాహోరు సమావేశం)-దాని ప్రకారం పాకిస్తాన్‌లో తూర్పుబెంగాల్ అధినివేశభాగంగావుంటుంది ఇది తిన్నా కూడా అంగీకరించకతప్పలేదు.'' అన్నాడు అమలాన్‌దత్తా. మా సంభాషణ చాలా సేపు సాగింది.

(సశేషం).

# ఇదీ లోకవృత్తం

(3వ పేజీకొరవ)

ముందుకు వచ్చివుంటే, ఇంతటి హత్యా కాండకంటె తక్కువ జరిగేది, తక్షణం తేలికలోనే సమాధానం లభించేవాడు అనే వాదం ఒకటున్నది. ఆ ప్రయోగం ఈసారి ప్రపంచంలో ఎక్కడైనా నిస్సహాయులపై బలవంతులు దౌర్జన్యం చేస్తే, అమలుకు వస్తుందేమో! చెక్ ప్రజల సంస్కరణ వాదులైన నాయకుల పనుపున ఆ ప్రయోగాన్ని కాలవరకుచేసి కృతకృత్యులైనారు. తక్షణంగా దుబ్చెక్ ఉద్యమాన్ని ప్రజల చేత మరపించే యత్నాన్ని ప్రస్తుతం చేస్తున్నారు. ఉత్తరోత్తర దీనివలన దుష్ఫలితా మమేగాని శాశ్వతమైన పరిస్థితి రాబోదు.

అమెరికాలో, లాటిన్ అమెరికాలో, రష్యాలో – రష్యా కనుకూలంగావుండే ఎర్రటి సీమలలో ఒకానొక సమయంలో పైనచెప్పిన ప్రయోగం చేయవలసి రావచ్చును. ఏదైనా, ఎంతమందిదైనా అవసరమైతేగాని జనం దానిని స్వీకరించరు. అవశ్యం అవసరమయ్యే పరిస్థితిలో అవసరాన్ని జనం అనుసరిస్తారు.

ఇక ఈ చర్చను ఇంతటవదిలి, అసలీ ముఠాతత్వం పోయేమార్గాన్ని అన్వేషించక పోతే ప్రపంచంలో జనం ఎద్దేంగా బ్రతకలేరు.

మనం నాగరక ప్రపంచంలో వున్నామా? ఉంటే, సంస్కారంలేని నాగరకతలో వున్నామని సిగ్గుతో చెప్పవలసి వస్తుంది బాంగ్లాదేశ్ పట్ల తమ ప్రభుత్వ మౌనవ్రతాన్ని తీవ్రంగా ఆక్షేపిస్తూ బ్రిటిష్ పత్రికలలో పెద్దవి కొన్ని వ్యాఖ్యానించినవి. బ్రిటిష్ పార్లమెంటులో, ప్రజానీకంలో సంచలనం కలిగింది. అనధికార రీత్యా, రష్యా–అమెరికాలలో కంటె బ్రిటన్ లోనే కదలిక ఎక్కువం చెప్పకతప్పదు. ముఠాతత్వాన్ని బ్రిటిష్ సామ్రాజ్యవాదులు అనుసరిస్తూ వచ్చినా బ్రిటిష్ ప్రజలలో ఎవరో ఒకరు దానిని విరోధిస్తూ వస్తున్నారు. ఈ వారసత్వాన్ని బ్రిటిష్ ప్రజలు కాపాడుతున్నందుకు మనం వారికి ధన్యవాదాలర్పించవలెను.

ఈ ప్రపంచాన్ని ఏ యిజం కదకు జయించినా, కేక యిజముల సహజీవనం ఆక్రమించుకున్నా, సంస్కారం లేనిదావున స్టాలిన్లు పుట్టక మానరు.

• • •

ఇప్పుడా స్టాలిన్ ప్రస్తావన మళ్ళీ రష్యాలో జరుగుతున్నది. అతడి దోషములను వివరిస్తూ, అతడి ఘనకార్యాలను కొన్నిటిని టూకీగా ఉదహరిస్తే ప్రజలు హర్షనాదాలు చేసినారు. చేయక ఏం చేస్తారు? యథానాయకా, తథా ప్రజా! (భాషాప్రవీణులు ఆ వాక్యం వ్యాకరణ యుక్తమైనదో గమనించి, రాజా స్థానంలో నాయకా అని రావడం సరియైన ప్రయోగం కాకపోతే మన్నించెదరు గాక! పాపము శమించుగాక!)

అంతేగాక పూర్వం స్టాలిన్ చర్యలను దుయ్యబట్టిన క్రుషేవ్ కేవలం స్వానుభవాన్నిబట్టి గందరగోళం చేయడం (subjectivism) అవసవ్యమని నాయకులన్నారు. దానిని ప్రజలు మెచ్చుకున్నారు.

ఆ మెప్పుకు అర్థంలేకపోలేదు స్టాలిన్ subjectivism స్వార్థం. ట్రాట్‌స్కీని తరిమికొట్టి, ఖండాంతరాన అతణ్ణి హతమార్చినాడు. కమ్యూనిస్టు ఉద్యమంలో ప్రతిపక్షంగా వ్యవహరించినవారిని అనేక మందిని, దేశానికి అమూల్యమైన సేవ చేయగలవారిని తనకు గిట్టని కారణం చొప్పున యమపురికి వేగం పంపినాడు. అప్పుడూ హర్షించిన రత్యధిక సంఖ్యాకులు- ఆ ఉద్యమానికి చెందినవారు.

ఆ తర్వాత మార్షల్ టిటో తెరగబడితే, అతణ్ణి ధ్వంసం చేస్తానన్నాడు స్టాలిన్. అదిమాత్రం సాధ్యంకాలేదు కాని స్టాలిన్ చర్యలను అసహ్యించుకున్న క్రుషేవ్ తర్వాతివారు చెక్ మార్షల్ టిటో అనదగిన దుబ్చెక్ బృందాన్ని ఏ విధంగా ఆదరించారో లోకమెరుగును.

ఈ శికమకకంతా కారణం కమ్యూనిస్టు ఉద్యమంలో ప్రతిపక్షం వుండరాదన్న పిచ్చిసిద్ధాంతం. కాపిటలిస్టు వ్యవస్థలో పాలించేవారూ ప్రతిపక్షంలో వారూ కాపిటలిజమునే వాంఛిస్తారు; కాపిటలిజమును ఎదిరించేవారు లేబర్ లేక సోషలిస్టుపార్టీలైవుంటారు; స్వేచ్ఛ వుంటుంది గనక కమ్యూనిస్టు పార్టీకూడా వుండవచ్చును; కాని ముఖ్యమైనమాట ఏమిటంటే కాపిటలిజమును కోరేవారే కాపిటలిస్టు దేశాలలో పాలించే పక్షంగా, ప్రతిపక్షంగా వుంటున్నట్టే, కమ్యూనిస్టుపార్టీ పాలించేదేశంలో పాలించే పార్టీతో బాటుగా కమ్యూనిస్టు ప్రతిపక్షంవుంటే తప్పేమిటి?

అటువంటి ప్రతిపక్షానికి అస్కారం వుండివుంటే హంగరీలో తిరుగుబాటు, చెక్‌సీమలో విప్లవం, రుమేనియా ఎదిరింపు, టిటో బావుటా వగైరాలు సంభవించకపోయేవని మా విశ్వాసం.

ఫ్రెంచి విప్లవం తర్వాత ప్రపంచాన్ని ఊగించింది రష్యా విప్లవం. దానివలన అమోఘమైన కార్యసాధన జరిగింది. ఆ తపశ్శర్యకు మా జోహారులు! కాని అంతటితో అది స్తంభించడంతో, ముందడుగు పడడంలేదు.

నిజానికి క్రుషేవ్ Subjectivism స్వార్థం నిందనీయమైనా అతడి లిబరల్ ధోరణి ప్రశంసనీయం. అతడికంటె ముందుకు నడచి, ట్రాట్‌స్కీ మొదలు దుబ్చెక్‌వరకు కమ్యూనిస్టుద్యమంలో విప్లవించిన ప్రతిపక్ష కార్యాగ్రేసరుల చరిత్రలు తమకు గర్వకారణాలుగా కమ్యూనిస్టులందరు చెప్పుతున్న రోజుననే, వారిలో సంస్కారం ప్రవేశించినట్లు లోకం గుర్తిస్తుంది; తమకు హాయిగా వుంటుంది. తికమకలుండవు.

చైనా అనేదేమిటి, మావో అనే మాయ కమ్యూనిస్టు ప్రపంచంలో ఎట్లా పుట్టించింది? అసహనం అనేదొక గొప్ప సుగుణంగా చేసుకుని, లెనిన్ ప్రజ్ఞ లేకపోగా ఆయన ఆ సమయంలో ఇతరులపై విరుచుకపడిన పదజాలాన్ని వట్టిపెట్టి, కమ్యూనిస్టులకు కాపిటలిస్టులతో సహజీవనం తప్పకపోగా, ఆ విజ్ఞానసర్వస్వాన్ని పరస్పరం ధారాళంగా వినియోగించుకుని కమ్యూనిస్టులు ముక్కలు చెక్కలైపోయినారు.

తామే దైవాంశ సంభూతులమనీ, వివేకం, చాతుర్యం అన్నీ తమ సొమ్మేననీ, తమలోపొత్తు లేనివారెవరైనావస్తే వారిని అవలీలగా బుట్టలో వేసుకోవచ్చునని వీరికొక అభిప్రాయంకూడా వున్నది. పూర్వం నెహ్రూ; ఇప్పుడాయన బిడ్డ వీరికి ఈ విషయంలో మంచిపాఠం నేర్పిందారు.

ఇంతకూ చెప్పవచ్చిందేమంటే, లిబరల్ దృక్పథాన్ని అలవర్చుకుని బ్రతికితే, తమకూ ఇతరులకూ జీవనం భారంగా వుండదని కమ్యూనిస్టు పార్టీలు, రాజ్యాలు తెలుసుకోవడం మంచిది.

• • •

చైనా కడకు ఆసత్యాన్ని తెలుసుకుంటున్నది. గంభీరంగా, తన రాజ్యపు వైఖరి మారలేదనీ - వియత్‌నాంలో ఇండో చైనాలో అమెరికన్ దురాక్రమణ తన రాజ్యపు దృష్టిలోనుంచి పోలేదనీ- ఐనప్పటికీ అమెరికాతో సఖ్యం కొంతవరకు ఇతరత్రా కుదిరితే, అందుమూలాన ప్రపంచ సంస్థలో స్థానం దొరికితే ఎందుకైనా మంచిదిగదా అని చైనా ప్రధాని చౌ-ఎన్ లాయ్ అన్నాడు. 16 ఏండ్లుగా ఖండాంతరాన (వార్సానగరంలో) అమెరికన్, చైనా ప్రతినిధులు కలుసుకుంటూనే వున్నారనీ, అప్పుడప్పుడు చర్చలు సాగినా, మళ్ళీ జరుగుతూనే వున్నవనీ, పింగ్‌పాంగ్ ద్వారా సమాధానం కుదరడం కాకతాళీయమనికూడా ఆయన సెలవిచ్చాడు. తైవాన్ సమస్యలో సైతం చైనా దిగజారిందని లోకం భావించకుండావుండేటందుకని, తైవాన్ చైనాలో భాగంగనక దాని విషయం ఇతరులు చెప్పరాదనీ, అవసరమైతే ఏట్టి మార్గాన్నయినా అవలంబించి తైవాన్ను కలిపివేసుకుంటామనికూడా ఆయన పలికినాడు. ఆనుడువులోని శబ్దాలుమాత్రం అంత కటువుగాలేవు.

మేము చైనాను హేళన చేయదలచుకోలేదు. ఇందుమూలంగా అసహనమే జీవనంగా యెంచే మహానుభావులకంతా ఒక పాఠం నేర్పబడుతున్నదని మా మనవి.

అంత సఖ్యాన్ని ప్రదర్శించిన భారతదేశంపై దండెత్తిన చైనా బాంగ్లాదేశ్ ఉద్యమాన్ని అణిచే పాకిస్తాన్ వైపున నిల్వడం ఆశ్చర్యంగాదు. ఈ వేళ చైనా కవసరమైనవి కొన్నిపొత్తులు. అమెరికాతో - పాకిస్తాన్‌తో అవి అవసరం. వాటితో పేచీ వద్దనుకున్నది. ఇది ఉత్తరోత్తర పాక్ క్షేమానికి మంచిదేనా అనే ఆలోచనే పాకిస్తాన్‌కే లేనపుడు మనకెందుకు? కరాచీ ద్వారా తన వ్యాపారం విశేషంగా జరగడానికి చైనా ఏర్పాటు చేసుకున్నది. ఇది ప్రథమ సోపానం. బర్మాతో బాంధవ్యం రూపొందినవిధం, విరిగినవైనం తెలియదా?

అసహనం ఎంతపని చేసిందో చూడండి. విప్లవాన్ని విస్మరింప చేసింది. రాజ్యాన్ని స్వార్థంగా మార్చింది. ప్రజానీతికి బదులు కూటనీతియే ప్రధానమైనది. తోటిరాజ్యం దూరమైపోయింది. దూరపు రాజ్యం దగ్గరవుతున్నది. ఈ విపరీత స్వరూపానికి ఒక్క మావోయే కారకుడు గాడు.

లెనిన్ అనంతరం రంగమార్తాండులని పించుకున్న కమ్యూనిస్టు నాయకులు, కార్యకర్తలు, మన స్వాతంత్ర్యాన్ని పోగొట్టుకున్న ఉత్సాహవంతులు-అందరూ దీనికి కారకులే.

మొత్తం ఉద్యమాన్ని సమీక్షించి కి. శే. తొగ్లియాతివంటి నాయకుడు నూత్న పంథాను చూపగల్గితే రష్యా విప్లవ సాఫల్యం చిరకాలంగా ప్రయోజకారిగా వుంటుంది. లేకుంటే, ఈ ఉద్యమ నిర్మాతల, కార్యకర్తల త్యాగనిరతి, దీక్ష, పట్టుదల అన్నీ బూడిదలో పోసిన పన్నీరవుతవి. ఐతే అంతటి దుష్ఫలితం రాకుండా కాపాడగలవారెవరో, ఎన్నడో కమ్యూనిస్టేతర ఉద్యమంలో నుండి పుట్టుకవస్తారనే భావం మాలో నశించలేదు.

• • •

గమనించారా? అరబ్ రిపబ్లిక్‌లో (కీ. శే. నాజర్ రాజ్యంలో) ఒక ముఖ్యాధికారిని డిస్మిస్‌చేస్తే, అర్డరు మంత్రులు దరిమిలాన రాజీనామా యిచ్చారు. ఇందువల్ల సాదత్ జంకుతాడా? సోవియట్ యూనియన్ చల్లటి చూపుచూస్తే, ఇటువంటివి ఎన్ని అవాంతరాలు వచ్చినా బాధలేదు.

• • •

రవీంద్ర కవిచంద్రుని 110 వ జన్మదినోత్సవం అమెరికాలో వైభవంగా జరిగింది. చైనాలోనూ రవీంద్రుని రచనలపై శ్రద్ధ అధికమైనది. రవీంద్రోత్సవాలు జరుగుతున్నవి. మన నగ్జలైట్లు రవీంద్రుని విగ్రహాన్ని విరగగొడితే, 'మా బంగారు బంగాళం' అనే రవీంద్రగేయం బాంగ్లాదేశ్ విమోచనోద్యమానికి జాతీయ గేయంగా పరిణమించింది.

——

# వారం వారం...

(3వ పేజీకొరవ)

చెప్పినాడు. కాని, నెమ్మదిగా ఆలోచిస్తే, రెండూ సమీపంగా రావడానికి పెద్ద ఆటంకాలేమీలేవు. చరిత్ర చిత్రవిచిత్రమైన వివాహాలను, విరోధాలను కల్పిస్తుంది.

కాగా, అమెరికా- రష్యాలపట్ల రమారమి ఇండికేట్ ధోరణినే జనసంఘం వ్యక్తంచేస్తున్నది. ఆర్థికంగా అది స్వతంత్ర పార్టీ విధానాన్ని పూర్తిగా స్వీకరించలేదు.

బాంగ్లాదేశ్ వుద్యమ ప్రభావం ద్వారా మనదేశంలో ఒక రాజకీయ సంస్కారం కలిగింది ఈ సంస్కారం నిల్చివుంటే, నేటి ఇండికేట్- జనసంఘపు వైరుధ్యం ఎల్లకాలం వుండదు.

శ్రమజీవులవైపుకు అందరు మొగ్గవారే. కాగా, సెక్యులరిజం అనే అనకట్ట వాకటి వున్నదిగనక కల్లోలంరాదనే విశ్వాసం కుదురుతుంది. అటువంటి వాతావరణంలో, కమ్యూనిస్టు లేక స్వతంత్ర కాని పక్షాలన్నీ ఒకవేదికపై రాగలవు. ఆ వేదికకు కమ్యూనిస్టుపార్టీ సందర్భాలను బట్టి దగ్గరగానో దూరంగానో వుంటుంది. స్వతంత్రపార్టీ ప్రతిపక్షంగా వుంటుంది.

మార్క్సిస్టులు – నగ్జలైట్లు ఏమంటారో ఇప్పుడు చెప్పడం కష్టం. ఆ వాతావరణంలో వీరి పలుకుబడి ఎటువంటిదిగా వుంటుందో వూహించలేము.

మా ఈ ఊహాగానాన్ని హేళనచేసే వారుండకపోరు నిజం నిలకడమీద తెలుస్తుంది.

• • •

మన పొందిన సంస్కారంకోసమైనా బాంగ్లాదేశ్ ఉద్యమానికి అన్నివిధాలా మనం సాయపడవలసి వున్నాము. మనం దానికి రుణపడివున్నాము.

మన గాంధీని మళ్ళీ బ్రతికించిన ముజిబుర్ రహమాన్ నడిపిన మహోద్యమం బాంగ్లాదేశ్ వీరోచితపోరాటం.

దీని ప్రాశస్త్యాన్ని ప్రపంచానికి వెల్లడిచేసి, బాంగ్లాదేశ్‌లోని బాధితులకు సాయాన్ని విరివిగా అందించే నిమిత్తం సర్వోదయనాయకుడు ప్రపంచపర్యటనకు పూనుకున్నాడు. ఈ పంక్తులందేలోపల, ఒకదేశంలో దిగివుంటాడు.

అందరికంటే ముందుగా బాంగ్లాదేశ్ విషయమై మనకు తెలియజేసి, రాబోవు ప్రమాదాన్నిగూర్చి హెచ్చరిక జేసినవాడే జయప్రకాశ్! అదిలగాయతు ఇప్పటివరకు అహర్నిశం బాంగ్లాదేశ్ విమోచనోద్యమానికి సాయంజేయడానికే ఆయన కృషి జేస్తున్నాడు.

ఆచార్య వినోబాభావే ఆశీర్వాదాలందుకుని పయనమైన జయప్రకాశ్ పూనిక నెరవేరుగాక!

• • •

ఇది విన్నారా? జీవితభీమా లోగానే సర్కార్ పరమైపోయిందిగదా! ఇప్పుడు సరుకుల భీమా, ఆస్తిపాస్తుల భీమా కూడా సర్కార్ వశమైపోయింది. బ్యాంకులు చాలవరకు సర్కార్ పరమైపోయినవి. ప్రజల ద్రవ్యరాశిమీద ప్రభుత్వపు కంట్రోల్ అత్యధికమైనది. అందువలన దానిని పరిపాలించే బాధ్యత ఎక్కువైనది. కావున ప్రభుత్వాన్ని నడపడానికి వెంగళాయిలను పంపకూడదు. దూర్తులను పంపగూడదు. ప్రజాసేవాతత్పరులను, స్వార్థం చాలతక్కువగా వుండేవారిని పంపవలెను. ఇటీవల ఒక పత్రికలో ఒకరు రాజకీయాలలో పాల్గొనేవారికి ఒకవిధమైన శిక్షణ యివ్వడం అవసరమని సూచించారు. ఇది చాల అవసరమని తోస్తుంది. పరిపాలించే పార్టీలో సరియైన మార్పుకూడా రావలసి వున్నది.

• • •

భారత ప్రభుత్వం, సోవియట్ యూనియన్ ఒక సాంస్కృతిక ఒప్పందం చేసుకున్నవి. ఇండో సోవియట్ కల్చరల్ సొసైటీ (Iscus) అధ్యక్షురాలు అరుణ అసఫాలీ దీనిని ప్రశంసించింది. భారతీయ సంస్కృతిని గూర్చిన సభలు, వుత్సవాలు రష్యాలో జరుగుతవి. మన ఫిల్మ్‌పరిశ్రమ ద్వారా ద్యోతకమైన మన సంస్కృతిగూడా అక్కడ ప్రదర్శింపబడుతుంది. రష్యావిప్లవ 54 వ వార్షికోత్సవ సందర్భంలో రాబోవు అక్టోబర్‌లో ఒక నెలరోజులు భారత-రష్యా ప్రజల మైత్రికి చిహ్నంగా ఈ దేశంలో ప్రదర్శనాలుంటవి. ఈ రెండు ఏర్పాట్లలోనూ మనవైపునుంచి చాలాజాగ్రత్త అవసరం. మన సంస్కృతిని వర్ణించేవారిని ఏరుకోవడంలో మెళకువ కావలసియున్నది. వారి విప్లవ గాథలను మన ప్రజలకు చెప్పేటప్పుడు, చెప్పే తీరులో వుంటుంది విశేషం. అందువలన ఈ సాంస్కృతిక కార్యక్రమాలను జాగరూకులమై నడిపించుకోలేకపోతే, కొన్ని చిక్కులు రాగలవు మన ప్రభుత్వానికిగల సాంస్కృతిక సలహాదారులు నేర్పరులై వుంటారని ఆశింతాం.

ఉదా: రష్యన్ టాల్‌స్టాయ్, ఇండియన్ గాంధీజీలనుగూర్చి ఈ యీ దేశాలలో ఎంతసేపుచెప్పినా బాధలేదు. కాని రష్యా విప్లవనాయకుడైన లెనిన్, భారతస్వరాజ్య సంగ్రామ సంచాలకుడైన గాంధీజీ- ఆయా దేశాలలో ఆ మహానుభావుల చరిత్రలు విశదీకరించబడేటప్పటికి, ప్రజలపై ఎటువంటి ప్రభావం పడుతుందో చెప్పలేము. విశదీకరణ ఎవరికీ బాధకలిగించని విధంగా వుంటుందా? ఇవన్నీ సమస్యలు.

——


రస్టన్ ఆయిల్ ఇంజన్

అమ్మబడును

24—26 H. P.

కండిషన్‌లో వుండి రైసుమిల్లుకు పని చేయుచున్నది

— వివరములకు —

సి. వి. శేషారెడ్డి,

మదమనూరు.



కోవూరు డి॥ ము॥ కోర్టులో

E. P. No. 105 of 1970

Ses. No. 446 of 1966

Sub-Court Nellore.

గంగుల సుబ్బారెడ్డి —డి. హో.

పట్టా దేవదానం —జె. డి. ఆర్.

ఈ డిక్రీ బాకీకిగా కోవూరు తాలూకా వవ్వేరుగ్రామంలోని నెం 282 రు పట్టా సర్వే నెం 848H రు యం 0-36 ట్లులో జె. డి. లకు హక్కుగల యం 0-12 ట్లు 0-049 హెక్టారులు భూమి 31-5-71 తేదిన పై కోర్టువద్ద వేలం వేయబడును. డి. హో. క్రయం రూ. 500.

—జె. సుబ్బరామయ్య, అడ్వకేటు.



పసిరికలు-

-కామెర్లు

భయపడపనిలేదు

డాక్టర్ సి. రామయ్యంగార్

రంగనాయకులపేట – నెల్లూరు.

# పల్లెలవార్తావళి

(5వ పేజీకొరవ)

కడుతాం అని. ఆ వ్యక్తి పోలీస్ రక్షణ తీసుకుంటున్నట్లు తెలుస్తున్నది. ఇతను ఒక హాస్టలు మేనేజరు; ఒక స్కూలు కూడా నడుపుతున్నట్లుంది; గ్రామంలో అసూయ వల్లనో దేనివల్లనో వ్యతిరేకత మాత్రం తీవ్రంగానే వున్నట్లుంది. ఇతనికి నక్సలైట్ల నుండి జాబు వచ్చిందనే సంగతి తెలిసిన సమయంలో, ఒక స్థానిక పత్రికలో ఒక వార్త చదువుతుండినాడు ఈ విలేఖరి. నెల్లూరుతాలూకా వరకవిపూడినుండి విద్యా సంస్థలకు, హాస్టళ్ళకు సంబంధించిన అనేక తీవ్రమైన ఆరోపణలతో ఇంగ్లీషులో టైపు చేసిన ఆరుపేజీల సంతకంలేని వుత్తరం ఒకటి తమ కార్యాలయానికి చేరినట్లు వ్రాయబడింది. నక్సలైట్ల బెదరింపు జాబు వచ్చినట్లు చెప్పబడుతున్నది కూడా ఈ వ్యక్తికే. ఈ రెండిటినీ సమన్వయించుకొని వూహించుకుంటే, అది నిజంగా నక్సలైట్లు వ్రాసిన వుత్తరమేనా అనే అనుమానం కలుగుతున్నది. పత్రికకు సంతకం లేకుండా ఆరోపణల పత్రాన్ని పంపినట్లే, నక్సలైట్ల పేరులో ఈ నక్సలైట్ల జాబుమాత్రం ఎందుకు పోయివుండకూడదు అని అనుకోవలసి వస్తున్నది. ఈ సంవత్సరం జనవరి మొదట్లో ననుకుంటాను నెల్లూరుకు ఐదు మైళ్ళ దూరంలోవున్న కాకుపల్లిలో ఒక రైతుకు నక్సలైట్ల పేరుతో ఒక జాబువచ్చింది ఒకమిత్రుడు దాన్ని ఈ విలేఖరికి చూపించాడు. ఫలానిరోజు ఫలానిచోటుకు ఇంత మొత్తం తీసుకొనివచ్చి యిస్తే సరేవుంది, లేకుంటే నిన్ను చంపేస్తాం అనే బెదరింపు అందులోవుంది. దాన్ని చూడిన వెంటనే అది నక్సలైట్లు వ్రాసిందికాదని స్ఫురించింది. అందులో ఆ వ్యక్తి భూస్వామి కాదు, ధనస్వామికాదు- నక్సలైట్ల దృష్టి పడవలసిన వ్యక్తికాదు. అందువల్లనే అప్పుడు కాకుపల్లి జాబుకాని, ఇప్పుడు వరకవిపూడి జాబుకాని నక్సలైట్ల పేరుతో గిట్టనివారు వ్రాసినవా అనుకోవలసి వస్తున్నది.

కాబట్టి నక్సలైట్ల పేరుతోవచ్చే జాబులకు ఇప్పుడు వేరే అర్థాలు చెప్పుకోవాలేమోనని పిస్తుంది ఇవి నక్సలైట్ల పేరుతో వ్రాయబడేవైనా; అన్నిటిని కేవలం వ్యక్తిగత కారణాలతో, ఈర్ష్యాసూయలతో, పార్టీ కక్షలతో వ్రాయబడేవాటిక్రింద పరిగణించడానికి లేదేమోననికూడా అనిపిస్తుంది మామూలు మార్గాన చక్కబరచడం సాధ్యం కాని సందర్భాలలో నక్సలైట్ల బెదరింపు ప్రయోగింపబడుతున్నదా అనిపిస్తుంది. అవినీతి, అక్రమం, అన్యాయం వున్నచోట్ల, ప్రత్యక్షంగా ఎదుర్కొనలేక, బహిరంగంగా చెప్పలేక - ఇటువంటి బెదరింపు మార్గం అనుసరింపబడుతున్నదా అనిపిస్తుంది. అసలు నక్సలైట్లు రాజకీయోద్యమంగా హత్యలు దోపిళ్లను చేపడితే; ఈ నకిలీ నక్సలైట్లు సాంఘిక నైతిక పరివర్తనకు శాంతియుతమైన దొంగ బెదరింపుజాబుల మార్గాన్ని అనుసరిస్తున్నట్లుంది. ఆఖరుకు నక్సలైట్ అనేమాట ప్రతిపక్షులకు సింహస్వప్నంగా తయారైంది. ఇది బాగనేవుంది కాని; పులికథలాగా ఈ నక్సలైట్ దొంగ జాబుల కథ కూడా వ్రాయబడినవారికే కాకుండా, వ్రాసినవారికికూడా ఒక్కొక్కప్పుడు ప్రాణానికిరావచ్చు. అది గమనించండి!

## కోట చార్జిషీటు

గూడూరు తాలూకాలోని అధికార కాంగ్రెస్ పక్షంమీద (అంటే ఎం.ఎల్.ఎ. శ్రీ వేమారెడ్డి రామచంద్రారెడ్డి వగైరాల మీదన్నమాట) కోటసమితి అధ్యక్షుడు శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి పత్రికాముఖంగా ఈ క్రింది చార్జిషీటు దాఖలుచేసుకుంటున్నారు-

1) ఊరగొండ, రామిరెడ్డి చెరువులలో హరిజనులు, గిరిజనులు దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలడిగితే, రివిన్యూవాళ్లు పి డబ్ల్యు డి. వాళ్ల అభ్యంతరం కోరారు కానీ పి డబ్ల్యు డి లో ఆ కాగితం పైకిరాకుండా అధికారకాంగ్రెస్ వారు తొక్కిపెట్టించారు ఈ విషయం పూర్వాపు అన్నింటిని ఆ జనీరు గ్రామస్తుల ముందే చెప్పావున్నాడు. 2) విశ్వనాథపురం అగ్రహారం గిరిజనులకు ఇండ్ల స్థలాలు మంజూరుకాకుండా స్టే తెచ్చారు. 3) కోట పేదలు డొంక పొరంబోకుకు దరఖాస్తులు పెట్టుకోగా స్టే తెచ్చారు. 4) చేడెమాలకు విద్యుచ్ఛక్తి రాకుండా దిబ్బా వనుల జరిగాయి. 5) ముట్టెంబాక కాల్వపని జరక్కుండా స్టే తెచ్చారు; స్టే తొలగించుకున్నాం; కాని పనిమాత్రం ప్రారంభంకాలేదు. 6) కొండాపురం, కాశీపురం కాల్వపనులకూడా స్టే తొలగినా ప్రారంభంకాలేదు 7) దుగరాజుపట్నం కాల్వ పని మధ్యలో నిల్చిపోయబడింది 8) అంకులపాటూరు హరిజనులు చెర్లోతుంగ కోసుకోకుండా మలగొట్టారు. 9) పెన్నక్కి చెరువులోతుంగ, పేదసేకరణకు పల్లిపేడు ప గాయతికి యిచ్చిన లీజు పత్రమును అమలు జరపకుండా చేశారు. 10) మద్దాళి హరిజనుల ఇళ్ల స్థలాలకు స్టే ప్రయత్నం జరిగిందికాని, స్టే రాలేదు 11) బల్లవోలు హరిజనుల పట్టాలు స్టేతో ఆగిపోయాయి 12) వల్లవర్తి, పొన్నవోలు, కొత్తపట్నం, మోమిడి బర్లు, పట్టాలకు సంబంధించి కటుపడి అడ్డంకులే కల్పించుకొన్నాం.

ఇవి శ్రీనివాసులురెడ్డిగారి ఆరోపణలు. గూడూరు తాలూకా రాజకీయాలు చాల సుస్పష్టంగా తయారయ్యాయి. ప్రతిపని గ్రూపు రాజకీయాల దృష్టితోనే జరుగుతున్నది. మంచిపని చేయడానికి అదేదృష్టి, మంచిపనిని చెడగొట్టడానికీ అదేదృష్టి! ఇతరచోట్లలాగే కాకుండ ఇక్కడ రెండే రెండు గ్రూపులు; పార్టీలు కేవలం ముసుగులు మాత్రమే. వూరవూర, వీధివీధిన రెండు వర్గాలమధ్య పోరాటమే ప్రజలూ రెండుగానే చీలిపోయివున్నారు. అందువల్లనే శీనయ్య ఆరోపణలు చేస్తున్నారంటే, అనాసక్తంగా ప్రకటించదంతప్ప, అభిప్రాయం వెలిబుచ్చలేకున్నాము. ఈ ఆరోపణలోని సత్యాసత్యాలను ఆయా గ్రామస్తులే గ్రహించాలి. అయితే ఒక్క యథార్థాన్నిమాత్రం గుర్తించక తప్పదు. చంద్రశేఖరరెడ్డిగారి అధికారం ఆ ప్రాంత సర్వతోముఖాభివృద్ధికి ఎంతగానో దోహదం చేసిందని; ఎం. ఎల్. ఎ. గా రామచంద్రారెడ్డి గారి శక్తియుక్తులు పూర్తిగా వర్గపోరాటానికి వినియోగపడుతున్నాయని ప్రాయం ఆ ప్రాంతీయుల్లో వుంది.

### ఎవరీ పిల్లవాడు?

పేరు వెంకటేశ్వర్లు; 7, 8 ఏళ్ళ వయస్సు వుంటుంది; ఎరగావుంటాడు; 3 అ 6 అం. ఎత్తు; చిరిగిన కాకీ క్కరు, తెల్లచొక్కా వేసుకొనివున్నాడు తమది ప్యాడ్లుటూరట; తనతండ్రి చెమ్ముడువారు సుబ్రహ్మణ్యం లారీ డ్రైవరని; తనతండ్రితో పాటు లారీలోవచ్చి రాజుపాలెం సత్రం వద్ద దిగానని, తర్వాత తన తండ్రి కనుపించలేదని, దొంతుకూరు బస్సు కనబడితే ఎక్కివచ్చానని ఆ పిల్లవాడు చెప్తాడట. ఆ పిల్లవాడు ఇప్పుడు దొంతుకూరులో (కోవూరుతాలూకా) శ్రీ బిరుదవోలు కృష్ణారెడ్డి ఇంట్లో వున్నాడు. వాళ్ళ తల్లిదండ్రులు వచ్చి తీసుకపోవచ్చునని కృష్ణారెడ్డి తెల్పుతున్నారు.

### కందుకూరు సమావేశం

కందుకూరు డివిజన్ ఆర్. ఎం. పి. లు, మెడికల్ ఆఫీసర్ల సంయుక్త సమావేశం 2 తేదీ శ్రీ ఆర్. నరహరిరావు అధ్యక్షతన జరిగింది సంతనూతలపాడునుండి ఎ. పార్థసారథిరావు, ఊతముక్కలనుండి శ్రీ ఎస్. ఎ. సుభ్కార్ గారలుకూడావచ్చి పాల్గొన్నారు. తమ సంఘాన్ని పంచాయతీరాజ్ మెడికల్ ఆఫీసర్ల అసోసియేషన్ ఒంగోలు బ్రాంచికి అనుబంధం గావిస్తూ; డాక్టర్లకు, మంత్రసానులకు మంజూరు చేయబడిన సబ్సిడీని ప్రభుత్వ స్వతమంగా ఎ.పి.పి.,ఆర్.ఎమ్.లు ద్వారా ఇవ్వవలసిందని; పెంచబడిన వేతనాలు అమలు జరిపించవలసిందని; తీర్మానించబడింది. సర్వీస్ రెగులరైజేషన్, ప్రాంతీయుడుకు ప్రెగైరాలకు సంబంధించికూడా మరో తీర్మానం గావించబడింది.

### అవి - యివి

● సీతారాంపురం బదిలీ అయిన దుత్తలూరు పోస్టుమాస్టరు బి రామరెడ్డి గారికి నరవాడ పోస్టల్ సిబ్బంది వీడ్కోలు సన్మానం జరిపింది రామరెడ్డి గారు తన సహోద్యోగులతోను, ప్రజలతోను అన్యోన్యంగావుండి అభిమానాన్ని సంపాదించుకున్నవారు.

● నరవాడలో వులవర్తివారి ఎల్లమ్మ కొలుపు 15 ఏళ్ల క్రితం జరిగిందట మళ్లీ జూన్ 4 తేదీ జరుపబోతున్నారు ఇక్కడి వారికి ఇది బ్రహ్మాండమైన వేడుక.

● సూళ్లూరుపేటలో నగరమాతరాహోత్సవాలను శ్రీ కాళంగి రాజగోపాల్ బ్రహ్మాండంగా జరిపించారని, లక్షలాదిగా భక్తులొచ్చారని, వచ్చినవారికి వైద్య సదుపాయంతోసహా అన్ని సౌకర్యాలు కల్గింపబడినవని ఒకరుప్రశంసిస్తూ వ్రాస్తున్నారు.

● కావలి ఫ్రెండ్స్ అసోసియేషన్ వారు బంగ్లాదేశ్ నిధికి రూ850లు వసూలు చేసి పంపారట. ప్రశంసనీయమైన కృషిది.

# కూనిరాగాలు

(5వ పేజీకొరవ)

నిందించి లాభంలేదు; మా నిర్వ్యాపారతను ఆధారంచేసుకుని దేశంలో లక్షల కోట్ల వ్యాపారం జరుగుతున్నది. అది గమనించక పోతే ఎట్లా చెప్పండి?- అన్నాడొకాయన.

శతకోటి వితండవాదాలలో ఇదొకటి. వీళ్ళతో చర్చలకుదిగడం వృథాయాసం గాక మరొకటికాదు.

ఇంకొకాయనన్నాడుగదా- నెల్లూరులో పల్లిగా ఇన్నిక్లబ్బులుండగా మీకు మార్లక్లబ్బే కనపడ్డదా? నెల్లూరు (ఆఫీసర్స్) క్లబ్బు మాటేమిటి? వాళ్ళ తరఫునకూడా వొక అధునాతనమైన 'బార్' పెట్టబోతున్నారట కదా? వాటిజోలి మీకక్కర్లేదా?-అన్నాడు.

ఎందుకులేదు? ఇవి దగ్గరలో, నగరం నడిబొడ్డున వుందికాబట్టి ముందు దీన్ని గూర్చిన 'సెక్రెటు' విప్పదాం, తర్వాత దానిసంగతి చూద్దాం- అన్నాను అయినా నాగరికమైనపేరుతో నిఖార్సయిన నిర్వ్యాపారతకు కేంద్రంగావుంటూ రోజుకిరవై నాలుగ్గంటలూ రమ్మీలో లురైవుండే క్లబ్బుల్లో ఇది ముఖ్యమైందేగదా.

మొన్నవారం చెప్తానన్న అసలు విషయం- 'నెల్లూరు రీడింగురూము అండ్ మెక్లీన్స్ లైబ్రరీ' అనే పేర పిలవబడుతూ నేడు పచ్చి భూతల జూదగృహంగా వున్న ఈ మెక్లీన్స్ క్లబ్బుకున్న 'రిచ్ హిస్టరీ'గూర్చి కొంత ఈ వారం బాకీపడి వున్నాను. అయినా ఈ రోజుల్లో ఈ పాత చరిత్ర చింతకాయపచ్చడి ఎవరిక్కావాలి?

1863 నవంబరు 2 తేదిన ఈ 'నెల్లూరు రీడింగురూము- లైబ్రరీ' స్థాపించబడినట్లు నెలవారీచందాలమూలంగా నెలకు ఆదాయం 18 రూపాయలు వస్తుండినట్లు, మొత్తం 114 మంది అందులో సభ్యులుగా వుండినట్లు, అప్పటికింకా ఈ సంస్థ రిజిష్టరు కానట్లు 1873 లో అచ్చయిన బాస్వెల్ గారి 'నెల్లూరుజిల్లా మాన్యువల్' లో అచ్చయివున్న వొక దాఖలావుంది.

నెల్లూరులో పనిచేస్తుండిన యూరోపియన్ ఆఫీసర్ల చేత ప్రారంభింపబడిన మొదటి రీడింగురూము- లైబ్రరీ బహుశా ఇదే అయివుండవచ్చు. నెల్లూరు రీడింగ్ రూము-లైబ్రరీగా వుంటుండినది, 'నెల్లూరు రీడింగ్‌రూము అండ్ మెక్లీన్స్ లైబ్రరీ' అనే పేరు ఎప్పుడేర్పడినట్లో? ఈ మెక్లీన్ అనే ఆయన ఎవరు? లైబ్రరీకి ఆయనపేరెందుకు పెట్టాల్సివచ్చింది?

సి. డి. మెక్లీన్ అనే ఆయన 1887 మార్చి 30 నుండి 1888 ఏప్రెల్ 16 తేది దాకా, 1888 జులై 5 నుండి 1891 డిసెంబరు 1 తేది దాకా, మళ్ళీ 1893 మార్చి 7 తేది నుండి 1894 ఫిబ్రవరి 13 తేదులమధ్య కాలాల్లో నెల్లూరు కలెక్టరుగా పనిచేశారు అంటే ఈ మెక్లీన్ నెల్లూరు కలెక్టరుగావున్న హయాంలో ఈ రీడింగురూముకు ఎక్కువగా పుస్తకాలు బీరువాలు దానమిచ్చిపోయినందువల్ల లైబ్రరీకి ఆయనపేరు పెట్టి వుంటారేమో.

ఈ నెల్లూరు రీడింగురూము మొదట్లో చాలా ఖాళారిస్థాలను ఎదుర్కోవల్సి వచ్చినట్లున్నది.

1934 జులై 5 తేది 'సుబోధిని' పత్రికలో వి. ఆర్. హైస్కూలు సంస్థాపకులు కీ. శే. సుంకు నారాయణస్వామి శెట్టిగార్నిగూర్చి 'కొందరు నెల్లూరు గొప్పవారు' సీరీస్‌క్రింద కీ. శే. ఒంగోలు వెంకటరంగయ్యగారు వొక బృహద్వ్యాసంవ్రాస్తూ ఇట్లన్నారు :

"1864 లో డైక్సుదొరగారు కలెక్టరుగా నుండగా స్థాపింపబడిన నెల్లూరు రీడింగురూము కాలవశమున క్షీణదశను పొంది కట్టడము మాత్రము నామావశిష్టమై వుండినది. నారాయణస్వామిశెట్టిగారు ప్లీడరుగా నుండగా దీనినుద్ధరించి వృద్ధింపజేసిరి. రీడింగురూమువారికిని వారి శాశ్వతస్మరణ మవశ్య కర్తవ్యము." అని పేర్కొని వున్నారు. నారాయణస్వామిగారు 1878 నుండి 1888 వరకు దాదాపుతొమ్మిదేండ్లు నెల్లూర్లో ప్లీడరుగావుండి ఖ్యాతిగడించారు. ఆ రోజుల్లో రెండుగుర్రాల బండిపెట్టుకుని దర్పంగా రాజఠీవితో వెలిగిపోతుండేవారట శెట్టిగారు.

అంటే ఇక్కడ మనం గమనించాల్సిన అంశం- 1863 నవంబర్లో స్థాపింపబడిన ఈ రీడింగురూము 15 ఏళ్లు గడిచిందో లేదో అంతలోనే మూలబడివుంటే శెట్టిగారు శ్రద్ధతీసుకుని దీన్ని పునరుద్ధరింపవల్సి వచ్చిందన్నమాట.

ఈ వాక్యాలనుబట్టి మనకు దొరికిన 'క్లూ' ఏమిటంటే ఈ రీడింగురూము డైక్స్ దొర కలెక్టరుగా వున్నపుడు స్థాపింపబడిందన్నమాట. జె. డబ్ల్యు. వి. డైక్స్ నెల్లూరు కలెక్టరుగా పనిచేసిన కాలాలివి: 1859 అక్టోబరు 27 నుండి 1862 మే9తేది వరకు, 1862 అగస్టు 26 తేదినుండి 1866 అగస్టు 26 దాకా, 1866 డిసెంబరు 1 తేది నుండి 1867 మార్చి 7 తేది దాకా, 1868 నవంబరు 3 తేదినుండి 1869 జూన్ ప్రారంభం దాకా ఆయాసమయాల్లో డైక్స్ దొరగారు నెల్లూరు కలెక్టరుగా పనిచేశారు 1863 నవంబరు 2 తేదిన ఈ నెల్లూరు రీడింగు రూము-లైబ్రరీ స్థాపింపబడినప్పుడు డైక్స్ గారే కలెక్టరుగా వున్నారు.

ఈ రీడింగురూము చరిత్రకు సంబంధించిన మరికొన్ని అస్త్రికలను నెల్లూరు పర్మనెంట్ ఫండాఫీసువారి పాత ఫైళ్లలో నుండి పీకుకోవల్సివచ్చింది నెల్లూరులో వుంటూ రాష్ట్రాంతర, ఖండాంతర, ఖ్యాతి నార్జించిన మహా విద్వాంసులు స్వర్గీయ వేదం వెంకటాచలయ్యర్ ఈ రీడింగు రూము కార్యదర్శిగా వున్నపుడు రీడింగు రూము అవరణానికి దక్షిణ - పడమర దిక్కుల్లో ప్రహరీగోడ కట్టడి, చెయిన్-గేటు వగైరాలు నిర్మించేందుకు 500 రూపాయలు అప్పుకోరుతూ ఫండాఫీసు వారికి 1915 డిసెంబరు 1 తేదిన వొక అప్పు దరఖాస్తు పెట్టుకొన్నారు.

ఆ సదరు దరఖాస్తులో ఈ సంస్థను గూర్చిన చరిత్ర సంక్షిప్తంగా ఇట్లా పేర్కొనివున్నారు : "ఈ రీడింగురూము వుంటున్నపొలం సాగుబడిభూమిగా వుంటూ వుండి 1864 సంవత్సరం ఆ భూమిని అప్పట్లో ఈ సొసైటీ అధికారిగానుండే మిస్టర్ జె. డబ్ల్యు. వి డైక్స్ దొరగారు కొనుగోలుచేసి 1864-65 సంవత్సరంలో బిల్డింగు కట్టించినారు. అప్పుడు లోకుల వల్ల అనగా మెంబర్లవల్ల సుమారు వెయ్యి రూపాయలున్నూ, సర్కారువారి గ్రాంటు సుమారు వెయ్యిరూపాయలున్నూ పొంది కట్టించినారు. 1868 సంవత్సరం యీ కోరకు 20 సంవత్సరములు రివిన్యూ అద్దెన్ను కట్టినందున యినాముగా వార్సినారు ఇప్పటికి 48 సంవత్సరములకు పైగా యీ సొసైటీవారి హక్కు అనుభవములో వున్నది."- అని పేర్కొని వున్నారు. 22-2-1911 లో రిజిష్టరైనట్లు వున్నది. ప్రథమంలో కోరువట్టాగా వుండి 1868 లో యినాముగా గవర్నమెంటువారిచ్చిన వల్ల దారి అయిన 1 ఎకరం 18 సెంట్లలో మూడుతట్లు పరంజాలతో సుమారు 38 అంకణములు కట్టుబడి, అంతా పెంకు సామాను, లోపలకడపరాళ్ల- అని బాయి తాకట్టు పెట్టుకున్న స్థలాన్ని కట్టుబడిని వర్ణించుకుని వున్నారు.

1913 లో వొకసారి, 1915 లో మరొకసారి, 1921 లో మరొకసారి ఫండాఫీసులో అప్పులు తెచ్చుకుని వున్నారు. మెంబర్లవల్ల మొదటినెలకు 90 రూపాయలు, ఆ తర్వాత 100 రూపాయలు, ఆ తర్వాత 160 రూపాయలు చందాలమూలకంగా వస్తున్నట్లు పేర్కొనివున్నారు. 1913 లో మున్సిపల్ బాక్సులు ఏమీలేవని పేర్కొనగా, తర్వాత 1915 లో మున్సిపల్ పన్ను సంవత్సరానికి 18 రూపాయలని, 1921 అక్టోబరులో వైరవరసుబ్బారావు కార్యదర్శిగా వున్నపుడు పెట్టుకున్న దరఖాస్తులో మున్సిపల్ పన్ను సంవత్సరానికి 50 రూపాయలని పేర్కొన్నారు. ఇప్పుడెంతపన్ను చెల్లిస్తున్నారో ఆ భగవంతుడికే తెలియాలి. 1921 లో పెట్టుకున్న అప్పుదరఖాస్తులో- బిలియర్డ్ టేబుల్ కుషన్స్ అమర్చుకోవడం వగైరా ఖర్చులకోసమని- 700 రూపాయలు అప్పుపెట్టుకున్నారు.

ఇప్పుడు ఈ 'పేకాట క్లబ్బు' గా తయారైనతర్వాత ఏ పరిస్థితిలోవుందో కానీ ఈ కొన్‌కిస్కా మొత్తాలకు వొకప్పుడు అప్పుకు పోవల్సిన స్థితిలేదు తనే స్వయంగా వేలు వేలరూపాయలు దానంగా ఇచ్చు పెట్టుకోగలిగే స్థితిలో వచ్చింది.

1885 ఆగస్టులోని జి. ఓ. 1810 ప్రకారం కలెక్టరు ఈ సంస్థకు పర్యవసానికారిగా వుండదుందేకాని 1913 ఫిబ్రవరి 24 తేది వచ్చిన జి. ఓ. 519 ప్రకారం కలెక్టరు సర్వాధికారత్వం రద్దయిపోయి ప్రయివేటు వ్యక్తులకు సంక్రమించింది.

ఇప్పుడా బిలియర్డ్స్ టేబుల్స్ అంతర్థానమైపోయాయి, మట్టూరా బీరువాల్లో [illegible] విలువైన పుస్తకాలన్నీ [illegible] లేకుండా పోయ్యాయి. పుస్తకాలన్నీ ఆ గట్లో ఇప్పుడు కొట్టుమిట్టాడుతున్నారు మెక్లీన్స్ క్లబ్బుసోదరులు!

## ఎన్. సి. జవాబు

(మొదటిపేజీకొరవ)

సభ్యుడు శ్రీ కోసూరు శ్రీనివాసులురెడ్డి గెలిచినప్పుడు, సివిల్ సప్లయిస్ మంత్రి శ్రీ మున్సిపల్ లాంటా వి వ వి, వారికి మూడు కోల్డ్ స్టోరేజ్ సదుపాయాలు, ఉపాధ్యక్ష పదవి యిచ్చి, తన మనిషిగా చెప్పిచేసుకొని. శ్రీనివాసులరెడ్డిని ఓడించడం జరిగింది ఈ విషయాన్ని గ్రాంతపూర్వకంగా మీ దృష్టికి తెచ్చాము. మీరు కిమ్మనలేదు.

వ్యస్తుత జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ మేనకూరు గోపాలకృష్ణారెడ్డి జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుడుగా వుండినారు. అప్పట్లో ఆయన పాతకాంగ్రెస్‌లో చేరిపోయినందువల్ల; నెల్లూరు, అనంతపూరు జిల్లాకాంగ్రెస్ ప్రెసిడెంట్లను కాంగ్రెస్‌నుండి తొలగిస్తు తీర్మానించారు. కాని ఆయనకే టిక్కెటుయిచ్చి జిల్లాపరిషత్తు చేర్మన్ చేశారు శ్రీ బెజవాడ రెడ్డి. వైస్ చేర్మన్‌గా, జిల్లా జన సంఘం అధ్యక్షుడైన పర్వధామరెడ్డిగారిని బలపరచి గెలిపించారు శ్రీ అనం సంజీవరెడ్డి. దీనిని మీరు ఏమిచేయగలిగారు? జన సంఘం అభ్యర్థిని వైస్‌ఛేర్మన్‌ను చేసిన విషయం ఎ ఐ సి సి లో చర్చకు వచ్చినప్పుడు, మిమ్ములను వివరం అడిగినట్లు కొన్ని పత్రికలలో చదివాము ఇక రా మను శాక్షి వ ట్టి, నిజాయితీగా పాత కాంగ్రెస్‌లో చేరిపోయిన వాడిమీద ధ్వజమెత్తడం హాస్యాస్పద కాదా?

—ఇదీ ఎన్. సి జవాబు 'వార్ పాత్' గాని, చేతులోనూ మెఖమునవ వుండడు చంద్రశేఖరరెడ్డికి. ఈ నోటీసు వచ్చిందానికి ఇంకొకరైవుంటే, ఒక్క నమస్కారబాణం వేసివుండేవారు దానరి తిప్పలు రెక్కతోనరి అయిపోయి వుండేవి కాదా?

అమధ్య ఒక పాఠకుడు ఒక జాబు వ్రాశాడు అది ప్రకటించామోలేదో జ్ఞాపకం లేదుకాని, చంద్రశేఖర రెడ్డిగారి ఈ జవాబు చూచినతర్వాత అది జ్ఞాపకానికి వస్తున్నది. సంజీవరెడ్డి ఎన్ సి. మధ్య పేచీ పెరిగిపోయాయి. అది దురదృష్టం. పెద్దలు పెద్దలు కలిసివుండడం బాగుంటుంది అనే ఆకాంక్షను వ్యక్తంచేశాడు ఆయన. కాని, ఈయనకాని పాతవిమరచిపోతుంటే, ఇదెట్లా సాధ్యం?

—మా. రా. వ

## నారాయణస్వామి?

మాదిరి ఎం.ఎల్.ఏ. శ్రీ కాటూరు నారాయణస్వామికికూడా పిసిసి నుండి ఇటువంటి శ్రీ ముఖమే వచ్చినట్లు ధృవపడని వార్త. ఆయన ఏమి జవాబిస్తారో మరి! ఎన్. సి మాదిరి సవాల్ విసురుతాడా, "నాట్‌గిల్టీ" అని క్షమాపణ కోరుకుంటాడా? నారాయణస్వామి తాను కొత్త కాంగ్రెస్‌కు రాజీనామా చేయనేలేదని అంటున్నాడు ఇక చిక్కే లేదుగదా!

## హైదరాబాదు లేఖ

(మొదటిపేజీ కొరవ)

నన్ను భయపెట్టలేరని, బ్రహ్మానందరెడ్డిగారు ఆయన అనుయాయులు బాధిస్తున్నారు. ఇదుకు విరుద్ధంగా విదర్భ తీసుకున్నప్పటికీ ప్రత్యేక రాష్ట్రవాదం బలపడుతుంది. ఈ విషయాన్నే ముఖ్యమంత్రి ప్రధానమంత్రికి తెలియచెప్పడానికి ఢిల్లీ వెళ్ళారు.

ప్రధానమంత్రి ఏం చేస్తారోనని ఇక్కడి రాజకీయ పరిశీలకులు ఆతురతతో నిరీక్షిస్తున్నారు.

ఒకవైపు రాజకీయ పరిస్థితి ఇలావుంటే, మరోవైపు ప్రజాసమితి నాయకులను స్థానికంగా బలహీనపరచే ప్రయత్నాన్ని ప్రభుత్వం, అధికార కాంగ్రెసుపార్టీ పెద్దఎత్తున ప్రారంభించింది. ఏమైనాసరే అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడు మాజీ మంత్రి అన మూలం రామచంద్రారెడ్డిగారిని రాజకీయంగా హతమార్చాలన్న కృతనిశ్చయంతో ప్రభుత్వ యంత్రాంగమంతా వరంగల్లు జిల్లాలోను, మానుకోట తాలూకాలోను కృషిచేస్తున్నది

కొన్నిమాసాల్నుంచీ తమ తాలూకాలో నక్సలైట్లబెడద దురంతాలు చాలాహెచ్చుగా వున్నాయని, పోలీసులు శ్రద్ధవహించడం లేదని రామచంద్రారెడ్డిగారు ముఖ్యమంత్రికి అంతరంగిక వ్యవహారాల మంత్రి వెంగళరావుగారికి స్వయంగా తెలియజేశారు. అయినా ప్రయోజనం లేకపోయిందట.

మహబూబాబాదుతాలూకా (రామచంద్రారెడ్డిగారి తాలూకా)లో హింస దౌర్జన్యాలు పెరిగాయని ఎన్నికలనాటినుండి విజృంభించాయి. రాజకీయ ప్రత్యర్థులను కొట్టడం, ఇళ్లకు నిప్పు పెట్టడం, ఊళ్లలోనే రానివ్వకుండా చూడడం పరిపాటైపోయింది మహబూబాబాదు తాలూకాలోనే కాదు, చాలాప్రాంతాల్లో అరాచకమే వుంది. బలవంతులకు వ్యతిరేకంగా బలహీనులైనవారు ఎవరూ నిలువలేరు అందులో ఈ బలవంతులు అధికారవర్గానికి చెందినవారైవుంటే ఇక చెప్పనక్కరలేదు. తెలంగాణాగ్రామాల్లోమాత్రం ఈపరిస్థితి కళ్లకుకట్టినట్లు కనిపిస్తుంది.

## జనవాణి

(2వ పేజీ కొరవ)

లేదా? ఇది మంచి సంప్రదాయమేనా?

ఇంతకూ కలెక్టరుగారు భయస్తులు. రాజకీయ మైనారిటీ పక్షాలకు, ప్రతిపక్షాలకు ఇక యే దిక్కూ లేకుండాపోతే, శంకులో పోయి. చే తీర్థంగాకపోతే ప్రజాస్వామ్యం అనేదానికి అర్థమే లేదుగదా. అయ్యలారా, పాఠకసోదరులారా ఇదీ మన రాజ్య పరిపాలన, పంచాయతీ రాజ్యపాలన!

—ఒక గ్రామస్తుడు

## ఎన్. జి. ఓ. ల సమ్మె: ఒక సమాధానం

మొన్న 7 తేది జమీన్‌రైతు పత్రికలో ఎన్. జి. వో. ల సమ్మెగూర్చి జె. ఆర్. కృష్ణయ్యగారి లేఖ, మంత్రిపుంగవులు కాకానిగారి విమర్శ చూచినతర్వాత ఈ నాలుగుమాటలు వ్రాయకుండా వుండలేకపోతున్నాను.

జె. ఆర్. కృష్ణయ్యగారు అంటున్నారు గదా – మీరు వుద్యోగాల్లోవుండి జీతం చాలడంలేదని సమ్మె చేస్తుంటే మరియే ఆధారమూలేని నిరుద్యోగుల మాటేమిటి అన్నారు. ఎన్ జి ఓ లు మనిషిమాత్రమైనా వస్తున్నది, వాళ్లు పూర్తిగా మాడుతుంటే మనం సగమే గా మాడేదని తృప్తిపడి వూరుకున్నంతమాత్రాన వాళ్లందరికీ వుద్యోగాలొస్తాయా సోదరా? సమ్మెచేయకుండా ఎన్. జి. వో. లు వాళ్లకు ఏవిధంగా సహాయపడగలరు? అంతకుముందు ప్రభుత్వం వాళ్ళకోసం కష్టపడుతుంటే ఎన్ జి ఓ లు పోయి అడ్డుపడిందేమిటి?

జీతాలతోనే ధరలూ పెరుగుతున్నాయి అని వ్రాశారు. అసలు ధరలు పెరగని దెప్పుడు? ఈ దౌర్భాగ్యపుదేశంలో ధరలు పెరగడమనేది ఏ సూత్రాన్నిబట్టి జరుగుతున్నది? జీతాలు పెరగడమనేదానిమీదనే ఆధారపడి లేదుగదా.

'ఈ సమ్మెకాలంలో నైనా నాలుగు రోజులు పనిచేస్తే ఏదో పదిరూపాయలు దొరుకుతాయని ఆఫీసుకెళ్ళే తాత్కాలిక ఉద్యోగులను కొట్టి తిట్టి అని వ్రాశారు. అసలీసమ్మె లేకపోతే ఆ నాలుగురోజులైనా వీళ్ళకు వుద్యోగం దక్కేదా? కొట్టడం తిట్టడం అనేది అన్యాయమే, వప్పుకోవాల్సిందే

ఇక కాకానిగారిఉపన్యాసం. ఆయనకేం ఆయన మంత్రి, ఏమైనా మాట్లాడొచ్చు. అయినా వంతగమాలిన పశువులపేరుతో పూళ్ళమీద పడడం ధ్రితవజావిస్మరణ లనడం, తొ కర దంపుడు ప్రసంగాలు చేయడం, వూళ్ళు తిరిగినందుకు బత్తేలు తీసుకోవడం. ఇదేగదా! పాపం ఈ మంత్రి సత్తముల కు పీడప్రజలమీద ఎంత దయ కారుకొస్తున్నది చెప్పుకుంటే సిగ్గుపోతుంది.

కావలి. —బి. వి. రత్నమ్మ

## ఈ వారం విశేషాలు

(2వ పేజీకొరవ)

తున్న హత్యలు తగ్గుముఖం కావడంలేదు ఈవారంలోకూడా కలకత్తా వీధిహత్యల్లో మరో ఎనిమిదిమంది మరణించారు. వీరిలో ఇండికేట్ కాంగ్రెస్ నాయకుడు వినయ్‌బెనర్జీ వొకరు.

డమ్‌డమ్ జైలునుండి 15 మంది నక్సలైట్లు తప్పించుకొని పారిపోయారట ఈ తప్పించుకపోయే న ఘటనకు సంబంధించి జైలు అధికారులకు, నక్సలైట్ ఖైదీలకు పెద్ద ఘర్షణ జరిగి పోలీస్ కాల్పుల్లో మొత్తం 13 మంది చనిపోయారట. కలకత్తా జైల్లోకూడా నక్సలైట్లు గొడవచేయడంతో పోలీస్ కాల్పులు జరపడంతో పదిమంది గాయపడ్డం జరిగిందట. కలకత్తాకు ఇప్పట్లో మోక్షం వుండేటట్టులేదు.

ప.బెంగాల్ మంత్రివర్గంపై జ్యోతిబసు మొన్న 15 తేది తెచ్చిన అవిశ్వాసతీర్మానం 9 వోట్ల తేడాతో వీగిపోయింది. కాని ఆయన వాదన చూడండి: గత ఆరు వారాల్లో మొత్తం హత్యగావింపబడిన 254 మందిలో 57 మంది తమ మార్క్సిస్టుపార్టీ వారట. ఆమిగతా 197మంది చచ్చిపోయిన దానికి ఆయన బాధ వ్యక్తంచేయలేదు.

రాజభవనాలు

ఒకర్నిమించి వొకరు సోషలిస్టులమని అనిపించుకోవాలనే కాపత్రయం ఇప్పుడు దేశంలో ఎక్కువైనట్టుంది. తమిళనాడు కరుణానిధిగారు ఇప్పుడు గవర్నరు రాజభవనాలమీద పడ్డారు. ఉద్దేశ్యం ఏమైతేనేం గానీ ఆయన వాటిమీద పడడం మాత్రం బాగున్నది.

మద్రాసు గిండీలో గవర్నరుగారి బంగళా ఆవరణం 260 ఎకరాల కాంపౌండట సోషలిస్టు ప్రభుత్వాలని చెప్పుకుంటున్న మనం గవర్నరు భవనాలను ఇంత విలాసవంతంగా వుండనివ్వడం భావ్యమా? వీటిని వదిలేసి చిన్న బంగళాల్లో చేరడం మంచిదనేవాదన లేవదీశాడాయన.

మొత్తానికి సరియైనసమయంలో సరియైన వాదన లేవనెత్తినందుకు కరుణానిధి అభినందన పాత్రులు. రాష్ట్రపతి భవనం కాంపౌండు మొత్తం 688 ఎకరాలని కుల్‌దీప్ నయ్యర్ వ్రాసిన "ఇండియా ది క్రిటికల్ ఇయర్స్" అనే పుస్తకంలో చదివినట్లు జ్ఞాపకం మన పేదదేశంలో పాలకులని చెప్పుకునేవారికి ఇంతదుబారా, ఇంత ఆడంబరపు గాజుభవనాలుండడం సిగ్గుచేటు. 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' పేర్కొన్నట్లు– ఇది institutionalised vulgarity. ఎన్నో సంవత్సరాల క్రిందట్నే ఈ వైభవ చిహ్నాలను తొలగించివేసుకోవల్సిన మనం స్వాతంత్ర్యంవచ్చి 25 ఏళ్లు అవుతున్నా వీటిని వదులుకోలేకపోతూ సోషలిజాన్ని వల్లించడం మనకేతగును. భూ పరిమితులను తగ్గిస్తామనేముందు ఈ వందలేసి ఎకరాలున్న రాజభవనాలను తగ్గించివేయడం అత్యవసరం.

అవీ – యివీ

● బీహార్‌కూడా త్వరలోనే గోయిందా కొట్టేటట్లేవుంది. అక్కడి ఎస్. వి డి. వాదిలో ముసలం పుట్టినట్లేవుంది. మొన్న ఏప్రిల్‌లోనే మంత్రిపదవి స్వీకరించిన ఎస్ ఎస్ పి. ఇమాముల్ ఖాన్ తన మంత్రి పదవికి రాజీనామా ఇచ్చి కూర్చున్నాడు మొన్న జరిగిన మంత్రిమండలి సమావేశంలోనుంచి ఇద్దరు మంత్రులు వాకౌట్ చేసారని అంటున్నారు మొత్తం 312 సభ్యులున్న బీహార్ అసెంబ్లీలో ప్రభుత్వపక్ష బలం 150కి పడిపోయిందని అంటున్నారు. ముఖ్యమంత్రి ఠాకూర్ తనకింకా మెజార్టీ వుందనే అంటున్నాడు మరి.

● మంత్రులకు మారుపేర్లు వచ్చాయి. ఇంగ్లీషుపేర్లుపోయి హిందీపేర్లు ప్రచారంలోకి తేవాలని కేంద్రప్రభుత్వం పట్టుదలగా వున్నట్టున్నది. ఫైనాన్సు మంత్రిని 'విత్త మంత్రి' అనాలట, డిఫెన్స్ (రక్షణ) మంత్రిని రక్షామంత్రి అని, రైల్వేమంత్రిని రైల్ మంత్రి అని అనాలట. కాని కొన్ని నోరు తిరగని కర్ణకఠోరమైన పేర్లుకూడా వచ్చాయి – ఉదాహరణకు పార్లమెంటరీ వ్యవహారాల, నౌకా రవాణాశాఖలమంత్రిని ఇకమీదట 'సంసాదయా కార్యతథా నౌకా హన్ ఔర్ పారివాహన్ మంత్రి' అనాలట. జై హింద్!


### ఆయిల్ ఇంజను అమ్మబడును

6 HR రస్టన్ ఆయిల్ ఇంజను

28—31 H. P.

మంచి కండిషన్‌లోనున్నది వివరములకు:

జయలక్ష్మి రైస్‌మిల్లు,
8 వ వార్డు,
కావలి - నెల్లూరుజిల్లా.

### నియామకం

చిట్లపేకలు అమ్ముటకు వ్యక్తి

కావలెను

డిపాజిట్టు రూ. 150, 200

అవుసరము

సి. ఏ. రావు,
శ్రీనివాస్ ఇండస్ట్రీస్ అండ్ ఏజన్సీస్,
17/195 (మిద్దెపైన) ట్రంకురోడ్డు,
నెల్లూరు-1.

### దొంగనంబరు విత్తనాలు

బాగ ఎండబెట్టి శుభ్రంగావున్న దొంగనంబరు విత్తనాలు వున్నవి. కావలసినవారు:—

కలవకూరు వెంకటరెడ్డి
(కె వి ఆర్ బ్రదర్సు)
నెల్లూరు: ఫోను: 224.

### సబ్ ఎడిటరు కావలెను

'జమీన్‌రైతు'లో పనిచేయుటకు ఒక సబ్ ఎడిటరు కావలెను. విద్యార్హత, అనుభవము మున్నగు వివరాలతో దరఖాస్తులు పంపుకోవలెను. అనుభవము, అర్హత కలిగిన స్థానికునికి అధిక్యత.

—మేనేజరు, జ. రై.


### జమీన్‌రైతు

| | |
|---|---|
| సంవత్సరం చందా | రు. 15–00 |
| 6 మాసములకు | రు. 8–00 |
| విడిప్రతి | రు. 0-30 |


ఇవిగో మీ ఆనందంకోసం
సొగసైన ఆకారం


PHILIPS

సరికొత్త మోడల్సు!
అనువైన వెల

కొంగ్రొత్త గుణములు కొల్లలుగాగలవి, అతిశీఘ్రంగా అమ్ముడుపోయేవి:

ఫిలిప్స్ రేడియోలు-ట్రాన్సిస్టర్లు


ఫిలెట్టా 15 RL 307 స్వచ్ఛమైన, శక్తివంతమైన శ్రవణతగల సెట్టు



రూ. 155

రూ. 245

ఫిలెట్టినా 15 RL 201 సర్వప్రపంచ శ్రవణతగల షార్టువేవు రెండుబ్యాండ్ల సెట్టు



టాక్సులు అధనం.

సాయినాథ్ అండ్ కంపెనీ - ట్రంకురోడ్డు - నెల్లూరు. ఫోను: 78.


Edited, Printed and Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore (A. P.)